మీనా గ్లూకోజ్ బిస్కెట్లు
MFRS: SRI MEENA BISCUIT MFG.CO. DHIMAVARAM

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఆగ్రశ్రేణి దినపత్రిక

ANDHRA PATRIKA
Regd.H/VJ NO.49
ఉదయం

ఆంధ్రపత్రిక

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & HYDERABAD

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

విజయవాడ ఆదివారం 3-9-89 సంపుటం:76 సంచిక:154 పుటలు:8+ ఆహ్లాద వేదిక- పుటలు:16 పేజీలు వెల:రు.1.75 పైసలు

322176

ఒక్కపలుకుచాలు పరిమళాలుచిలుకు
త్రివేణి TRIVENI
ప్రేమ పక్కపాడ
కోటిమంది ప్రజలు
మక్కువతో కోరుకొనేది
శ్రీధరి సర్దిపిరర్ మాన్యుఫాక్చరింగ్ కో.
విజయవాడ-521 001 ఆంధ్రప్రదేశ్

రావల్ నిర్ధారణకు వాయేజర్ ధృవీకరణ

బొంబాయి, సెప్టెంబర్ 2: గతవారంలో వరుణగ్రహం చేరువగా వెళ్ళి అద్భుతమైన చిత్రాలను భువికి పంపించిన అమెరికా వ్యోమనౌక వాయేజర్-2 గతంలో భారతీయ శాస్త్రవేత్త చెప్పిన విషయాలనే ధృవీకరించింది.

వరుణగ్రహం చుట్టు అరు చంద్రగ్రహాలు, ఐదువలయాలు వున్నాయని ప్రముఖ శాస్త్రవేత్త జె.జె. రావల్ గత మార్చిలో సైద్ధాంతికంగా నిరూపించారు. కాగా ఆ సైద్ధాంతిక నిర్ధారణలనే ఇప్పుడు వాయేజర్-2 ధృవీకరించింది. స్థానిక నెహ్రూ నక్షత్రశాల జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రావల్ పని చేస్తున్నారు. వరుణగ్రహం చుట్టు మొత్తం 17 వలయాలు వుండవచ్చునని డాక్టర్ రావల్ అన్నారు. డాక్టర్ రావల్ ఈ విషయాలను పేర్కొంటూ రూపొందిన పరిశోధన పత్రాన్ని బ్రిటన్ నుండి వెలువడే జగోళశాస్త్ర పరిశోధన పత్రికలో గత మార్చిలో ప్రచురించారు.

చంద్రుడు అంటే ఉపగ్రహం మాదిరిగానే వుంటుందని, ఒక గ్రహం చుట్టు పరిభ్రమించే వలయంలో చంద్రుడు, ఇంకా అనేక రాళ్ళవంటి పదార్థాలు వుంటాయని డాక్టర్ రావల్ వివరించారు.

"నక్సల్స్‌తో కాంగ్రెస్ మిలాఖత్"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 2 : రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరత్వం పాలు చేయడానికి, అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకుల అత్మస్థైర్యాన్ని దెబ్బతీయడానికి కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ (ఐ) పార్టీ నక్సలైట్లతో కుట్రలు పన్ని కిడ్నాప్‌లు జరిపిస్తోందని రాష్ట్ర హోం మంత్రి శ్రీ ఎ. మాధవరెడ్డి ఆరోపించారు.

శనివారం ఆయన పత్రికా విలేకరుల సమావేశంలో సైద్ధాంతికంగా పరిశీలిస్తూ ఈ కిడ్నాప్‌ల వెనుక కాంగ్రెస్ హస్తం ఉన్నట్లు తమ దగ్గర సాక్ష్యాధారాలు ఉన్నాయని, సమయం వచ్చినప్పుడు చెప్పగలమని ఆయన అన్నారు.

గత రెండు సంవత్సరాల నుంచి మూడు బెటాలియన్ల పోలీసు బలగం కోసం కేంద్రప్రభుత్వాన్ని అడుగుతున్నామని, ఇప్పటివరకు ఒక్క బెటాలియన్‌ను కూడా కేంద్రప్రభుత్వం ఇవ్వకపోవడానికి కారణం కూడా ఇదేనని ఆయన అన్నారు

పంజాబ్‌కు 62 బెటాలియన్లు, శ్రీలంకకు పెద్ద సంఖ్యలో బలగాలను పంపిన కేంద్రం నక్సలైట్లను అణచడానికి తాము అడిగితే మాత్రం ఇవ్వడంలేదని మంత్రి తెలిపారు.

వరంగల్ జిల్లాలోని జాఫర్‌గడ్ మండలాధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి కిడ్నాప్ విషయం గురించి ప్రశ్నించగా ఇంతవరకూ తనకెలాంటి సమాచారం అందలేదని ఆయన అన్నారు.

నక్సలైట్ల డిమాండ్లు పాతవే నని అవన్నీ పూర్తిచేశామని కాబట్టి మళ్ళీ ప్రభుత్వం తన అభిప్రాయాన్ని మార్చుకునేది ఏమీ లేదని మంత్రి పునరుద్ఘాటించారు.

మండలాధ్యక్షుడిని చంపుతామని నక్సల్స్ గడువు పెట్టారు కదా, సమయం ముగిసింది కదా మరే లాంటి చర్యలు తీసుకుంటున్నారు అని ప్రశ్నించగా, మంత్రి సరైన సమాధానం చెప్పలేదు నక్సలైట్లకు ఒక సిద్ధాంతం, రాజకీయం అంటూ ఏమీ లేదని, శ్రీ మల్‌హార్‌రావును అలాగే హత్యచేశారని, నిన్న 12 మందిని జీవు వేల్చి బలిగొన్నారని ఆయన విమర్శించారు. అయితే అకారణంగా జాఫర్‌గడ్ మండలాధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి కిడ్నాప్ చేసిన దాని వెనుక కాంగ్రెస్ (ఐ) హస్తం ఉందని ఆయన ఆరోపించారు. అమాయకుల ప్రాణాలు తీస్తున్న నక్సల్స్ ఇప్పటికే ప్రజాభిమానాన్ని కోల్పోయారని మంత్రి విమర్శించారు

నక్సల్స్ పేల్చిన జీప్‌లో మొత్తం 17 మంది ఉన్నారని అందులో12 మంది మృతి చెందారని శ్రీ మాధవరెడ్డి తెలిపారు చనిపోయిన వారిలో అయిదుగురు స్త్రీలు, అయిదుగురు పురుషులు, ఇద్దరు పిల్లలు ఉన్నారని ఆయన వివరించారు చనిపోయిన వారికి 10,000రూపాయలు, గాయపడినవారికి 5,000 ఎక్స్‌గ్రేషియాను ముఖ్యమంత్రి ఇప్పటికే ప్రకటించారని ఆయన చెప్పారు. 'ప్రజాబంధు' గురించి విచారించి, చర్య తీసుకుంటామని మంత్రి ఒక ప్రశ్నకు జవాబిచ్చారు. అదనపు పోలీసు బలగాలను ఇచ్చామని, మరో బ్రాన్చ్ మీటర్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు

నటనంటే పిచ్చిచేష్టలే: మార్లాన్ బ్రాండో

వాషింగ్‌టన్, సెప్టెంబర్ 2: నటన అంటే తనకు అసలు ఇష్టం లేదని, అయితే 'అటువంటి పిచ్చి చేష్టలకు అంతేసి డబ్బు రావడం వేరే విధాలా సాధ్యం కాదు' అని ఆస్కార్ అవార్డు గ్రహీత నటుడు మార్లాన్ బ్రాండో అన్నారు.

'గాడ్‌ఫాదర్,' 'మ్యూటినీ ఆఫ్ ది బౌంటీ' వంటి సినిమాల్లో నటించిన ఈ ప్రముఖ సినీ నటుడు ఈ ఒక్క మాటతో నటనను కొట్టిపారేసారు. 65ఏళ్ల మార్లాన్ బ్రాండో ప్రస్తుతం తెనడాలో 'ఫ్రెష్‌మాన్' అనే సినిమాలో నటిస్తున్నారు.

తను నటిస్తున్న ఆఖరు సినిమా 'భయంకరం'గా వుందని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమా తప్పకుండా ఫ్లాప్ అవుతుందని, ఇది పూర్తయిన తర్వాత తాను రిటైర్ అయిపోతానని, తాను విసిగిపోయానని ఆయన అన్నారు.



గుంటూరులోని ఎ.సి. కళాశాల యాజమాన్యం రద్దుకు నిరసనగా మైనారిటి విద్యాసంస్థలలోని విద్యార్థులు బంద్‌ని పాటించి నిరాహారదీక్షలు జరుపుతున్న చిత్రం.

ఎ.సి.వివాదంలో ఉద్రిక్త పర్వం

గుంటూరు, సెప్టెంబర్ 2 (నవవార్త) : 100 ఏళ్ళపైన చరిత్ర కల్గిన స్థానిక "ఆంధ్ర క్రైస్తవ కళాశాల"పై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ నిమిత్తం నేటి ఉదయం గుంటూరుకు వచ్చిన శాసనసభా సంఘం కళాశాలలోకి అడుగుపెట్టకముందే యాజమాన్యంను రద్దు చేస్తూ డైరెక్టర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ శ్రీ పురుషోత్తంను స్పెషలాఫీసర్‌గా కళాశాల చార్జి తీసుకోమని ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులు పట్ల నేటి ఉదయం నుండి ఏ.సి. కళాశాల ప్రాంతంలో ఉద్రిక్త [illegible] నెలకొన్నది.

శని, ఆదివారాలు కోర్టులకు సెలవు కావటం వలన యాజమాన్యం స్టే తెచ్చుకోటానికి వీలులేకుండా పకడ్బందీగా ఈ ఉత్తర్వులు జారీ చేసారని ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు

నియమించబడిన స్పెషలాఫీసర్‌ను ఎట్టిపక్షంలోను కళాశాల ఆవరణలోకి ప్రవేశించనీయమని, మా వాక్కులు కాపాడుకుంటామని ఆ కళాశాలకు చెందిన సిబ్బంది, అధ్యాపకులు వేలాది మంది విద్యార్థినీ, విద్యార్థులు ఉదయం నుండే గేట్లు అన్నీ మూసివేసి సామూహిక దీక్షలు ప్రారంభించారు

విద్యార్థులు సమ్మె ప్రారంభిం[illegible] డాన్ సమ్మె ప్రారంభించారు

ఏ.సి. కళాశాలను స్వాధీన పర్చుకోవాలన్న దురుద్దేశంతోనే ఈ అక్రమ చర్యలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ మైనార్టీ విద్యా సంస్థలు స్టాల్ గరల్స్ హైస్కూలు, ఎల్.ఇ.ఎం. స్కూలు, ఎల్.ఎం.పి. స్కూలు, సెయింట్ జోసెఫ్ గరల్స్ హైస్కూలు ఏ.సి. లా కళాశాలలను మూసివేయించి విద్యార్థినీ, విద్యార్థులు ఏ.సి. కళాశాల విద్యార్థుల ఆందోళనలో పాల్గొన్నారు.

గుంటూరు ఎం.ఎల్.ఏ.లు శ్రీ మహ్మద్ జానీ, వడలవాడ జయరాంబాబు శిబిరం వద్దకు వచ్చి వీరి ఆందోళనకు మద్దతు ప్రకటిం[illegible] శ్రీ [illegible] ఆందోళనకారుల నుద్దేశించి మాట్లాడుతూ గత అసెంబ్లీ సమావేశాల్లో తె.దే. ఎం.ఎల్.ఏ.లు చేసిన ఆరోపణల వలన సభా సంఘం నియమించబడినదని, అయితే పూర్వాపరాలు తెల్సుకోటానికి గుంటూరు వచ్చిన సభా సంఘాన్ని అగౌరవ పరుస్తూ, అమర్యాదపరుస్తూ విచారణకు ముందే స్పెషలాఫీసర్‌ని నియమించటం తగదన్నారు.

అసెంబ్లీలో కాంగ్రెస్ విప్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ శ్రీ మహ్మద్ జానీ మాట్లాడుతూ రాజ్యాంగంలోని 29, 30 ఆర్టికల్స్ ప్రకారం దేశంలో మైనార్టీలు ఎక్కడైనా విద్యాలయాలు నెలకొల్పుకొనే హక్కులున్నాయని అయితే రాజ్యాంగం ఏర్పాటుకు ముందే స్థాపించబడి విద్యా సేవసేస్తూ ఎందరినో ముఖ్యమంత్రులను అందించిన ఏ.సి. కళాశాలను స్వాధీన పర్చుకోవాలని ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు.

శాసనసభా సంఘం వచ్చి పరిశీలించి అసెంబ్లీలో నివేదిక సమర్పించి చర్చించిన తర్వాత చర్య తీసుకోవాలిగాని, ఇలాంటి పరిస్థితులు ఎదురుకావటం దురదృష్టకరమని, ఏవరైనా తప్పు చేస్తేవారిపై చర్య తీసుకోవా

(మిగతా 8వ పేజీలో)

రాజీవ్ జేబుల్లోనే బోఫోర్స్ ముడుపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 2 : బోఫోర్స్ ముడుపులని ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌కే అందాయన్న విషయం రీజనరల్ సుందర్జీ వెల్లడించిన వివరాలవల్ల తేటతెల్లమవుతున్నదనీ, శ్రీ రాజీవ్ మొదటి ముద్దాయి కనుక ప్రధానమంత్రి పదవిలో కొనసాగటానికి వీలులేదని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.

శనివారం జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఆశోక్‌గజపతిరాజు పార్టీ కార్యదర్శి శ్రీ గారి ముద్దు కృష్ణమనాయుడు మాట్లాడుతూ శ్రీ రాజీవ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

'బోఫోర్స్ విషయంలో శ్రీ రాజీవ్‌గాంధీ చెప్పిన తప్పు చెప్పకుండా తప్పుల ఊబిలో కూరుకుపోయాడు' అని శ్రీ చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శ్రీ సుందర్జీ చెప్పిన విషయాలను పరిశీలిస్తే డబ్బులన్నీ శ్రీ రాజీవ్‌కే ముట్టినట్లు అర్థమౌతోందనీ కనుక మొదటి ముద్దాయి శ్రీ రాజీవేనని ఆయన చెప్పారు.

"వందల వేల కోట్ల రూపాయలు స్విస్ బ్యాంకుల్లో చేరుకుంటున్నాయి. రాజీవ్‌గాంధీని చూస్తుంటే గజనీమహ్మద్ గుర్తుకొస్తున్నాడు. గజనీ భారతదేశ సంపదనంతా కొల్లగొట్టుకుని ఆఫ్ఘన్‌స్థాన్‌కి వెళ్లిపోయాడు అలాగే శ్రీ రాజీవ్ ప్రజాధనం లూటీ చేసి స్విస్ బ్యాంకిలో వేస్తున్నాడు. ఒకవేళ వచ్చే ఎన్నికలలో తాను ఓడిపోయినా అత్తవారిల్లు ఇటలీయే కదా. ఇటలీ వెళ్లిపోదామనుకుంటున్నాడు. ఇప్పటికే ప్రధానమంత్రిగా కొనసాగే హక్కును కోల్పోయాడు. ఇప్పటికయినా కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్లు తెరవాలి" అని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.

కాంగ్రెసువాళ్లు కళ్లు తెరవాల్సిన సమయం ఆసన్నమయిందనీ బోఫోర్స్ వ్యవహారంలో ఇందరు పెద్దలు నిజాలు వెల్లడించినందువల్ల దేశ శ్రేయస్సు దృష్ట్యా ప్రజలనడుమ ముద్దాయిని నిలబెట్టాలని ఆయన కాంగ్రెస్ కార్యకర్తలను కోరారు.

పిచ్చివాడి చేతిలో రాయి ఉన్నట్టే ఇవాళ రాజీవ్ చేతిలో అధికారం ఉంది దీనితో దేశాన్ని సర్వనాశనం చేసినా చేస్తాడు, ప్రజల్ని చంపినా చంపుతాడు. ఈయన తీసుకున్న ముడుపుల కారణంగా ఇవ్వాళ ప్రపంచంలో భారతదేశం ప్రతిష్ట కోల్పోయిందని ఆయన చెప్పారు.

మండలాధ్యక్షుని విడుదలపై అసందిగ్ధత

హైదరాబాద్, సెప్టెంబర్ 2 : తమ కోర్కెల ఆమోదానికి నక్సలైట్లు విధించిన 28 గంటల గడువు శుక్రవారం రాత్రి 2-30 గంటలకు ముగిసినప్పటికీ కిడ్నాప్‌కుగురైన వరంగల్ జిల్లా జాఫర్‌గడ్ మండలాధ్యక్షుడు శ్రీ నాళ్ల సంజీవరెడ్డి విడుదలైంది, లేనిదీ ఇంతవరకూ ఎటువంటి సమాచారం అందలేదు.

సాయుధులైన ముగ్గురు నక్సలైట్లు శ్రీ సంజీవరెడ్డిని ఆయన ఇంటిలోకి ప్రవేశించి కిడ్నాప్ చేసారు. ఈ కిడ్నాప్ ఉదంతం గురువారం రాత్రి 10.30 గంటల ప్రాంతంలో జరిగింది. తమ కోర్కెలను 28 గంటలలోగా ఆమోదించని పక్షంలో శ్రీ సంజీవరెడ్డిని హతమార్చగలమని హెచ్చరిస్తూ వారు ఒక లేఖను ఇచ్చి వెళ్లారు.

రాష్ట్రంలో పోలీసులు కూలగొట్టిన నక్సలైట్ స్మారకస్తూపాలను నిర్మించాలని, అన్ని ఎన్‌కౌంటర్లపై న్యాయవిచారణ జరిపించాలని, అయిలయ్య, రాజమల్లు అదృశ్యానికి సంబంధించి సుప్రీంకోర్టు ప్రస్తుత

(మిగతా 2వ పేజీలో)

పోలీసులలో తీవ్ర అసంతృప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 2. నిజామాబాద్‌జిల్లా నక్సలైట్ ప్రాంతాల్లో పనిచేసే స్టేషన్ పోలీసుల్లో తీవ్రమైన అసంతృప్తి చెలరేగింది.

ఈ ప్రాంతాల్లో 16 నెలలుగా విజయనగరం ఐదవ బెటాలియన్‌కు చెందిన 'ఎ' కంపెనీ పనిచేస్తోంది. వీరిని బంద్ సందర్భంగా హైదరాబాద్‌కి రప్పించారు. తిరిగి వారిని నిజామాబాద్ ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు ఆదేశించారు అందుకు వారు తొలుత నిరాకరించారు

గత 16 నెలలమంచి విరామం లేకుండా అడవుల్లో పనిచేస్తున్నామని వారు వాపోయారు

ఇంటికివెడితే తమను వెళ్ళాం, పిల్లలు గుర్తుపట్టేస్థితిలోలేరని వారు ఎంతో ఆవేదనతో చెప్పారు.

భారత్ బంద్ సందర్భంగా హైదరాబాద్ రప్పిస్తే అటునుంచి ఇంటికి పంపిస్తారని ఆశించామని అయితే బంద్ కార్యక్రమం అవగానే శుక్రవారం వారిని తిరిగి నిజామాబాద్ పోవాలని, ఐ.జి.పి. బెటాలియన్ గురువారంనాడు ఆదేశించినట్లు తెలిసింది.

ఉన్నతాధికారులు తమ సంక్షేమం గురించి పట్టించుకోకుండా తమచేత వెట్టిచాకిరీ చేయిస్తున్నారనీ ఈ విషయంపై రాష్ట్ర హోంమంత్రిని కలిసి విన్నవించుకోవాలని వారు శుక్రవారం నిర్ణయించుకొని రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎం వెంకటేశ్వరరావును కలిసి తమ బాధను వెళ్లబుచ్చారు.

శ్రీ వెంకటేశ్వరరావు స్పెషల్ పోలీసులను వెంటబెట్టుకొని రాష్ట్ర డి.జి.పి వద్దకు వెళ్లారు. అయితే డి.జి.పి కరీంనగర్ పర్యటనలో ఉండడంతో పోలీసుల సంఘం ఐ.జి.పి. శ్రీ ఎ పి రాజన్‌ను కలిసి స్పెషల్ పోలీసుల బాధలను తెలిపి వారికి విరామం ఇవ్వాలని కోరారు. శ్రీ ఎ.పి. రాజన్ ఐ.జి.పి. బెటాలియన్స్ శ్రీ గురునాథరావుకు ఫోన్‌చేసి చెప్పడంతో స్పెషల్ పోలీసులను నావద్దకు పంపించమని ఆదేశించినట్లు శ్రీ వెంకటేశ్వరరావు తెలిపారు.

అయితే శ్రీ గురునాథరావు తమకు రిలీఫ్ ఇస్తారన్న ఆశతో అక్కడకువెళ్లిన స్పెషల్ పోలీసులపై ఆయన మండిపడి వెంటనే డ్యూటీలకు వెళ్లాలని ఆదేశించారు.

క్రమశిక్షణగల ఉద్యోగులు కావడంతో ఎదురు చెప్పలేక నిజామాబాద్ వెళ్లినట్లు సంఘం అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వరరావు తెలిపారు.

అయితే అక్కడికి చేరినదే తడవుగా అక్కడి అధికారులు వీరిరాకలో జాప్యంపై సంజాయిషీ కోరారు. వీరు మరల సంఘం అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వరరావుకి ఫోన్‌చేసి అక్కడ అధికారులు తమను వేధిస్తున్నారనీ ఫిర్యాదు చేసారు. డి.జి.పి. నగరంలోలేరని ఆయన రాగానే మాట్లాడతామనీ అంతవరకు పోలీసు క్వార్టర్లలోనే వుండిగా వారికి శ్రీ వెంకటేశ్వరరావు చెప్పారు.

ఈ పరిస్థితి ఇంకా నిజామాబాద్‌లోనేకాదని, కరీంనగర్‌జిల్లాలోకూడా స్పెషల్ పోలీస్‌లను నెలల తరబడి విరామంలేకుండా పనిచేయిస్తున్నారని శ్రీ వెంకటేశ్వరరావు అన్నారు.

పరిస్థితి ఇలా కొనసాగితే స్పెషల్ పోలీసులలో తిరుగుబాటు చేసే పరిస్థితికూడా ఏర్పడుతుంది. ప్రభుత్వం జాగ్రతంగా వ్యవహరించకపోతే పరిణామాలు ఎలా వుంటాయో చెప్పలేమని పోలీసు అధికారుల సంఘం వాయకులు అంటున్నారు.

మాకు విరామం కావాలని కోరుతున్న పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవడం సమంజసమైన పనికాదని అనవసరంగా పోలీసులను అధికారులు రెచ్చగొడుతున్నారనీ శ్రీ వెంకటేశ్వరరావు ఈరోపించారు.

మంత్రిపై ఖాకీల చర్య పరిశీలనకు బృందం

హైదరాబాద్, సెప్టెంబరు 2. కడప గెస్ట్‌హౌస్‌లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ వీరారెడ్డి ప్రవృత్తులపై తుపాకులు ఎత్తిన పోలీసుల విషయం తెలుసుకునేందుకు రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం ఒక బృందాన్ని కడపకు పంపించింది. ఇది తీవ్రమైన విషయం కావడంవల్ల వివరాలు తెలుసుకోకుండా ఏమీ చెప్పలేమని అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీ వెంకటేశ్వరరావు చెప్పారు.

నేడే రాజీవ్ బెల్గ్రేడ్ పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2 : అలీనోద్యమ తొమ్మిదవ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి ఆదివారం బెల్గ్రేడ్ బయలుదేరనున్నారు. ఈ సమావేశం సోమవారం నుండి ప్రారంభమవుతుంది.

టి.వి.సీరియల్ మహాభారత్ 4వ పేజీలో

విజయవాడ ఇంద్రకీలాద్రిపై శ్రీ కనకదుర్గాంబ
దివ్యక్షేత్రంలోదసరాశరన్నవరాత్ర మహోత్సవములు
30-9-1989 నుండి 10-10-1989 వరకు
భక్త కోటికి ఆహ్వానము

భక్తులే రూపమున శ్రీ దుర్గాదేవిని ధ్యానించి పూజించునో, ఆ రూపమున జగన్మాత దర్శనమిచ్చి వారి కోర్కెలనీడేర్చును. కోరిన కోర్కెలు దీర్చే కొంగు బంగారమే శ్రీ కనకదుర్గాదేవి. ముల్లోకాలకు శరత్కాల విజయకాలమునకే దసరా పండుగ శరన్నవరాత్ర ఉత్సవములని పేరు. శ్రీరామచంద్రుడు దుర్గా పూజ చేసి దివ్య శక్తులనంది అఖండ విజయాన్ని సాంధించెను. అట్లే శ్రీ కృష్ణ పరమాత్మ దిగ్విజయశక్తులనందెను. దసరా నవరాత్ర పుణ్య దినములలో శ్రీ దుర్గామాత దుర్గమాసుర, శుంభ నిశుంభ, చండ ముండాది ఘోర రాక్షసులను సంహరించి శాంతి, ధర్మస్థాపన చేసింది.

నవరాత్రి పర్వ సమయములో వరుస క్రమములో శ్రీ కనకదుర్గాదేవి శ్రీ స్వర్ణకవచాలంకృత కనకదుర్గాదేవిగాను, శ్రీ బాలాత్రిపుర సుందరిగాను, శ్రీ గాయత్రీదేవిగాను, శ్రీ మహాలక్ష్మీదేవిగాను, శ్రీ అన్నపూర్ణాదేవిగాను, శ్రీ లలితా త్రిపుర సుందరిగాను, శ్రీ సరస్వతీదేవిగాను, శ్రీ మంగళగౌరిగాను, శ్రీ దుర్గాదేవిగాను, శ్రీ మహిషాసురమర్దనీదేవిగాను, శ్రీ రాజరాజేశ్వరీదేవిగాను, దివ్య లీలావతారములతో భక్తులకు దర్శనమిస్తుంది.

అష్టకష్టములీడేర్చు విజయకాలము. ఆనందోత్సాహములను ప్రసాదించిన దివ్య కాలము ఈ శరన్నవరాత్ర దసరా పుణ్య మహోత్సవములే. భక్తులీ మహోపర్వ దసరా పండుగ నవరాత్ర ఉత్సవ సమయములో దేవిని దర్శించి తరించుట మోక్షదాయకము. ముక్తిప్రదము.

తెప్పోత్సవ వైభవము

విజయదశమి (10-10-1989) సాయంత్రము 5గం.లకు కృష్ణానదిలో వేదమంత్ర పఠనంతో, చాలా సంబరాలతో మంగళవాద్య నాదములతో కొనసాగుతూ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారు పేరేచి మహా వైభవముగా తెప్పోత్సవము జరుపుకొనుచు సకల భక్తజనముల హర్షధ్వనులతో అలరారుచుండును. గని దూరు స్మరించి భక్తులు శ్రీ దుర్గామల్లేశ్వరులు దర్శించి తరింప ప్రార్థన.

గమనిక: ఉభయదాతలు వారి వారి ఉభయములు తోడుగ పేరుతులను మాత్రమే పూజలు పత్ర పూజలు అనుమతించబడుతుంది. మరియు శేషవస్త్రములు, ప్రసాదములు, పాలో మరియు చిన్న రాలు ప్రసాదములు. వారి సంబంధ సభ్యుల జాబితాలో దర్శనము లేర్పాటు చేయబడును.

ధర్మకర్తలమండలి
సి. ప్రేమ్‌కుమార్, బి.ఎ.,ఎల్.ఎల్.బి., కార్యనిర్వహణాధికారి

నడిరోడ్డున పసిపాప శవం !

తిరుమల, సెప్టెంబరు 2 (నవవార్త). స్థానిక రాంబగీచ్చ గెస్టుహౌస్ ఎదురుగా నాలుగు సంవత్సరాల వయసుగల పాప శవంను కనుగొన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు చంపి రోడ్డు ప్రక్క పడేసి ఉంటారని పలువురు అనుకుంటున్నారు.

సీడబ్ల్యుఇ(ఎలెక్ట్రికల్)
నావల్ ప్రాజెక్టు
విశాఖపట్నం

విశాఖపట్నం వద్ద గల MGO-TOC ప్రాజెక్టుకు కూలింగ్ వాటర్ సిస్టమ్ మరియు యల్.పి. ఎయిర్ పైపింగ్ ఏర్పాటుకై నావల్ ప్రాజెక్టు, విశాఖపట్నం-14 నందు టెండరు జారీ చేయుటకై ఆమోదిత కంట్రాక్టర్లనుండి దరఖాస్తులు 6-9-89 నాటికి కోరబడుచున్నవి. అంచనా ఖరీదు రు. 10.5 లక్షలు ధరావతుసొమ్ము రు 14000/- ఇతర వివరాలకై 30-8-89 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp 681(45)89.

ఏజంట్లు కావలెను

1990లొమ్ము లక్యాలెండర్లు, కీచెయిన్లకు ఏజంట్లు కావలెను గరిష్టకమిషన్ లోనస్, ఆకర్షణీయమైన పెద్దఅల్బం ఉచిత వివరాలకు వెంటనే రాయండి
The Bharath Art Calendars, P.Box No. 174, Sivakasi.

'హస్తం'వత్తాసు లేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 2: రాష్ట్రంలో నక్సలైట్ల కార్యకలాపాల వెనుక కాంగ్రెస్ హస్తం వుందని తెలుగుదేశం దాని మిత్రపక్షాల నాయకులు పదే పదే చెప్పటం "పాడిందే పాడరా పాచిపళ్ళ దాసరి" అనే విధంగా వుందని పి.సి.సి. అధ్యక్షుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తీవ్రంగా విమర్శించారు.

నక్సలైట్ల సిద్ధాంతాలకు, తమ పార్టీ సిద్ధాంతాలకు పోలిక లేనప్పుడు వారితో కుమ్మక్కు ఎలా సాధ్యమని శనివారంనాడు విలేఖరులతో మాట్లాడుతూ ఆయన ప్రశ్నించారు.

ఇక్కడ నక్సలైట్లతో కుమ్మక్కయ్యాం అంటున్నారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో మా పార్టీ ప్రభుత్వాలే వున్నాయి కదా. అక్కడ కూడా కుమ్మక్కయినామా అని ఆయన అన్నారు.

నక్సలైట్ల విషయంలో శ్రీ రామారావుకు స్పష్టమైన అవగాహన లేదని ఆయన విమర్శించారు. ఒక సారి రెడ్ శాల్యూట్ చేసి వారిని దేశ భక్తులన్నారు. ఇంకొకసారి వారు కలిసి రావాలన్నారు. మరొకసారి వారిపై బాంబులు వేస్తానని అన్నారు. ఇప్పుడు రాజీకి రావాలని అంటున్నారు. ఇవన్నీచూస్తే ఆయనకు పాలసీ అంటూ వుందా అని అనుమానం వస్తుందని చెప్పారు

సోమవారం దేవీలాల్ మంత్రివర్గ విస్తరణ

చండీఘర్, సెప్టెంబరు 2 : హర్యానా ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్ సోమవారం తన మంత్రివర్గాన్ని విస్తరిస్తారని నేడిక్కడ అధికార వర్గాలు పేర్కొన్నారు. శ్రీ దేవీలాల్ కొత్తగా ముగ్గురు మంత్రులను నియమిస్తారు.

పత్రికా రంగంలో అవాంఛనీయధోరణులు

బొంబాయి, సెప్టెంబర్ 2: పత్రికారంగం పాటించ వలసిన వృత్తి పరమైన నియమ నిబంధనల గురించి చర్చ జరుగకపోవడం వల్ల దేశంలో పత్రికారంగం భవిష్యత్ అసందిగ్ధంగా ఉందని "హిందూ" దినపత్రిక సహాయ సంపాదకుడు శ్రీ ఎన్. రామ్ ఆందోళన వ్యక్తం చేసారు.

శుక్రవారం ఇక్కడ జరిగిన అడ్వర్‌టైజింగ్ క్లబ్ సమావేశంలో శ్రీరామ్ ప్రసంగిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడకు మూలస్తంభమైన పత్రికారంగంపై ఇతరుల పత్తిడి పెరిగి పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. దేశంలో పత్రికారంగం తన గౌరవ ప్రపత్తిని కోల్పోతూ ఏవో కొన్ని వర్గాలు, శక్తులతో మిళితమై అవాంఛనీయ వైఖరి అవలంభిస్తోందని ఆయన అన్నారు. వ్యాపార లావాదేవీలు, స్వీయ ప్రయోజనాల మెరుగుదలకై కృషి చేసే శక్తులు వార్తలను వక్రీకరించేందుకు పత్రికలు దోహదం చేస్తున్నాయని ఆయన అన్నారు. దీని వల్ల పత్రికారంగం అస్థిరత్వంలో పడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

రాజకీయరంగంలో మిక్కిలి ఆసక్తిని ప్రదర్శిస్తూ ఏవో కొన్ని వర్గాలకు, శక్తులకు అనుకూలంగా లేదా వారి ప్రయోజనాలకు అనుగుణంగా ప్రచారం చేయడం పత్రికలపట్ల ప్రజలలో విశ్వసనీయత పెంపొందించడానికి దోహదం చేయదని శ్రీరామ్ అన్నారు. పత్రికలు తమ అభిప్రాయ భేధాలను విస్మరించి సమతూకంతో వ్యవహరించాలని ఆయన ఉద్బోధించారు.

ఉప్పు తయారీ భూములకు పట్టాలిచ్చుటలో జాప్యం

ముత్తుకూరు, సెప్టెంబరు 2 (నవవార్త): ముత్తుకూరు మండల పరిధిలోగల కృష్ణాపట్నం గ్రామంలో బలహీన వర్గాలవారికి ఉప్పు తయారు చేసుకొను భూములకు పట్టాలిచ్చుటలో జాప్యంజరుగుతోంది. ఐ.ఆర్.డి.పి. పథకం క్రింద 85-86 సంవత్సరంలో 100 మంది హరిజన, గిరిజన, వెనుకబడిన వర్గాలవారికి ఒక్కొక్కరికి ఒక ఎకరం ప్రకారం, ఉప్పు తయారీకై 6 వేల రూపాయలు మంజూరైనది.

సంతాపం

నెల్లూరు జిల్లాలోని కాంగ్రెస్ నాయకుల కుమారుల మృతిపట్ల ముత్తుకూరు మండల యూత్ కాంగ్రెస్ కమిటీ తీవ్ర సంతాపాన్ని తెల్పింది.

యువజన సంఘం

నెల్లూరు జిల్లా నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో ముత్తుకూరులో న్యూ చైతన్య యువజన సంఘం స్థాపించబడింది. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ పి. రాజారామి రెడ్డి అధ్యక్షత వహించారు.

నూతన కార్యవర్గానికి అధ్యక్షుడుగా శ్రీ చింతా మధుసూధనరావు, ఉపాధ్యక్షుడుగా శ్రీ మన్నెం శ్రీనివాసులు, కార్యదర్శిగా శ్రీ వావిలి నాగయ్య, కోశాధికారిగా శ్రీ విజయ ప్రకాష్ ఎన్నికైనారు.

'అక్షితాపూల్'లో శుక్రవారం జరిపిన బస్సు ప్రమాదంలో మరణించిన మహిళా మోటర్ సైకిలిస్టు' పై చిత్రంలో రోదిస్తున్న ఆమె భర్త

రైతాంగానికి తీవ్రనష్టం

కొత్తగూడెం, సెప్టెంబరు 2 (నవవార్త): గత నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా, జిల్లాలోని రైతులు అనేక వేల రూపాయలు నష్టపోయారని, జిల్లా జవహర్ రోజ్‌గార్ యోజన ప్రచార విభాగ్ కన్వీనర్ శ్రీ కొప్పుల రఘునాథ్ తెలిపారు. ఖమ్మం జిల్లాలోని రైతులు వరి, (ఆకాశపాయి) మిర్చి, టమాట, తదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి.

ప్రస్తుతం కొన్నపంట తప్ప వేరే పంటలు పండించే పరిస్థితులు లేవని సూరజ్‌పాత్‌నగర్, సింగభూపాలెం, రాఘవపురం, పంచాయతీలలోని రైతులుతెలిపారు. పంట నష్టాన్ని చూసి ఎవరు కూడ రుణాలు ఇవ్వటానికి ముందుకు రావటంలేదని, రెక్కలు కష్టంపై ఆధారపడే రైతాంగం కష్టాలను కడతేర్చే నాయకులు వేడు కరువైనారని వాపోతున్నారు. నష్టపోయిన ప్రతి రైతు కుటుంబానికి 5 వేల రూపాయలు ఋణంగా మంజూరి చేయించి, పాత ఋణాలను మాఫీచేయాలని శ్రీ రఘునాథ్ డిమాండ్ చేశారు. వెంటనే యుద్ధప్రాతిపదికపై పనులు జరిపించి రైతులకు న్యాయం చేకూర్చాలని రాష్ట్రప్రభుత్వానికి శ్రీ రఘునాథ్ డిమాండ్ చేశారు.

రూపా గంగూలీకి స్మితాపాటిల్ అవార్డు

బొంబాయి, సెప్టెంబర్ 2: 1989వ సంవత్సరానికి 'స్మితాపాటిల్' అవార్డు ప్రస్తుతం దేశవ్యాప్తంగా టి.వి. ప్రేక్షకులను విశేషంగా అలరిస్తున్న 'మహాభారత్' సీరియల్‌లో ద్రౌపది పాత్రను అద్భుతంగా పోషిస్తున్న కుమారి రూపా గంగూలీకి

లభించింది.

ప్రేయదర్శిని అకాడమీ స్థాపించిన ఈ అవార్డు ట్రోఫీని ఈనెల 19వ ఇక్కడ జరిగే 5వ వార్షిక సమావేశంలో రూపా గంగూలీకి ప్రదానం చేస్తారు.

హిందీ భాషలో గత 50వంత్సరాలుగా చేసిన పరిశోధనకుగాను ప్రముఖ కవి శ్రీ తిర్భువన్‌కు ప్రొఫెసర్ రాంపంజ్వానీ స్మారక అవార్డు లభించింది. ఈ అవార్డు క్రింద ఆయనకు రు. 11వేల నగదు ఒక ట్రాఫీ ప్రదానం చేస్తారు.

బుల్లితెరపై రామాయణం 'రికార్డు'

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: ప్రజలను విశేషంగా ఆకర్షించి, చాలాకాలంపాటు బుల్లితెరపై దర్శనమిచ్చిన 'రామాయణ్' మహాకావ్యం శుక్రవారం రాత్రి ముగిసింది.

'రామాయణ్' సీరియల్‌లో 78 భాగాలు ఉండగా, 'ఉత్తర్‌రామాయణ్'లో 39 భాగాలు ఉన్నాయి. ఈ రెండిటినీ వేరువేరు సీరియల్స్‌గా ప్రసారం చేసినా దూరదర్శన్ వీటిని 'రామాయణ్'గానే పేర్కొన్నది. ఒక్కొక్క భాగానికి 50 నిమిషాలను కేటాయించారు. దీనితో ఇప్పటివరకు దూరదర్శన్ ప్రసారం చేసిన వాటిలో రామాయణమే అతిపెద్ద సీరియల్. గతంలో 104 భాగాల 'బులియాద్' సీరియల్ వచ్చింది. కాని దాని ఒక్కొక్క భాగం ప్రసారం చేయడానికి 30 నిమిషాలే కేటాయించారు.

ప్రజాభీష్టం మేరకు...

'రామాయణ్'ను 1987 జనవరి 25 నుండి ప్రసారం చేశారు. 30 నెలల సుదీర్ఘ ప్రసారం తర్వాత శుక్రవారంనాడు 'రామాయణ్' ముగిసింది. 1988 జూలైలోనే ఈ సీరియల్‌ను ముగించారు.

అయితే ప్రజల కోరిక మేరకు డిసెంబరు 9 నుండి 'ఉత్తర రామాయణ్'ని ప్రసారం చేయడం ప్రారంభించారు.

'రామాయణ్'ని ప్రసిద్ధ సినీ నిర్మాత శ్రీ రామానంద్‌సాగర్ ఆయన పెద్ద కుమారుడు శ్రీ సుభాష్ సాగర్‌లు సంయుక్తంగా దర్శక, నిర్మాణ బాధ్యతలను చేపట్టారు. వీరికి శ్రీ ఆనంద్‌సాగర్, శ్రీ ప్రేమ్ సాగర్, శ్రీ మోతి సాగర్‌లు సహకరించారు. రామాయణానికి సంగీతంతో వన్నె తెచ్చిన మరోవ్యక్తి ప్రముఖ సినీసంగీత దర్శకుడు శ్రీ రవీంద్రజైన్.

ఈ సీరియల్‌లో చాలామంది సినిమానటులు నటించినప్పటికీ, కొత్త తారలకు కొత్తజీవితాన్ని సినిమాలను సంపాదించి పెట్టింది. సుమంత్, హనుమాన్, కౌసల్యా, కైకేయి పాత్రలలో వరుసగా సీనియర్ నటులు చంద్రశేఖర్, ధారాసింగ్, జయశ్రీ గడ్కర్, పద్మాఖన్నాలు నటించారు.

మొత్తం సీరియల్‌ని స్టూడియోలలోను, గుజరాత్‌లోని ఉమర్‌గావ్ అడవులలోను, తీశారు. సుదీర్ఘంగా ప్రసారం చేసిన సీరియల్‌గానే కాక దూరదర్శన్ కార్యక్రమాలలోనే అతి వివాదాస్పదమైన సీరియల్‌గా కూడా 'రామాయణ్' చరిత్ర సృష్టించింది.

ఈ సీరియల్‌పై వివిధ హైకోర్టులలో 12 కేసులు, సుప్రీంకోర్టులో కూడా కేసులు వేశారు. దాంతో సుప్రీంకోర్టు నిపుణుల కమిటీని నిర్వరచి ప్రసారమయ్యే భాగాలను ముందే చూసి అనుమతించాలని ఆదేశించింది.

ఇప్పుడు ప్రసారమయ్యే మరో ఇతిహాసం 'మహాభారత్'కు కూడా నిపుణుల కమిటీని ఏర్పరిచారు.

రావణుడిని వధించి విజయంతో అయోధ్యకు రాముడు మరలిరావడంతోనే సీరియల్ ముగియకూడదని కొంతమంది కేసువేశారు. లవకుశుల కథ వరకు దీనిని నడిపించాలని వారు కోరారు. ఈ కథ వాల్మీకి రామాయణంలో లేకపోయినా తులసీదాస్ రామాయణంలో ఉందని వారి వాదన. సీత పాతివ్రత్యం, ఆమె 'అగ్నిపరీక్ష' రాముడు ఆమెమే బహిష్కరించడాన్ని సరిగా చూపాలని మరికొందరు కేసులు వేశారు.

టి.వి.కి 100 కోట్లు ఒసగిన రామాయణ్

ఇక డబ్బు విషయానికి వస్తే 'రామాయణ్' సీరియల్ దూరదర్శన్‌కు దండిగా డబ్బులు సమకూర్చి పెట్టింది. వాణిజ్య ప్రకటనల ద్వారా 100 కోట్లు వచ్చింది. ప్రతి భాగానికి ముందు ప్రసారంచేసిన 40 వాణిజ్య ప్రకటనలు, ప్రసారానికి ఫీజు కూడా ఇందులో ఉన్నాయి. రామాయణ్ నిర్మాతలకు 20 కోట్ల ఆదాయం వచ్చినట్లు చెప్పుతున్నారు.

రోగి మృతి, డాక్టర్‌పై కేసు

ఇల్లెందు, సెప్టెంబరు 2 (నవవార్త): వాస్తవాలు తెలుసుకోకుండా ఆర్.ఎం.పి. డాక్టర్‌పై దాడి చేసి గాయపరచిన వారిపైన, రోగి ప్రాణం తీశాడనే ఆరోపణపై డాక్టర్‌పైన కేసులు నమోదు చేయుమని ఖమ్మం జిల్లా అదనపు ఎస్.పి. శనివారం ఇల్లెందు పోలీసులను ఆదేశించినట్లు తెలిసింది.

ఈ కేసుల వెనుక పూర్వాపరాలు ఇలా వున్నాయి. సింగరేణి కాలరీస్‌లో క్లర్క్‌గాపనిచేస్తున్న సూర్యనారాయణ ఆర్.ఎం.పి. డాక్టర్ శరత్ వద్దకు వెళ్ళాడు. డాక్టర్ ఇంజెక్షన్ ఇవ్వగా అది రియాక్షన్ ఇచ్చి సూర్యనారాయణ చనిపోయాడు. ఇది తెలిసి కాంగ్రెస్‌లో ఒక ముఠాకు చెందిన కాలరీస్ ఉద్యోగి జి. హామీల్ బేగ్, ఇతరులు కలిసి డాక్టర్‌ను శుక్రవారం ఉదయం తీవ్రంగా గాయపరచి నానా బీభత్సం సృష్టించారు. ఇతడి మృతిపై ఆయన బంధువులు ఎవరూ డాక్టర్‌ని ఏమీ అనలేదని, దీనిపై ఫిర్యాదు కూడా చేయలేదు.

ఇదిలా ఉండగా ఇల్లెందులోని ఆర్.ఎం.పి.,డి.హెచ్.ఎం.ఎస్.,పి.ఎం.పి. డాక్టర్లందరూ తమ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు తెచ్చి చూపాలని స్థానిక సి.ఐ. శ్రీ పీరారెడ్డి అడిగారని తెలిసింది. అలాగే ఆర్.ఎం.పి. డాక్టర్లు రాసే మందులను మందులషాపు వారు అమ్మవద్దని సి.ఐ. కోరారు. దీంతో పాడలెత్తిన డాక్టర్లు పాడావుడిగా సమావేశమై ఆలోచనలో పడ్డారు. తమపై శుర్వత్తో ఎం.బి.బి.ఎస్. డాక్టర్లే ఎ.ఎస్.పి.కి ఫిర్యాదు చేసి ఉంటారని, వీరిని కలిసిన 'నవవార్త విలేఖరి'తో ఆర్.ఎం.పి.లు చెప్పారు. కావాలని ఏ డాక్టరు రోగి ప్రాణం తీయడని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

అసందిగ్ధత

(1వ పేజీ తరువాయి)

లేదా మాజీ న్యాయమూర్తిచేత విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేసారు. అయితే అయిలయ్య, రాజమల్లుల అదృశ్యంపై ఇప్పటికీ న్యాయవిచారణ ప్రారంభమైనందున ప్రస్తుతం న్యాయమూర్తిని మార్చడం సాధ్యంకాదంటూ హోంమంత్రి శ్రీ మాధవరెడ్డి నక్సలైట్ల డిమాండ్లను త్రోసిపుచ్చారు.

నక్సలైట్లు పెట్టిన గడువు శుక్రవారం రాత్రి 2.30 గంటలకు ముగిసింది. వారి కోర్కెలను ప్రభుత్వం మన్నించనందున శ్రీ సంజీవరెడ్డిని నక్సలైట్లు ఏమి చేయనున్నదీ తెలియలేదు. రాష్ట్రంలో ప్రజలంతా శ్రీ సంజీవరెడ్డి పరిస్థితి గురించి తీవ్రంగా ఆందోళనచెందుతున్నారు. నక్సలైట్లకు స్మారక స్తూపాల నిర్మాణంపై విమర్శలు చెలరేగడంతో నక్సలైట్ల ప్రతి డిమాండ్‌ను ఆమోదించడం వారికి తలవంచడంగా పరిగణింపబడుతుందనే భయంతో నక్సలైట్ల డిమాండ్లను ఆమోదించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగాలేదు.

ఇది ఇలావుండగా నక్సలైట్లు పెట్టిన మందుపాతరవల్ల మృతిచెందినవారి సంఖ్య 12కు పెరిగింది. భీర్పూర్ - పారంగపూర్ ఘాట్ రోడ్‌లో నక్సలైట్లు 7 ప్రదేశాలలో మందు పాతరలు పెట్టారని అధికారులు పేర్కొన్నారు.

ఈ ప్రమాదంలో మరణించిన పెద్దలకు ఒక్కొక్కరికీ రు. 10 వేలు, చిన్నపిల్లలకు ఒక్కొక్కరికీ రు. 5 వేలు, గాయపడ్డవారికి ఒక్కొక్కరికీ రు. 5 వేలు చొప్పున ఎక్స్‌గ్రేషియాను ముఖ్యమంత్రి శ్రీ రామారావు ప్రకటించారు.

అంతకుముందు శ్రీ రామారావు హోంమంత్రి శ్రీ మాధవ రెడ్డి, న్యాయశాఖ మంత్రి శ్రీ సి. ఆనందరావు, పోలీస్ డైరెక్టర్ జనరల్‌తో చర్చలు జరిపారు.

కోలుకుంటున్న డాంగే

బొంబాయి, సెప్టెంబరు 2 : ప్రముఖ కమ్యూనిస్ట్ నాయకుడు శ్రీ ఎస్.ఎ.డాంగే ఆరోగ్య పరిస్థితి మెరుగుపడినట్లు డాక్టర్లు తెలిపారు. శుక్రవారం గుండె నొప్పితో ఆయన ఒక ప్రయివేట్ ఆస్పత్రిలో చేరారు. శ్రీ డాంగేను ఇంటెన్సివ్ కార్డియాక్ విభాగంలోనే ఉంచి కృత్రిమ శ్వాసను కల్పిస్తున్నారు.

పట్టుకు ప్రపంచ బ్యాంకుచే రు.550 కోట్లు

మైసూర్, సెప్టెంబరు 2 : రాబోయే 5 సంవత్సరాల కాలంలో దేశంలో ముడిపట్టు ఉత్పత్తి 15 వేల టన్నులకు చేరుకుంటుందని అంచనా. ప్రపంచ బ్యాంకు అందిస్తున్న రు. 550 కోట్ల సహాయంతో పట్టు పరిశ్రమను అభివృద్ధి పరచడం ద్వారా ఇది సాధ్యపడుతోంది.

కేంద్ర పట్టు పరిశ్రామాభివృద్ధి సంస్థ (సి.ఎస్.టి.ఆర్.ఐ.) డైరెక్టర్ డాక్టర్ కె. సేన్‌గుప్తా యు.ఎన్.ఐ.తో మాట్లాడుతూ మరో 3 వేల అదనపు టన్నుల పట్టు ఉత్పత్తిని ఇతర రాష్ట్రాలు చేపట్టడంవల్ల సాధ్యపడుతుందని చెప్పారు. దీని కొరకై కేంద్ర శిల్కుబోర్డు ఒక పథకాన్ని చేపట్టిందని చెప్పారు.

ఈ విషయంలో మనం చైనా కన్నా నాణ్యత, ఉత్పత్తి రంగాల్లో వెనుకబడి ఉన్నాము. ప్రపంచ పట్టు పరిశ్రమ రంగంలో చైనాదే అగ్రస్థానం. ఇక్కడ ఏటా 35,800 టన్నుల పట్టును ఉత్పత్తిని చేస్తారు.

గృహాలు - బడుగువర్గాలకా ?

యలమంచిలి, సెప్టెంబరు 2 (నవవార్త): అధికారులు, రాజకీయ నాయకులతో లాలూచీపడి బడుగువర్గానికి చెందిన అనేక పథకాలను అందనివ్వక, గృహనిర్మాణ పథకాలను భూములు, ఇల్లు ఉన్నవారికి చెందేట్లు చేస్తున్నారని ఇందులో రెవెన్యూ అధికారుల లాలూచీ ఎంతో ఉందని, స్థానిక భారత్ కృషిక్ సమాజ్ వైస్ చైర్మన్ శ్రీ వెదుళ్ల అప్పలరాజు విలేఖరుల సమావేశంలో తెలిపారు.

ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలను కేవలం తెలుగుదేశం పార్టీవారికే కట్టబెడుతున్నారని, అందులో ఓట్ల మెజారిటీ, పలుకుబడి ఉన్న వ్యక్తుల సిఫార్సులతో ఆయా వ్యక్తులు చెప్పిన పేర్లకు అవి చెందేట్లు చేస్తున్నారని ఆయన నిశితంగా విమర్శించారు.

విశాఖజిల్లా పులపర్తి గ్రామంలో ఆర్థికంగా వెనుకబడినవారికి 51 ఇండ్లు ప్రభుత్వం మంజూరి చేయగా అందులో 30 ఇండ్లు వెనుకబడిన తరగతులవారికి యిచ్చారని, ఒకే కుటుంబంలో ఉన్న సభ్యులకు పేరుకి ఒకరు చొప్పున ఆ 30 ఇండ్లు యివ్వడం జరిగిందని శ్రీ అప్పలరాజు ఆరోపించారు.

పిట్ల నవ్యాశి, పిట్ల అప్పన్న, పిట్ల పోతురాజు కుటుంబాల్లోని సభ్యులందరకు యిండ్లు యివ్వడం హాస్యాస్పదమని గ్రామంలో నివాసం చేయని దేవరపల్లి కిల్లాడి ఇంటిలో నాలుగు ఇండ్లు మంజూరు చేశారని, అంతేగాక స్వంత భూమి, లేదా ఇల్లు గాని ఉన్నటువంటి శెన్నంశెట్టి మహాలక్ష్మి వీరగున్న తప్పిట్ల వెంకటలక్ష్మి, గొర్లె సత్యారావు, పూడి నూకరాజు ఈటి లక్ష్మి, పూడి సోములమ్మ, రోహిణి, వనుముల వరలక్ష్మి, గెడ్డం సూర్యాకాంతం, పూడి సన్న, పెంట కోటకొండమ్మ, కందుకూరి ప్రకాష్, శెన్నంశెట్టి రమణమ్మ, లక్ష్మి, పోలిశెట్టి చింతల్లి, పల్లి ఆదిలక్ష్మి అనువారలకు ఇండ్ల స్థలాలు ఎలా మంజూరయ్యాయో అర్థం కాలేదని ఆయన అన్నారు.

రెవెన్యూ అధికారులు గ్రామంలో వివరాలు సేకరించకుండా, రాజకీయ నాయకుల సహాయముతో అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి అన్నివవరులు ఉన్నవారికి ఇండ్లు మంజూరు చేశారని, నిరుపేదలకు న్యాయం జరగలేదని పులపర్తి గ్రామ బడుగువర్గానికి చెందిన శింగశెట్టి అప్పారావు తెలిపారు.

బడుగువర్గానికి నిజమైన నిరుపేదలకు అన్యాయం జరుగుతున్నదని భారత్ కృషిక్ సమాజ్ వైస్‌చైర్మన్ శ్రీ వెదుళ్ల అప్పలరాజు ఆవేదన వ్యక్తపరిచారు.

సియాచెన్‌లో ఆగని ఘర్షణ

సియాచెన్ స్థావరం సెప్టెంబరు 2 సియాచెన్ హిమ పర్వతప్రాంతంలో సైనిక సంఘర్షణను నివారించడానికి భారత్ - పాకిస్తాన్‌లు ఒక వంక చర్చలు సాగిస్తూనేవున్నా, ఈ ప్రాంతంలో శతఘ్నుల ప్రేలుళ్ళు ఇంకా వినిపిస్తూనే వున్నాయి.

సమయం మధ్యాహ్నం ఒంటి గంట అయింది. సియాచెన్ ప్రాంతం జనరల్ ఆఫీసర్ కమాండింగ్ అయిన మేజర్ జనరల్ వి. ఆర్. రాఘవన్ తమ శిబిరంలో పాత్రికేయులతో మాట్లాడుతున్నారు. ఇంతలో శిబిరం దద్దరిల్లిపోయేలా శతఘ్ని ప్రేలింది. మరికొన్నిక్షణాలు కాగానే మరో రెండుసార్లు శతఘ్ని ప్రేలుళ్ళు వినిపించాయి. సముద్రమట్టానికి 12 వేల అడుగుల ఎత్తున వున్న సియాచెన్ ప్రాంతంలో భారత్, పాకిస్తాన్ దళాలు ఎదురెదురుగా మోహరించివున్నాయి. సంఘర్షణను నివారించడానికి రెండు దేశాలు తీవ్రంగా కృషిచేస్తున్నాయి.

శతఘ్ని ప్రేలుళ్ళు వినిపిస్తున్నా మేజర్‌జనరల్ రాఘవన్ చిరునవ్వు ముఖంతో పాత్రికేయులకు సియాచెన్ ఘర్షణ గురించి వివరించారు.

సియాచెన్ ప్రాంతాన్ని ఆక్రమించుకోడానికి పాకిస్తాన్ సైనికులు నట్టువదలకుండా యత్నిస్తున్నారనీ, అయితే వారు ముందుకువచ్చినవుడల్లా మన సైనికులు తరిమివేస్తున్నారనీ ఆయన తెలిపారు.

పరిస్థితి ఆందోళనకరం కాదనీ, మన సైనికులను పాకిస్తాన్ సైనికులు తరిమివేయలేరనీ ఆయన చెప్పారు. పాల్టార్ ప్రాంతం 9842 పాయింట్ వరకు మన సైన్యం ఆధీనంలో వుందని మేజర్ జనరల్ తెలిపారు.

10 వేల అడుగుల ఎత్తున వున్న ఎయిర్ ఫీల్డు మంది పాత్రికేయులను ఎం.ఐ-17 హెలికాప్టర్లలో సియాచెన్ ప్రాంతాన్ని చూపించారు. హెలికాప్టర్లు మద్రాలోరు మీదుగా ఎగిరాయి. ఈ లోయ భారత సైన్యం అదుపులో వుంది. 70 నిముషాల సేపు హెలికాప్టర్లలో సియాచెన్ ప్రాంతాన్ని చూసి వచ్చిన అనంతరం మేజర్ జనరల్ రాఘవన్ పత్రికల వారితో మాట్లాడుతూ, భారత సైనికులు కీలక స్థానాలలో వున్నారని పాకిస్తాన్ దళాలు దిగువ నుండి మన సైనికుల స్థావరాలను దెబ్బతీయడం సాధ్యం కాదని అన్నారు.

ఆరబ్ శాట్ సంస్థతో భారత్ ఒప్పందం

బెంగుళూరు, సెప్టెంబరు 2 : ఆరబ్‌శాట్ ఉపగ్రహ సంస్థతో 12 సి బ్యాండ్ ట్రాన్స్ పాండర్లను రెండేళ్ళు 'లీజు'కు తీసుకునేందుకు భారతదేశం ఒక ఒప్పందం కుదుర్చుకుంది. ఆరబ్‌శాట్ ఉపగ్రహంలోని 12 సి బ్యాండ్ ట్రాన్స్ పాండర్లను లీజుకు తీసుకొనడం ద్వారా ఇన్‌శాట్ వ్యవస్థ బలపడుతుంది. ఇన్‌శాట్-1డి ఉపగ్రహ ప్రయోగం గత జూన్ మాసంలో విఫలం కావడంతో ఆరబ్‌శాట్ ట్రాన్స్ పాండర్లను 'లీజు'కు తీసుకోవలసిన అవసరం ఏర్పడింది.

అమెరికా డెల్టా రాకెట్‌తో జత చేసేటపుడు ఇన్‌శాట్-1డి ఉపగ్రహం దెబ్బతిన్నది.

రోదసీ సంస్థ చైర్మన్ ప్రొఫెసర్ యు.ఆర్. రావు, ఆరబ్ ఉపగ్రహ కమ్యూనికేషన్‌ల వ్యవస్థ డైరెక్టర్ జనరల్ శ్రీ అబ్దుల్ ఖాదర్ బైరి ఈ ఒప్పందంపై ఆగస్టు 29న సంతకాలు చేశారు.

'లీజు' చార్జీల క్రింద ఏడాదికి ఒక్కో ట్రాన్స్‌పాండర్‌కు 8లక్షల డాలర్లు చెల్లిస్తారు. ఏడాది తరువాత 'లీజు' ఒప్పందాన్ని రద్దు చేసుకునే అవకాశం భారత రోదసీ శాఖకు వుంటుంది.

ఆంధ్రపత్రిక
కొత్త ఏజెంటు
తాడేపల్లిగూడెంలో

ది 16-8-89నుండి ఆంధ్రపత్రిక ప్రచురణలు వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు యీ దిగువ అడ్రసువారిని మామ్యూస్ వెండర్లుగా నియమించాము.

అడ్రసు :

శ్రీ షేక్ మస్తాన్
ఆంధ్రపత్రిక ఏజెంటు,
సుబ్బారాయుడుపేట, హాస్పిటల్ వీధి,
తాడేపల్లిగూడెం
సర్క్యులేషన్ ప్రమోషను మేనేజరు

భారతీయ రైల్వేలు
భాజీపేట-సనత్‌నగర్ రైల్వే
ఎలక్ట్రిఫికేషన్ ప్రాజెక్టు
టెండరునోటీసు

No KSRE/CPM/1/89 తేది:24-8-89.

ఈ క్రింది పనికి సీలుచేసిన టెండర్ల చీఫ్ ప్రాజెక్ట్‌మేనేజర్, రైల్వే ఎలక్ట్రిఫికేషన్, విజయవాడవారికే 25-10-1989 నాడు 10-30 గంటలవరకు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పనివివరణ	సుమారు పనివిలువ	డిపాజిట్ చేయవలసిన ప్రత్యేకధరావత్తు సొమ్ము
1	రఘునాథపల్లి(విజబో)-జనగాం(చే) మధ్య ట్రాక్షన్ సబ్‌స్టేషన్,OHE&PSI డిపో,టవర్‌వ్యాగన్ షెడ్ నెట్వర్కింగ్ పోస్ట్స్,లక్షలు AEE వారి ఆఫీసు, ఆఫీసర్లకు మరియు సబార్డినేటులకు విశ్రాంతి గృహాలు,స్టేషన్ భవనాలవద్దరిలే,బ్యాటరీ మరియు యూట్సిల్ కౌంటర్ రూములవంటి సర్వీసుభవనాలనిర్మాణం(ఒక అంశంమాత్రం)	రూ. 26.40	రూ.50,000/- సొమ్ముడి.డి ఎస్.డి.ఆర్.

ఈ క్రింది విధంగాసొమ్ముకు డివిజనల్ క్యాషియర్/సే/రైల్వే ఎలక్ట్రిఫికేషన్, విజయవాడవారికిలేదా డివిజనల్ క్యాషియర్/సే/ దక్షిణమధ్యరైల్వే, విజయవాడ, గుంతకల్లు,హుబ్లీ,లేదా చీఫ్ క్యాషియర్, దక్షిణమధ్యరైల్వే,సికింద్రాబాదువారికి లేదా దక్షిణమధ్యరైల్వేపైనఖరీదైనాస్టేషన్ మాస్టారుకునాని చెల్లించి, అమీదట పొందిన నగదురసీదును టెండరు పారములజారీచేయవలసిందిగా పంపుకొనే అభ్యర్థనను పూర్తిచిరునామావ్రాసి ఎతవర్సి పంపి చీఫ్ ప్రాజెక్ట్‌మేనేజర్,రైల్వేఎలక్ట్రిఫికేషన్, విజయవాడవారి కార్యాలయంనుండిపొందిన నిర్ణీతపారములందే టెండర్లు దాఖలపరచాలి.

టెండరుపారములఖరీదు

(1)డ్రాయింగులులేకుండా స్వయంగా రూ.30/-+2/-(ఎస్.టి.&సర్‌చార్జి)=32/-

(2)డ్రాయింగులతోకూడాపోస్టుద్వారా రూ 30/-+రూ.2/-/+ 10/-(పోస్టులు)42(ఎస్.టి +సర్చార్జి)

టెండరు పారముల మార్పుచేర్పు టెండరు పారములఖరీదు తిరిగి యివ్వబడదు

గమనిక:

(1)టెండరుదారులు దరావత్తుసొమ్మును నగదుగాచెల్లించగోరిన పక్షంలో సదరు సొమ్మును డివిజనల్ క్యాషియర్ /సే/రైల్వే ఎలక్ట్రిఫికేషన్, విజయవాడవారికి 24-10-89నాడు మ. 2 గంటలకు ముందుగా చెల్ల

స్వాతంత్ర్యయోధులకు మొదటితరగతి రైలుప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2 - కేంద్ర ప్రభుత్వంనుండి పింఛను తీసుకుంటున్న స్వాతంత్ర్యయోధులు, మరణించిన స్వాతంత్ర్యయోధుల భార్యలు జీవిత పర్యంతం రైళ్లలో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు

ఈమేరకు వెంటనే అమలులోకి వచ్చేవిధంగా రైల్వే మంత్రిత్వశాఖ నిబంధనలను విడుదల చేసింది ఇటీవల ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ పార్లమెంట్‌లో చెప్పిన దానిపై ఒక ప్రకటన శుక్రవారం వెలువడింది

దీనివల్ల స్వాతంత్ర్యయోధులకు, మరణించిన స్వాతంత్ర్యయోధుల భార్యలకుమొదటి తరగతి పాస్ లభిస్తుంది. వారితోపాటు ఒక సహాయకునికికూడా అదే తరగతిలో ప్రయాణంచేసే వీలు కలుగుతుంది.

ఈ పాస్‌లు ఒక సంవత్సరానికి ఇవ్వబడతాయి తరువాత ప్రతి సంవత్సరం రెన్యువల్ చెయ్యబడతాయి. వీటిని సంబంధిత రైల్వే డివిజనల్ ఆఫీసులనుండి, జోనల్ రైల్వే ఆఫీసులనుండి పొందవచ్చును.

ప్రస్తుతం అమలులోవున్న పాస్‌లు మామూలుగా కాలం చెల్లిన తరువాత రెన్యువల్ చేయబడతాయని, అయినప్పటికీ ఈ పాస్‌లు కలకత్తా మెట్రో రైల్వే, రాజధాని, శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌లలో చెల్లవు

అరాఫత్‌కు నెహ్రూఅవార్డు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2 1988 సంవత్సరానికి ప్రతిష్ఠాకరమైన జవహర్‌లాల్ నెహ్రూ బహుమతి పాలస్తీనా నాయకుడు యాస్సర్ అరాఫత్ అందుకుంటారని శుక్రవారం నాడు అధికారికంగా ప్రకటించారు అంతర్జాతీయ అవగాహనకు సంబంధించిన ఈ బహుమతిని ఆయనకు ఇవ్వాలని నిశ్చయించారు

ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన అభ్యర్థుల పేర్లను పరిశీలించిన తర్వాత ఉపరాష్ట్రపతి శ్రీ శంకర్‌దయాళ్ శర్మ నాయకత్వంలోని న్యాయ నిర్ణేతలు శ్రీ అరాఫత్ పేరును ఎంపిక చేశారు

అంతర్జాతీయ అవగాహన, సామరస్యత, ప్రపంచ ప్రజ మధ్య మైత్రిని పెంపొందించే దిశలో గణనీయమైన కృషి చేసినవారికి అంతర్జాతీయ అవగాహనకు సంబంధించిన ఈ జవహర్‌లాల్ నెహ్రూ బహుమతిని ఏటా అందజేస్తున్నారు.

ఈ బహుమతిని గత 25 సంవత్సరాలుగా అందజేస్తున్నారు.

యాస్సర్ అరాఫత్ ధైర్యసాహసాలు గల యోధుడని ప్రపంచ వ్యాప్తంగా కీర్తి సంపాదించారు. పాలస్తీనా ప్రజల విముక్తికై జరుగుతున్న సుదీర్ఘ పోరాటంలో ఆయన నిమగ్నమై వున్నారు.

సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో, పాలస్తీనా ప్రజలకోసం శాంతియుత స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పాటు చేయడానికి జరుగుతున్న పోరాటంలో పాలస్తీనా విముక్తి సంస్థ (పి.ఎల్.ఓ.)కి నాయకునిగా శ్రీ అరాఫత్ అవిరామ కృషి చేశారు.

యాస్సర్ అరాఫత్‌కు పాలస్తీనా ప్రజలకు భారత్ మద్దతు తెలుపుతూనే వచ్చింది

పేవ్‌మెంట్ వ్యాపారం ప్రాథమిక హక్కే

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2 · వీధుల్లో సరుకులు అమ్ముకుంటూ వ్యాపారం చెయ్యడం రాజ్యాంగం ప్రకారం పౌరుడి ప్రాథమిక హక్కు అని సుప్రీం కోర్టు శుక్రవారం తీర్పు చెప్పింది.

వీధులలో సరుకులను అమ్ముకుంటూ వ్యాపారం చెయ్యడం ప్రాథమిక హక్కు అంటూ సుదాన్ సింగ్ మరికొందరు వీధి వ్యాపారులు వేసిన రిట్‌పై ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం పై విధంగా తీర్పును ఇచ్చింది.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ వెంకట్రామయ్య, జస్టిస్ నటరాజన్, జస్టిస్ ఎ.డి. ఓజా, జస్టిస్ ఎల్. శర్మ అభిప్రాయాలతో అంగీకరిస్తూ తీర్పును రాయగా జస్టిస్ కులదీప్ సింగ్ ప్రత్యేకంగా తీర్పు రాసారు.

వీధులలో రోడ్ల ప్రక్కన వ్యాపారం చేసుకోడానికి అమ్ముకందార్లకు ప్రత్యామ్నాయ అవకాశాలను కల్పించాలని, ఢిల్లీ మునిసిపల్ కమిటీకి, ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్‌కి కోర్టు నిర్దేశించింది.

వ్యాపారుల ఇష్టం వచ్చినట్లు ఈ తీర్పువల్ల అమ్మకాలు చేసుకోవడానికి వీలులేదని అనుమతించిన ప్రాంతాలోనే, తగిన రుసుముపై అమ్మకాలు చేసుకోవచ్చునని కోర్టు అభిప్రాయపడింది

రోజువారీ పద్ధతిపై వర్తకులకు అనుమతి ఇవ్వడం జరుగుతోందని ఇంకా అంతకంటే తక్కువ సమయం కూడా వారికి కేటాయించడం హాకర్లకి చాలా అసౌకర్యాన్ని కలిగిస్తోందని, అసలు వీరి గోడు వినే అధికారులే లేరని కోర్టు గుర్తించింది

1978, 1980 రోజుల నియమాలనుబట్టి వాటి ఆధారంగా అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, అయినప్పటికీ వ్యాపారులు కోరినట్లు అన్ని వీధులలోనూ అమ్మకాలు సాగించడం సాధ్యంకాదని కోర్టు పేర్కొంది.

పాదచారులకు తగినంత చోటు నడవడానికి వీలున ఉంచి ఆ తరువాతే ప్రత్యేకమైన రోడ్లమీద వ్యాపారులను అంగీకరించడం జరుగుతుందని కోర్టు చెప్పింది ఇలా వ్యాపారం చేసుకొనేవారికి ఒక ప్రత్యేకమైన లైసెన్స్ విధానం అమలు జరపడం జరుగుతుందని, అలాగే ఏవి వస్తువులను బజారులో పేవ్‌మెంట్లపై అమ్మకం సాగించాలో నిర్ణయించడం జరుగుతుందని, ఈ నియమాలు వీధి వ్యాపారుల లాభాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయించాల్సి ఉంటుందని కోర్టు పేర్కొంది.

అలీనసభలో ఆర్థిక పురోగతికి ప్రాధాన్యత

బెల్‌గ్రేడు, సెప్టెంబరు 2· సోమవారం ప్రారంభమయ్యే అలీనోద్యమ తొమ్మిదవ శిఖరాగ్ర సమావేశానికి ముందు అలీన దేశాల విదేశాంగ మంత్రుల రెండురోజుల సమావేశం శుక్రవారంనాడు ప్రారంభమైంది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో క్షీణిస్తున్న ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చేందుకు మార్గాలను వెదకడంపై ఈ సమావేశం ప్రధానంగా కేంద్రీకరించింది.

ప్రపంచరాజకీయాల్లో అగ్రరాజ్యాల ఆధిపత్యం తెరమరుగవుతోందని, ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ప్రాంతీయ సమస్యలను పరిష్కరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అత్యధిక దేశాలు భావించడం వల్ల అభివృద్ధి చెందుతున్న దేశాలు విశ్వంలో సమాన, న్యాయ, ఆర్థిక సుస్థిరతను ఏర్పాటు చేయాలనే అంతిమ లక్ష్యంతో తమ ఆర్థిక సంబంధాలకు సరికొత్త రూపాన్ని ఇచ్చేందుకు ప్రయత్నాలను రెండింతలు చేయాల్సిన తరుణం ఆసన్నమైంది.

విశ్వంలో ఉద్రిక్త పరిస్థితి నడలడం వల్ల అంతర్జాతీయ సంబంధాల స్వభావాన్ని మార్చే అవకాశం ఏర్పడిందని భారత్ విదేశాంగమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు అన్నారు. 12 పేజీల బెల్‌గ్రేడ్ ప్రకటన చిత్తుముసాయిదాపై జరిగిన సాధారణ చర్చలో పాల్గొంటూ ఆయన పైవిధంగా అన్నారు.

యుగోస్లావియా సూచన మేరకు తొమ్మిదవ శిఖరాగ్ర సమావేశ 12 పేజీల రాజకీయ ప్రకటన ముసాయిదాపై విదేశాంగ మంత్రుల స్థీరీ సమావేశంలో చర్చించాలని 102 దేశాల అలీనోద్యమం నిర్ణయించింది ఈ విషయాలను ఆయా దేశాల నాయకుల సమ్మతికై తెలియజేస్తారు

ఈసారి సమావేశాలలో మంత్రుల నాయకత్వంలోని రెండు కమిటీలు ముసాయిదా రూపంలో కాని, తీర్మానాల రూపంలో కాని 17 ముఖ్య రాజకీయ, ఆర్థిక అంశాలపై మాత్రమే చర్చిస్తారు

పశ్చిమ సహారా గూర్చి, హిందు మహాసముద్రం గూర్చి చర్చించవచ్చు ఉత్తర-దక్షిణ చర్చ జరగాలనే అంశాన్ని కూడా చేర్చాలని భారత్ పట్టుబట్టింది.

జాత్యాహంకారం, జాతివివక్షతల గురించి ముసాయిదాలో వివరంగా ప్రస్తావించారు.

ఇటీవల అలీనోద్యమ సభ్యురాలిగా చేరిన చెనిజులా దేశ విదేశాంగ మంత్రి ఈ సమావేశంలో పాల్గొన్నారు అభివృద్ధి చెందుతున్న దేశాల ఋణభారం గూర్చి కూడా సవివరంగా చర్చ జరిగింది.

రుణాల మంజూరులో లోపమే ఐఆర్.డి.పి. వైఫల్యానికి కారణం

వాషింగ్టన్, సెప్టెంబర్ 2. గ్రామీణ నిరుపేదలకు సంస్థాగత రుణాలను నిరంతరంగా అందించలేకపోవటమే భారతదేశపు సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం (ఐ.ఆర్.డి.పి) విఫలానికి ముఖ్య కారణమని ప్రపంచ బ్యాంక్ సర్వేలో వెల్లడైంది.

నిరుపేదలు సంస్థాగత ఋణాలను నిరంతరం పొందే అవకాశాలను విరోధిస్తున్న అడ్డంకులను తొలగించకపోతే సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం క్రింద గ్రామీణాలు బ్యాంకులు నుండి ఋణాలు పొందే అవకాశాలను కోల్పోవలసి వస్తుందని ప్రపంచ బ్యాంకీ సర్వేలో పేర్కొనబడింది.

దశాబ్దం క్రితం సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం ద్వారా దాదాపు 2 7కోట్ల మంది నిరుపేదలు వాణిజ్య బ్యాంకుల ద్వారా ఋణసౌకర్యం పొందారు. ఆదాయాన్ని పెంపొందించే రంగాలలో ఈ మొత్తాన్ని పెట్టుబడి పెట్టడం జరిగింది. 1987-88 సంవత్సరంలో ప్రభుత్వం సబ్సిడీ నిమిత్తం 407 కోట్ల రూపాయలు వెచ్చించింది భవిష్యత్తులో ఈ మొత్తం మరింత పెరిగే అవకాశం వుంది.

ఋణాల మంజూరు ద్వారా దారిద్ర్యాన్ని పారద్రోలే పథకాలలో సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం అత్యధిక ప్రాముఖ్యత సంతరించుకున్నదని ఆ సర్వేలో పేర్కొనబడింది

రే ఆరోపణకు దేవి నిరసన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2· తన పైన, తన ప్రభుత్వం పైన నిరాధారమైన, అసమర్థనీయమైన ఆరోపణలు చేసిన పంజాబ్ గవర్నర్ సిద్ధార్థ శంకర్ రే పై తగిన చర్య తీసుకోవాలని హర్యానా ముఖ్యమంత్రి దేవిలాల్ రాష్ట్రపతి శ్రీ ఆర్ వెంకట్రామన్‌ను కోరారు.

రాష్ట్రపతికి ఒక లేఖ వ్రాస్తూ రాజ్యాంగ విధి ప్రకారం నిర్దేశించిన బాధ్యతల పరిధిని పంజాబ్ గవర్నర్ దాటారని శ్రీ దేవిలాల్ అన్నారు బంద్ రోజున రైళ్ళు, వాహనాలు నడవకుండా నిరోధించవలసిందిగా తమ పార్టీ కార్యకర్తలను కోరటం ద్వారా హర్యానా ముఖ్యమంత్రి రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని ఆరోపిస్తూ రాష్ట్రపతికి ఇటీవల శ్రీ సిద్ధార్థ శంకర్ రే ఒక లేఖ రాశారు. ఈ విధంగా లేఖ రాయటమంటే రాజ్యాంగ పరిమితులను అతిక్రమించటమేనని శ్రీ దేవిలాల్ అన్నారు.

తన నాయకత్వం క్రింద హర్యానా ప్రభుత్వం రాజ్యాంగ నిబంధనల ప్రకారమే నడుస్తున్నదని శ్రీ దేవిలాల్ అన్నారు.

ఇదంతా చూస్తుంటే తనకు వ్యతిరేకంగా లోతైన కుట్ర వున్నట్లు అనుమానించవలసి వస్తున్నదని శ్రీ దేవిలాల్ అన్నారు రాష్ట్రంలో శాంతి, భద్రతల పరిస్థితిపై కేంద్ర హోం మంత్రి బూటాసింగ్ తనతో టెలిఫోన్‌లో మాట్లాడటం మొదలైన అంశాల నేపథ్యంలో చూసినట్లయితే కేంద్రానికి దుష్ట పథకాలున్నట్లు అర్థమవుతున్నదని శ్రీ దేవిలాల్ అన్నారు

మాజీ మంత్రి కుమార్తె హత్యపై విచారణ

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ జతిన్ చక్రవర్తి కుమార్తె హత్యకు సంబంధించి పోలీసులు కేసును రిజిస్టరు చేశారని శ్రీ దేవిలాల్ చెప్పారు.

కేసును రిజిస్టర్ చేసేందుకు పోలీసులు నిరాకరించారని, చివరకు బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతి బాసు సహకారాన్ని శ్రీ చక్రవర్తి పొందవలసి వచ్చిందని వచ్చిన ఆరోపణను శ్రీ దేవిలాల్ త్రోసిపుచ్చారు ఈ విషయమై దేవిలాల్ తనతో అసలు మాట్లాడనేలేదని అన్నారు

ఫరిదాబాద్‌లో ఒక స్త్రీ హత్య జరిగిందని వార్త వచ్చిన వెంటనే పోలీసులు కేసును రిజిస్టర్ చేశారని అన్నారు. ప్రశ్నించేందుకు తోటమాలిని నిర్బంధంలోకి తీసుకున్నారని, దీనిపై దర్యాప్తు జరుగుతున్నదని ఆయన అన్నారు

భారత్ బంద్ రోజున కోడి రామకృష్ణ "భారత్ బంద్"

స్వతంత్ర ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి కోసం దర్శక సవ్యసాచి కోడి రామకృష్ణ జాతీయ ప్రమోజనాన్ని ఆశించే విధంగా "భారత్ బంద్" చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం పాఠకులకు తెల్సిందే.

నిజానికి ఈ చిత్రం నవంబరు ఒకటిన ప్రారంభంకావలసి ఉంది. అయితే అనుకోకుండా ఆగస్టు 30వ తేదీన భారత్ బంద్ జరిగింది కోడి రామకృష్ణ సమయస్ఫూర్తిగా అదేరోజున ఈ చిత్రాన్ని ప్రారంభిస్తే బాగుంటుందని నిర్ణయం తీసుకున్నారు

ఆగస్టు 30వ తేదీ ఉదయం అయిదున్నర గంటలకు హైదరాబాదులో అశోకా హోటల్ సమీపంలో ఈ చిత్రానికి ముహూర్తం షాట్ చిత్రీకరించారు. కోడి రామకృష్ణతో తీసిన ముహూర్తం షాట్‌కు ప్రముఖ నిర్మాత ఎన్. రామలింగేశ్వరరావు కెమెరా స్విచ్ ఆన్ చేయగా, ప్రసిద్ధనటులు ఎం.ఎస్ రెడ్డి తొలి క్లాప్ ఇచ్చారు.

"భారత్ బంద్ ఎందుకు? ఎవరు చేయిస్తున్నారు? ఎందుకు చేయిస్తున్నారు? దీనివల్ల నష్టపోయేది ఎవరు? మీకు తెలుసా?" అంటూ ఈ చిత్రంలో నటిస్తున్న కోడి రామకృష్ణ ముహూర్తం డైలాగ్ చెప్పారు.

నవంబరు 1 నుండి 45 రోజుల పాటు ఒకే షెడ్యూల్‌లో ఈ చిత్రం

సినిమా

షూటింగ్ జరుగుతుంది.

కెమెరా: కోడి లక్ష్మణరావు, నృత్యాలు : శివసుబ్రహ్మణ్యం, కూర్పు: తాతా, సురేష్, నిర్మాత: ఏ. సుభాష్, నిర్మాణ సారథ్యం : వాకాడ అప్పారావు, కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం : కోడి రామకృష్ణ

కోడి రామకృష్ణ ఈ చిత్రం సినిమా దర్శకుడి పాత్రలో నటిస్తున్నారు

- కె. ఉమామహేశ్వరరావు

సార్వభౌముడు

దేశంలో కమ్యూనిజం, సోషలిజం స్థాపనకి ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రయోజనశూన్యంగా ఉండేకాని, రౌడీయిజం మాత్రం సర్వత్రా పెరిగిపోయింది. వారి అండతోనే నాయకులు, స్మగ్లర్లు వంటి దుష్టశక్తుల ఆటలు సాగుతున్నాయి. పైకి నాగరికులుగా కనిపిస్తున్నా మన మంతా అనాగరికమే - మేడిపండులా

అలాంటి వ్యక్తులే కోటిలింగం, వెంకోబా, అప్పారావు వీరికి నీతులు బూతులుగా వినిపిస్తాయట! "శతనరహంతక" కోటిలింగం తన హిమాలయ మెడికల్స్‌ద్వారా మానవాళికి హానికలిగించే విష పదార్థాలు, వాటికి విరుగుడు మందులు ఉత్పత్తి చేస్తుంటాడు. అప్పారావు వాటిని మార్కెట్‌లోకి వదులుతాడు వెంకోబా తన నమస్తే పత్రికద్వారా ప్రచారం చేస్తుంటాడు. అలా ఆ దుష్టత్రయం కోటికి పడగలెత్తుతారు వారికి డి.ఎస్.పి అండ ఉంటుంది అసలు ఆ శాఖ ఆశీస్సులలేనిదే ఏ పనీ జరగదుగదా!

వైద్యవృత్తికే పన్నెతెచ్చిన వ్యక్తి డాక్టర్ సార్వభౌముడు. వైద్యవృత్తితోపాటు సమాజంలో కుళ్లుని కూడా శస్త్రచికిత్సచేసి తొలగించాలని కంకణం కట్టుకుంటాడు ఆ దుష్టత్రయం సార్వభౌముడి తల్లిని, చెల్లిని, బావని, ప్రియురాలు రాణి తండ్రి ప్రొఫెసర్ జయదేవ్‌ని పొట్టనపెట్టుకుంటారు. దానితో సార్వభౌముడి ఆగ్రహాగ్నికి ఆజ్యంపోసినట్లయింది ఇక చూసుకోండి సార్వభౌముడి ప్రతాపం -

నిన్న సాహసమే నా ఊపిరి అని చాటిన నటశేఖర కృష్ణ, నేడు నేనే సార్వభౌముడినంటూ విచ్చేసి తన తడాఖా చూపాడు సాంబశివ ఆర్ట్స్ వారి "సార్వభౌముడు" చిత్రంలో

బ్యూటీ చెర్సనాల్టీ రాధతో సైన్ చెయ్యడంలో హుషారు కనబరిచాడు స్టంట్‌లో నటనలో మంచి పరుగుగా వ్యవహరించాడు సూపర్‌స్టార్ కృష్ణ

వాసరావు, గొల్లపూడి, వినోద్, మల్లి ఖార్జునరావు, అశోక్‌కుమార్, కృష్ణారావు, నిర్మల, తార ప్రభృతులు నటించిన ఈ భారీ చిత్రాన్ని పలు మలుపులు తిప్పుతూ ప్రేక్షక జనరంజకం చేశాడు దర్శకుడు ఎస్. ఎస్. రవిచంద్ర

అందమైన సెట్టింగ్‌లతోపాటు, చక్రపాణి సంగీత సారథ్యంలో పేటూరి, సీతారామశాస్త్రి రాసిన డ్యూయెట్లు, హరనాథరావు మాటలు ఈ చిత్రానికి నిండుతనం చేకూర్చాయి కథ గొల్లపూడి.

పద్మాలయా స్టూడియోస్ సమర్పించిన ఈ చిత్ర నిర్మాతలు డి ఎస్. ప్రసాద్, ఎస్ మల్లిఖార్జునరావు ఈ సార్వభౌముడుని కృష్ణాజిల్లాకి తీసుకువచ్చినవారు కృష్ణా ఎంటర్ ప్రైజస్‌వారు.

- కామవరపు

చిత్ర సమీక్ష

శాంతి భద్రతలకు కన్నాభిరాన్ సూచనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 2· పొరపొక్కుల కోసం నిరంతరం తాపత్రయపడే పొరపొక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె బాలగోపాల్‌ను కిడ్నాప్ చేసిన దరిమిలా రాష్ట్రంలోని ప్రజలు ఈ హింసాత్మక సమస్యకు పరిష్కారమార్గం చూపించమని అడుగుతున్నారని, ఇకపై పొరపొక్కుల సంఘం నక్సలైట్ల విషయంలో వారికి వత్తాసు తెలుపుతూనానీ, వారి చర్యలను సమర్థిస్తూనానీ ఎలాంటి ప్రకటనలు చేయబోమని పేర్కొంటూ పొరపొక్కుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె జి కన్నాభిరాన్ నేడు రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన ఒక లేఖలో పేర్కొన్నారు.

ఇకపై రాష్ట్రంలో శాంతిభద్రతలు పునరుద్ధరించడానికి కిడ్నాప్‌లు, ప్రతీకార కిడ్నాప్‌లు లేకుండా ఉండేందుకు శ్రీ కన్నాభిరాన్ ఈ దిగువ సూచనలు రాష్ట్ర ప్రభుత్వానికి చేశారు.

ఇంతవరకు ఆచూకీ తెలియకుండా పోయిన నక్సలైట్ల కేసులను నిజాయితీగా ప్రభుత్వం టి ఎల్. ఎన్.రెడ్డి కమీషన్‌కు నివేదించాలనీ, కమీషన్ హైదరాబాద్‌లో కూర్చుని కాకుండా మారుమూల ప్రాంతాలకు వెళ్ళాలని, సాక్షులకు ఎలాంటి పోలీసుల వత్తిడి లేకుండా కేసుల సమస్యను పరిష్కరించాలని ఆయన తెలిపారు

టి.ఎ.డి.ఎ. చట్టం క్రింద అరెస్టు చేసిన వారినందరినీ చట్ట పరంగా విచారించాలని ఆయన చెప్పారు. సంవత్సరాల తరబడి అక్రమ కేసుల్లో జైలుపంపబడి జైళ్లలో మగ్గుతున్న వారిపై వెనువెంటనే విచారణ జరపాలని, వారిని కోర్టులో హాజరుపరచాలని ఆయన కోరారు.

న్యాయవాదులను వేధించడం, బెదిరించడం వంటి చర్యలకు ఇకపై ప్రభుత్వం స్వస్తిపలకాలని, రాజకీయ ఖైదీలను వేధించడం, బూటకపు 'ఎన్‌కౌంటర్'లను తక్షణం పోలీసులు నిలిపి వేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా రాష్ట్రాంగానికి అతీతంగా పోలీసులకు హక్కులు ఇచ్చి అమాయకులపై జరిగే దారుణ దాడిని అరికట్టాలని ఆయన అన్నారు.

భూ సంస్కరణ విధానాలను, కనీసవేతనాలను సక్రమంగా అమలు చేయాలనీ, భూ సంస్కరణల అమలులో, పేదలకోసం అమలు చేయాల్సిన సంస్కరణల విషయంలో ఈ క్రింది వారిని కమిటీలో సభ్యులుగా చేర్చుకోవాలని ఆయన సూచించారు.

శ్రీ వి ఆర్. కృష్ణయ్యర్, శ్రీ బి.డి శర్మ, శ్రీ ఎస్ ఆర్. శంకరన్‌లను కమిటీలో సభ్యులుగా చేర్చాలని శ్రీ కన్నాభిరాన్ కోరారు.

గిరిజనులకుసంబంధించి1970లో చేసిన రెగ్యులేషన్‌ని మార్చటం గానీ, ఎత్తివేయటం గానీ కూడదని, షెడ్యూల్డ్ ప్రాంతాలను ఆ పరిధి నుండి తొలగించే ప్రయత్నాలు చేయరాదని ఆయన చెప్పారు

కాశ్మీర్ ప్రెస్‌బిల్లుకు హైదరాబాద్‌లోనిరసన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 2: జమ్ము కాశ్మీర్ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ప్రెస్ బిల్లుకు నిరసనగా శనివారం హైదరాబాద్ జర్నలిస్టుల యూనియన్ ప్రెస్‌క్లబ్‌లో ఒక సమావేశం నిర్వహిస్తున్నదని యూనియన్ కార్యదర్శి శ్రీ ఎస్. విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

బి.ఎస్.ఎఫ్.పై ఉగ్రవాదుల దాడి: 8మంది మృతి

ఇంఫాల్, సెప్టెంబరు 2· మణిపూర్- నాగాలాండ్ సరిహద్దులో ఉగ్రవాదులు శుక్రవారం సరిహద్దు భద్రతాదళంపై దాడి చేయడంతో జరిగిన ఎదురు కాల్పులలో ఏడుగురు భద్రతాదళం జవాన్లు, ఇద్దరు అజ్ఞాత నాగాలు మరణించారని పోలీసులు తెలియజేశారు.

చనిపోయిన వారిలో ముగ్గురు బి ఎస్ ఎఫ్ జవాన్లు, నలుగురు అస్సాం రైఫిల్స్ జవాన్లు, నాగాలాండ్ జాతీయ సోషలిస్టు కౌన్సిల్‌కు చెందిన 'మేజర్'రామ్ కతింగ్ అనే వ్యక్తి చనిపోయాడు. కతింగ్‌ను పట్టుకుంటే లక్ష రూపాయలు బహుకరిస్తామని ప్రభుత్వం ఇదివరకు ప్రకటించింది.

గెరిల్లాలు మెషీన్‌గన్లతో, సెల్ఫ్ లోడింగ్ గన్లతో బిఎస్ఎఫ్ స్థావరంపై కాల్పులు జరిపి ఏడుగుర్ని కాల్చి చంపారని, 10 మంది గాయపర్చారని తెలిసింది.

విజయస్పిన్నింగ్ మిల్స్‌లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీసు: 29-28/1-16, కోవెలమూడివారివీధి,నూర్యారావుపేట, పి.బి.నెం.378, విజయవాడ-2.

ప్రకటన

ఈ కంపెనీ యొక్క ఇరువదియారవ వార్షిక సాధారణ సర్వసభ్య సమావేశము 27-9-1989 బుధవారం సాయంత్రం 4.00 గం.లకు విజయవాడలోని కంపెనీ రిజిష్టర్డు ఆఫీసులో, కంపెనీ వ్యవహారములు పరిశీలించి, నిర్ణయించే నిమిత్తము జరుగును. మీటింగు నోటీసులు అందరి సభ్యులకు పంపబడినవి. కంపెనీ వాటాదార్ల రిజిష్టర్లు, బదిలీ రిజిష్టర్లు ది. 20.9.89 నుండి ది. 27.9.89 వరకు (రెండు రోజులు కలుపుకొని) మూసివేయబడును.

(సం.) బి.వి. రాఘవయ్య, చైర్మన్.

విజయవాడ, 2-9-89

ఆగ్నేయరైల్వే

టెండర్లు

(1) కె కె లైను పై కోట్పార్ రోడ్ వద్ద లైపు II క్వార్టర్స్ 3 యూనిట్లలో (బ్లాక్-II/1మరియుII/3)పగుళ్లు మూసిన, పాడయిన గృహాల పునఃనిర్మాణము (2) కె కె లైను, CPWI-BCHLకు వర్క్‌షాపు మరియు ఆఫీసు నిర్మాణం పనులకు వేర్వేరుగా సీల్డు టెండర్లు (Tender Notice No 25/89/&KK II /wat/Engg) కోరబడుచున్నవి

ధరావతు ఐటం (1) మరియు (2)లకు క్రమంగా రు 2750/-మరియు రు 2900 పని విలువ క్రమంగా 1, 2 ఎలిమెంటులకు రు 110000/- రు 115000/- టెండర్లను 12-9-89 సా 3 గం వరకు స్వీకరించి అదేరోజు సా 3-30 గం లకు హాజరైన టెండర్లు లేదా వారి చుట్టింపబడిన ప్రతి నిధుల సమక్షంలో తెరువబడును

టెండరు ఫారాలు (ఇతరులకు మాత్రమే కాదు) పూర్తి వివరాలు సెట్టు 13 రు 50/- (తిరిగి యివ్వబడదు) వంతున డివిజనల్ క్యాషియర్ అండ్ సేల్స్ మాస్టర్ ఆగ్నేయ రైల్వే, వాల్తేరు (విశాఖపట్నం) వారికి చెల్లించి సదరు మనీ రశీదు దాఖలు చేసుకొని ఈ దిగువ సంతకపుదారుని ఆఫీసు నుండి ఫారాలు పొందవచ్చును

టెండరు ఫారాలు ,టెండర్లు తెరచు ముందురోజు సా 5 గం వరకు వాపసు చేయబడును

డివిజనల్ రైల్వే మేనేజర్
ఇంజనీరింగ్, వాల్తేరు

Engg/289 dt 25 8 89

దినఫలం

3-9-1989 ఆదివారం

గంటలపంచాంగం

శ్రీ శుక్లనామ సం భాద్రపద మాసం శు తిదియ ఆదివారం

1989వ సం సెప్టెంబర్ 3, ఆదివారం ఆది శు తిదియ సా 5 28 హస్త సా 5 38 వర్జ్యం రా 2 39 మొ 4 27 వరకు

1989వ సం సెప్టెంబరు 4, సోమవారం సోమ శు చవితి సా 7 57 చిత్త రా 8 40, వర్జ్యం రా 2 58 మొదలు 4 46 వరకు

మేషం: పత్రికారంగాన శ్రమించువారికి అనుకూలం దూరప్రాంతాలకు చెల్లా అనుకున్నవారికి అనుకూలం పిల్లల అభివృద్ధికై శ్రమించువారికి అనుకూలదినం

వృషభం: మీరు పత్రికాధిపతులా ? అనుకూలమే విద్యావేత్తలా ? లాభదాయకం, ఉద్యోగరీత్యా మేలు కొందరకు విదేశ ప్రయాణానుకూలత చెప్పవచ్చు

మిధునం: దన విషయంగా ఏ లోపం రాదు ఒకవేళ అధికంగా ఖర్చుచేయవలసిన పరిస్థితులుంటాయి మనవారెవరో పరాయివారెవరో తెలిసిమెలగటం ఈ దినాన ముఖ్యం

కర్కాటకం: శుభదాయకదినం యత్నకార్యసిద్ధి, అతిథి అభ్యాగతులను ఆదరించవలసిన సమయం బిడివిరాదు మెరగక శ్రమించవలసిన దినం, గ్రహించాలి

సింహం: 'కేతు' గ్రహ సహకారమున్నది 'లాటరీ, స్పెక్యులేషన్' లందు మీకు అనుకూలదినం వస్తువాహన సేకరణ, అదాయవృద్ధి, రాజకీయాన మేలు.

కన్య: విద్యావేత్తల సహాయమున్నది. ధనలోపం లేదు వ్యాపారలోపం అంతకన్నాలేదు కాని ఆరోగ్యలోపం చెప్పదగిన సమయం జాగ్రత్త !

తుల: రాజకీయాలందు మీకు అనుకూలత చెప్పదగిన దినం ఎదుటి వారి మనస్తత్వమెరిగి సంచరించుట శ్రేయస్సు దినఫల విశేషమును గ్రహించాలి

వృశ్చికం: అభిమానులున్నారు, మాట సహాయం చేసేవారున్నారు ఒకమేలు చేయాలని, మీ వ్యాపారానికి సహాయం చేసేవారున్నారు, గమనించండి.

ధనుస్సు: క్రమంగా 'శని' సహాయపడనున్నాడు, యత్నలోపం చేయకండి అడిగినంతనే మీకు సహకరించగలవారున్నారు ఆదాయమందభివృద్ధి.

మకరం: నూతన మిత్ర సహాయం, దూరబంధు సమాగమం, రాజకీయ మందు అనుకూలం సహవాసాదా ! యిత్యాదులకు అనుకూలం కోపతాపాలు తగవు

కుంభం: అదాయమున్నది వ్యాపారరంగాన వృద్ధియున్నది మీ మేలుకోరే మిత్ర సహాయమున్నది అపూర్వ వస్తుసేకరణకు అస్కారమున్నది, యత్న కార్యసాఫల్యం

మీనం: 'గురు' 'శుక్ర' గ్రహాలు మీకు అనుకూలురు ఆదాయం లోపం లేదు, కృషిలోపం చేయవాడు ఒట్టుపక్కల తావాదాలు రానీయకండి శుభదాయకదినం ఇంట శుభకార్యాలోచనలుంటాయి రాజకీయ రంగాన మీ ప్రతిభ రాణింపునకు రాగలదినం

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

మీ సామగ్రి భద్రతకు తాళం వేసికొనేందుకై గొలుసు సౌకర్యం వినియోగించుకోండి


JAWAHARLAL NEHRU CENTENARY
1889 1989
సుదూర ప్రాంతాలకు పోయే ముఖ్యమైన రైళ్ళలో ఏ.సి. 2-టైర్ స్లీపర్ కోచ్‌లో బెర్తుల క్రింద ఒక గొలుసు ఏర్పాటు చేయబడింది. మీరు నిద్రిస్తున్నప్పుడు లేదా మరో పనిలో నిమగ్నమై వున్నప్పుడు జాగ్రత్త కోసం మీరు ఆగొలుసుకు మీ సామగ్రిని కలిపి తాళం వేయండి.
దక్షిణ

సైకిక్ సీరియల్

బిగ్ స్టార్ 70

భవన నిర్మాణ పరిశ్రమముద్దు తొలి తెలుగులు స్రవంతిన్న పెన్నెల జలపాతం

చల్లానుబ్రహ్మణ్యం



నెలలు గడిచాయ్

హాస్పటల్ బిల్డింగ్ దాదాపు పూర్తయిపోయింది

వైభవ్‌కి మహారాష్ట్ర హౌసింగ్‌బోర్డు కాంట్రాక్ట్ రావడంతో-అతను బోంబేకి -గుంటూరు తల్లి దగ్గరకి తిరుగుతూ ఉన్నాడు వైష్ణవి చేసిన మోసంతో స్తబ్దత ఆవరించిందతన్ని. అవసరమైతే తప్ప మాట్లాడ్డంలేదు పని ఒత్తిడిలో కొడుకులా తయారయాడనుకుందేగానీ అసలు విషయం తెలుసుకోలేకపోయింది

మందాకిని రమణీ శ్రీరాంలు రిజిష్టర్ పెళ్లి చేసుకొని బాంబేలో వైభవ్ పనులు చూస్తూ ఉండిపోయారు.

చిత్తరంజన్-మనోరంజన్‌లు ఎప్పటిలాగానే వైష్ణవి పనుల్లో మరుకుగ్గా పాల్గొంటున్నారు

అనుకున్నట్టుగానే హాస్పటల్ బిల్డింగ్ పూర్తయింది ఇంకా ఫినిషింగ్ ఒక్కటే మిగిలిపోయింది. అది కాగానే ప్రారంభోత్సవం. హాస్పటల్ కాంట్రాక్ట్‌లో వైష్ణవి పేరు కాంట్రాక్టర్‌ల రంగంలో బాగా పైకి లేచింది

ఆ రోజు -చీఫ్ ఇంజనీర్ని కలిసి ఇంటికి కొచ్చిన వైష్ణవి స్నానం-భోజనం ముగించి బెడ్‌మీద వాలింది.

అంతలో ఫోను.

"నేనమ్మా చిత్తరంజన్ని ! నీకో గుడ్‌న్యూస్ ! ఆ "బ్లూఫైల్స్ "దొరికాయి..."

తుళ్లిపడి లేచి కూర్చుంది వైష్ణవి. ఇన్నాళ్లూ ఆ ఫైల్స్ చిత్తరంజన్ దగ్గర లేవు గనుక తండ్రి ఇంట్లోనే ఎక్కడో ఎవరికీ కనపడని స్థలంలో దాచాడనుకొని నిశ్చింతగా ఉంది. ఇప్పుడు చిత్తరంజన్ చేతిలో అవి ఉన్నాయంటే ఏం పీటింగ్ పెడతాడో అనుకుంటూ, "ఎక్కడ దొరికాయ్ అంకుల్ ?" అడిగింది కాజువల్‌గా

"నాన్నగారు బ్రతికున్నరోజుల్లో ఊరవతల ఓ పాత బిల్డింగ్ కొన్నారమ్మా ! దానికి సంబంధించిన కాయితాలు నా దగ్గరే ఉన్నాయి అడ్రస్ చెబుతానుగానీ-నువ్ అర్జెంటుగా బయల్దేరి రావాలి!"

"ఈ టైంలోనా ? మీరే ఆ ఫైల్స్ తీసుకుని రాకూడదూ?"

"నా కారు పంక్చరయిందమ్మా, నువ్వొస్తే నీకార్లో తిరిగి సిటీకి వద్దామని. మనోరంజన్ ఎక్కడికెళ్లాడో తెలీదు.. ఇంటికి ఫోన్ చేస్తే లేదు."

అదా విషయం అనుకుని-

"పోనీ డ్రైవర్ని పంపనా అంకుల్ ? "అంది.

"వద్దమ్మా ! మనోరంజన్ వినకుండా ఏతో కొన్ని ముఖ్య విషయాలు చెప్పాలి అలాగే మీ నాన్నగారు కొన్న ఈ ఇల్లు కూడా చూసినట్లుంటుంది ఇక్కడొక కుటీరంలా చేసుకుని తన చరమ జీవితాన్ని వెళ్లమార్చాలనుకున్నారమ్మా ఆయన !" తండ్రికి అంతటాగా వచ్చిన ఆ స్థలాన్ని వెంటనే చూడాలన్నించింది వైష్ణవికి

మరో ఐదు నిమిషాల్లో వైష్ణవి చిత్తరంజన్ చెప్పిన ప్రదేశానికి బయల్దేరింది

డ్రైవర్ని వద్దని చెప్పి ఒంటరిగా బయల్దేరింది వైష్ణవి.

చిత్తరంజన్ ఎందుకు రమ్మన్నాడు ? నిజంగా 'బ్లూఫైల్స్' దొరికాయా ? అయినా అవి దొరకడమేంటి ? అత్యవసరమైన ఆ ఫైల్స్ పోవడం అబద్ధం. తిరిగి దొరకడం అబద్ధం ఇదంతా ఓ గేమ్ ! బ్లూఫైల్స్ తన దగ్గరున్నాయని చెప్పడంలోని అంతరార్థం 'నీ ప్రాణం నా దగ్గరుంద'ని హెచ్చరించడమే అయి ఉంటుంది

సిస్టమ్స్ కార్పొరేషన్ మీటింగ్‌లో తన పెళ్లి గురించి ఎనౌన్స్ చేయడంతో వచ్చిన సమస్య యిది !

నిజానిజాలు స్పష్టంగా చెప్పుకునే సమయం వచ్చింది. ఇక తప్పదు. ఇన్నాళ్లూ తనకీ-తన ఆస్తికీ తోడుగా ఉన్నందుకు ఎంతో కొంత డబ్బిచ్చి వాళ్లని వదిలించుకోవాలి. లేకపోతే-తనమీదే ఇన్‌కంటాక్స్ రెడ్ జరిపిస్తారా ? పైగా సిటీలోనే ఉండి ఉళ్లో లేనట్లుగా, అబద్ధాలాడతారా ?

తన ఆస్తిని కాపాడవలసిన పెద్దమనుషులే ఇలా తయారయినప్పుడు- తప్పనిసరై శివాజీరావుని తాను ఆశ్రయించాల్సి వచ్చింది ఆ కారణంగానే అతన్ని పెళ్లి చేసుకోవడానికి వప్పుకోవాల్సిన అగత్యం ఏర్పడింది. చిత్తరంజన్ ఏడ్చి మొత్తుకున్నా ఇక తన నిర్ణయంలో మార్పులేదు. పీడవురుగుల్లాంటి ఆ తండ్రీకొడుకుల్ని మెడబట్టి బయటికి గెంటెయ్యాలి ..

ఆలోచిస్తూ డ్రైవ్ చేస్తోన్న వైష్ణవి ప్యూయల్ మీటర్ వేపు చూసి రోడ్‌పక్కనున్న పెట్రోల్ బంక్‌లోకి కారుని తిప్పింది.

కారు తాలాలు పెట్రోల్‌పంప్‌లో బాయ్‌కిచ్చి -తన కారు ముందున్న ఫియట్‌ని చూసి గబాల్న కారు దిగింది

పెట్రోలు పోయించుకోవడం పూర్తయి అప్పుడే కారు స్టార్ట్‌చేయబోతున్న త్రిభువనరావు స్నేహితుడు శర్మ వైష్ణవిని చూడగానే -

"హాయ్ బేబి !" అని పలకరించాడు.

ఆయనతో రెండు నిమిషాలు మాట్లాడి-నర్స్ తెరిచి పెట్రోల్‌కి డబ్బిచ్చి కారు తలుపు తెరుస్తుండగా వెనగ్గా దాదాపు ఆనుకున్నట్లుగా ఎవరో నిలబడినట్లయి -రవ్వంత కలవరపాటుగా వెనక్కి తిరిగింది.

"కమాన్ ! ఎక్కు ! డ్రైవింగ్ సీట్లోంచి పక్కకి జరుగు .నేను డ్రైవ్ చేయబోతున్నాను నీ కారు " అన్నాడు వైభవ్

"యూ !"అరవబోయింది

"పెట్రోల్ బంక్‌లో అరిచి పరువు తీసుకునే స్థాయికింకా నువ్వు దిగజారలేదను కుంటాను."

సమాధానం కోసం ఎదురుచూడకుండా ఆమెని లోపలికి నెట్టాడు మరునిమిషం కారు రోడ్డెక్కింది

"ఎక్కడికి తీసుకెళుతున్నావ్ ?" అడిగింది వైష్ణవి

"మా ఇంటికయితే కాదు ఎందుకంటే మా ఇంటి గడప తొక్కే అర్హత కూడా నీకు లేదుగనుక !" అన్నాడు వైభవ్.

"వాడ్డూయూ మీన్ ? మీ ఇంటి గడప తొక్కాల్సిన ఖర్మ నాకేంపట్టలేదు .."

"అలాగనకు మళ్లీ పొపైనా కాంట్రాక్ట్‌లోకి నన్ను రానీయకుండా చెయ్యడం కోసం 'సెడ్యూస్' చెయ్యడానికి రావలసి వస్తుందేమో!"

"షటప్ !"

"ఎందుకు షటప్ ? ఏం ? నన్ను ట్రాప్ చేసి హాస్పటల్ కాంట్రాక్ట్ కొట్టెయ్యలేదా ? " అన్నాడు

"అది బిజినెస్ ! మన బిజినెస్‌లో ఇలాంటివి మామూలేగా" అంది నిర్లక్ష్యంగా. ఆమె వైఖరి అతని అహాన్ని మరింత రెచ్చగొట్టింది.

"బిజినెస్ కోసం చేశావా ? లేక నీ బిజినెసే అదా ?"

"యూ !" అంటూ ఒక్కఉదుటన లేచి అతని చెంపల్ని చేతులు నొప్పులు పుట్టేలా కొట్టింది

కరాటే నేర్పిన ఆ చేతులు కొట్టిన దెబ్బలకి తట్టుకోవడం కొంచెం కష్టమే అయిందతనికి.

అయినా స్టీరింగ్ వదిలిపెట్టలేదు...

(ఇంకా వుంది)

'టాప్‌స్టార్' ప్రశ్నా వేదిక

ప్రశ్న: 'టాప్‌స్టార్' నవల రాయడానికి ప్రేరణ కలిగించిన సంఘటన ఏది?

చందం రెడ్డియ్య- భట్టిప్రోలు, కె. రాజేశ్వరి- కొత్తగూడెం, ఆర్. సుధ- కొండపల్లి.

జవాబు: చేతిలో చిల్లిగవ్వలేకుండా- కృషి, పట్టుదలలతో ఓ పెద్ద కాంట్రాక్టరయి, మళ్లీ ఓ చిన్న మాట పట్టింపుకోసం కష్టాలు కోరి తెచ్చుకున్న ఓ ప్రాణమిత్రుడి జీవితమే నా 'టాప్‌స్టార్' నవలకి ప్రేరణ.

ప్రశ్న: ఈ సీరియల్ ఇంతగా సూపర్ హిట్ అవుతుందని ముందే ఊహించారా?

జంగారెడ్డి-కరీంనగర్, శిరీష, హేమలత- విసన్న పేట.

జవాబు: సూపర్‌హిట్ అనుకోలేదు గానీ- తప్పకుండా హిట్ అవుతుందనయితే అనుకున్నాను.

"పాండవులకు పన్నెండు సంవత్సరాలు అరణ్యవాసం ఒక సంవత్సరం అజ్ఞాతవాసం"

మహాభారతం

మాయాజూదంలో శకుని మామ దుర్యోధనునికి గెలిచి పెట్టినవన్ని ధృతరాష్ట్రుడు తిరిగి పాండవులకు ఇచ్చేసాడు. తమ పెదతండ్రి ఆజ్ఞమేరకు పాండవులు ఆ మరువాడే ఇంద్రప్రస్థానికి తిరిగి వెళ్లిపోవడానికి సిద్ధంగా ఉన్నారు.

మాయా ద్యూతంతో తమ శత్రువులు సర్వనాశనం అయిపోయారని దుర్యోధన దుశ్శాసనులు ఎంతగానో ఉప్పొంగిపోయారు. ధృతరాష్ట్రుని కారణంగా వారి ఆనందం సమస్తం విచ్ఛిన్నమై పోయింది. దుశ్శాసనుడు దానికి తోడుగా నిలిచి తన అగ్రజుడి హృదయంలోని ద్వేషాన్ని మరింతగా పెంచసాగాడు

పాండవులను ఎలా అయినా సర్వనాశనం చేసేందుకు శకునిమామ దగ్గరికి వస్తాడు శకుని దుశ్శాసనుడు కర్ణుడు దుర్యోధనుడు నలుగురు ఒక్కచోట చేరి సమాలోచన ప్రారంభిస్తారు

పాండవులు అవమాన భారంతో గాయపడిన హృదయాలతో వెడుతున్నారు కనుక వాళ్లతో ఏ నిముషంలో నయినా ప్రమాదం ఉందని తాను వాళ్ల స్థానంలో ఉంటే ఇంద్రప్రస్థానానికి చేరుకున్న వెంటనే సమస్త సైన్యాన్ని హస్తినాపురం దిశగా నడిపిస్తానని అంటాడు కర్ణుడు

అలా అయితే పాండవులు ఇంద్రప్రస్థం పీడికి దండెత్తి రాకముందు తానే యుద్ధం ప్రకటిస్తానంటాడు దుర్యోధనుడు అయితే అందుకు తన పిత్రదేవుడు ధృతరాష్ట్రుడు అంగీకరిస్తాడో లేదోనని సందేహ పడతాడు. అప్పుడు శకుని ఈ విషయమై ధృతరాష్ట్రుడిని ఒప్పించేముందు భీష్ముని ఒప్పించేయడం చాలా అవసరం అని సలహాయిస్తాడు

అంతేకాక ఈ సమయంలో యుద్ధానికి వాళ్లు ఎలాగూ అంగీకరించారు కాబట్టి పాండవులతో మరోసారి ద్యూతక్రీడ జరిగే అనుమతిని ఇవ్వమని అడగమంటాడు శకుని

దుర్యోధనుడు వెంటనే భీష్ముడి దగ్గరకు వెళ్లి ఒక అరణ్యంలో రెండు సింహాలుండడం ఎలా సాధ్యపడదో అలాగే ఒక రాజ్యంలో కౌరవులు పాండవులు ఇద్దరూ ఉండడం సాధ్యపడదని, కాబట్టి పాండవులతో యుద్ధంచేసే అనుమతికానీ లేదా వాళ్లతో మరోసారి జూదం ఆడే అనుమతినిగానీ ఇవ్వమని అడుగుతాడు దుర్యోధనుడి మాటలు విన్న వెంటనే జరుగనున్న పరిణామం ఏమిటో గ్రహిస్తాడు భీష్ముడు ఆయన హృదయం అనంతమైన ఆవేదనతో రగిలిపోతుంది ఆ సమయంలో తాను ఏది చెప్పినా దుర్యోధనుడు వినడని ఆయనకు తెలుసు అందుకే ఆ విషయంలో నిర్ణయం తీసుకోవలసింది ధృతరాష్ట్రుడు మాత్రమేనని చెబుతాడు భీష్ముడు దుర్యోధనుడు వెంటనే భీష్మపితామహుని వెంట పెట్టుకుని ధృతరాష్ట్రుడి దగ్గిరికి వెళ్లి తన అభిప్రాయాన్ని తెలియజేస్తాడు యుద్ధం చేయడం ద్యూతక్రీడ జరపడం తప్ప మరో మార్గం ఏదయినా ఆలోచించమంటాడు ధృతరాష్ట్రుడు అయితే ఆత్మహత్య చేసుకోవడం ఒక్కటే మూడో మార్గం అని చెబితిస్తాడు దుర్యోధనుడు

పుత్ర వ్యామోహానికి బానిసయిన ధృతరాష్ట్రుడు చివరికి దుర్యోధనుడి మాట కాదనలేక, పాండవులతో మరోసారి ద్యూతక్రీడ ఆడడానికి అంగీకరిస్తాడు

మరునాడు ఇంద్రప్రస్థానికి ఒయల దేరు తుందాగా ధృతరాష్ట్రుడు పాండవులను ద్యూతక్రీడా గృహానికి రమ్మని పిలుస్తున్నాడని భటుడువచ్చి తెలియజేస్తాడు. అదివిని పాండవులు ఆశ్చర్యపోతారు అది ధృతరాష్ట్రుడి ఆదేశం కనుక తప్పనిసరిగా వెళ్లాలంటాడు ధర్మరాజు

అయితే అక్కడ మళ్లీ జూదం జరిగితే తన తమ్ములనుగానీ తన పత్నిని గానీ పందెంగా ఒడ్డనని మాట ఇవ్వమని ద్రౌపది ధర్మరాజును అడుగుతుంది ధర్మరాజు అందుకు అంగీకరిస్తాడు. ఆ వెంటనే ధర్మరాజు తన తమ్ములను వెంట పెట్టుకుని ద్యూతక్రీడా గృహానికి చేరుకుంటాడు

ధృతరాష్ట్రుడు సభాముఖంగా దుర్యోధనుడి కోరికను తెలియజేస్తాడు ఓడిపోయినవాళ్లు పన్నెండు సంవత్సరాలు అరణ్యవాసం, సంవత్సరం అజ్ఞాతవాసం స్వీకరించాల్సి ఉంటుందని, ఒక వేళ అజ్ఞాతవాసంలో గుర్తింపబడితే మళ్లీ పన్నెండు సంవత్సరాలు అరణ్యవాసం చేయవలసి ఉంటుందని అదే నాటి జూదంలో పందెం అని ప్రకటిస్తాడు ధృతరాష్ట్రుడు

అది తన పెదతండ్రి ధృతరాష్ట్రుడి ఆదేశమని కాబట్టి అందుకు అంగీకరించి జూదానికి సిద్ధపడతాడు ధర్మరాజు ఆట ప్రారంభమవుతుంది దుర్యోధనుడు తన కన్నా చిన్నవాడు కాబట్టి అతడి తరపున ముందుగా శకుని మామనే పాచికలు విసరమంటాడు ధర్మరాజు

అయితే ఆజూద పరిణామం ఏమిటో తనకు తెలుసునని అయినా అందుకు సిద్ధపడే ఆ జూదం ఆడుతున్నామని దుర్యోధనుడ్ని హెచ్చరిస్తాడు అర్జునుడు ఒక సారి విడిగా ఉన్న ద్రౌపది కేశాలవైపు చూసి జాగ్రత్తగా జూదం ఆడమంటాడు భీమసేనుడు.

దుర్యోధన దుశ్శాసనుల గుండెలు చీల్చి ఆ రక్తం తన కేశాలకు రాసినవరకు తన కేశాలు అలా విరబోసుకునే ఉంటాయని అంతకు ముందే ద్రౌపది చేసిన ప్రతిజ్ఞ గుర్తుకు వచ్చి కురువృద్ధులు ఆందోళనలో మునిగిపోతారు.

దుష్టత్వంలో అప్పటికే పరాకాష్టకు చేరుకున్న దుర్యోధనాదులు పాండవుల మాటలను చెవిని పెట్టరు. ఆ జూదంలో తమకు గెలుపు లభిస్తుందని అహంకార పూరితంగా చెబుతారు

మాయాజూదంలో అత్యంత ప్రావీణ్యాన్ని సంపాదించుకున్న శకుని ఆరోజు సరికొత్త మాయా పథకంతో ఆటను ప్రారంభిస్తాడు. పాండవులను నమ్మించడానికి కావాలని కొన్నిసార్లు దుర్యోధనుడు కోరుకున్న అంకెలను పడనివ్వడు. పలుసార్లు ధర్మరాజు కోరుకున్న అంకెలు పడతాయి. ఆట చివరిదశకు చేరుకుంటుంది. గెలిచే అవకాశాలు ఇద్దరికీ సమానంగా ఉంటాయి సరిగా ఆ సమయంలో శకుని ఆటను గెలిపిస్తాడు పాండవులు మరోసారి ఘోరంగా ఓడిపోయి, అవమానభారంతో తలలు వంచుకుంటారు ఆట ప్రారంభానికి ముందే అనుకున్న నియమం ప్రకారం పాండవులు 12 సంవత్సరాలు అరణ్యవాసం ఒక సంవత్సరం అజ్ఞాతవాసాన్ని స్వీకరిస్తారు తమ కుట్ర ఫలించినందుకు కౌరవులు క్రూరమైన ఆనందంతో వికటాట్టహాసం చేస్తారు

పాండవులు ఓడిపోయినందుకు ధృతరాష్ట్రుడు ఆనందిస్తాడు అయితే భీష్ముడు విదురుడు, ద్రోణుడు, కృపాచార్యుడు మాత్రం ఆవేదనతో రగిలిపోతారు పుత్రవ్యామోహంతో ఎందీ అయి ఆ రోజు ధృతరాష్ట్రుడు తీసుకున్న నిర్ణయం వల్ల హస్తినాపురం సర్వనాశనానికి అత్యంత సమీపానికి చేరుకుందని కురువృద్ధులు దుఃఖిస్తారు

జరుగనున్న యుద్ధం కళ్లముందు మెదులుతుంటే భీష్మపితామహుడు నిస్సహాయుడై చూస్తుండి పోయాడు

రెండవసారి జరిగిన ద్యూతక్రీడలోను దుర్యోధనుడే గెలిచాడు కానీ హస్తినాపురం మాత్రం ఘోరంగా ఓడిపోయిందంటాడు విదురుడు పాండవులు అరణ్యవాసానికి సిద్ధమవుతూ ఉంటారు.

సర్పంచ్‌లకు అనుకూలమైన పనులకే రోజ్‌గార్!

జిల్లాలో తెలుగుదేశానికి చెందిన పార్లమెంటు సభ్యుడు శ్రీ హేమంతు అప్పయ్యదొర తన నియోజక వర్గ జనతాణేని పార్లమెంటులో వినిపించే ఆపేక్షతో ఇటీవల పార్లమెంటు సమావేశాలకు హాజరైనారు అయితే అనుకున్న దానికి భిన్నంగా హఠాత్తుగా తమ నాయకుని ఆదేశానుసారం ప్రతిపక్ష సభ్యులతో పాటు ఉత్సాహంతో పార్లమెంటు సభ్యత్వానికి హుందాతనంతో రాజీనామా చేసి హైదరాబాద్‌లో ముఖ్యమంత్రిచే స్వయంగా పూలదండ వేయించుకొని, నిరుత్సాహంతో ఇంటికి చేరుకున్నారు తనకు పట్టం కట్టిన పార్లమెంటు నియోజకవర్గంలో ఒక సారైనా పూర్తిగా పర్యటించకపోవటమే కాక వారిని కలుసుకుని వారి కష్టాలను స్వయంగా తెలుసుకునే అవకాశం దక్కలేదు సరికదా తన విద్యుక్తధర్మాన్ని సక్రమముగా నిర్వహించలేదన్న శంక మాత్రమే మిగిలింది రాబోయే ఎన్నికలలో పార్లమెంటు సీటుకంటే టెక్కలి శాసనసభకు అధిష్టాన వర్గం టిక్కెట్టు మంజూరు చేస్తే పోటీ చేద్దామని స్థిర సంకల్పముండినట్లు బాగా తెలియుచున్నది పెన్షన్ రాదనే సంకోచం లేకపోయినను తరువాత పార్లమెంటు సమావేశాలు సజావుగా జరుగుతున్నందుకు కొంత అలజడి కలిగి ఉండుట సహజమని భావించవచ్చును పోతే శ్రీకాకుళం జిల్లాలో మూడవ పంతు భాగాన్ని ప్రాతినిధ్యం వహించుచున్న కాంగ్రెస్ (యస్)కు చెందిన కిషోర్ చంద్రదేవ్ కూడా ప్రతిపక్ష సభ్యులతోపాటు రాజీనామా చేశారు పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా చేయక కొద్ది దినాలకు ముందు యీ జిల్లాలో తాను ప్రాతినిధ్యం వహించుచున్న ప్రాంతాల్లో ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో పర్యటించినప్పుడు ప్రజలు బాహాటంగా తమ నిరసనను తమ ప్రతినిధికి తెలియజేశారు సమాజంలో అట్టడుగునున్న తమ సమస్యలపట్ల నిర్లక్ష్యవైఖరికి వారు ప్రతిస్పందించారు గత పాతికేండ్లుగా తమ ప్రతినిధిగా ఎన్నుకున్న తమ నాయకుడు తమ కష్టాలలో ఏ మాత్రం పాలుపంచుకొనకపోగా తమ ప్రాంతానికి అభివృద్ధికి దోహదపడలేదని వారు ఆవేశపడ్డారని తెలియుచున్నది ఏదిఏమైనా జిల్లాలో ప్రతిష్ఠానికి చెందిన ఇరువురు పార్లమెంటు సభ్యులు ఓటర్లకు న్యాయం చేకూర్చలేదన్న భావం ప్రజలలో ప్రస్ఫుటంగా కనబడుచున్నది ప్రజల మనోభావాలు ఎలా వుండగలవన్నది ఊహించడం కష్టమైనప్పటికి ఏ పార్టికి చెందినప్పటికీ కళంకం లేని యువకులను పార్లమెంటుకు తమ ప్రతినిధులుగా పంపుటకు కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలియుచున్నది

జిల్లాలో 1985 సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టికి చేయూతనిచ్చి, కాంగ్రెస్ పతాకాన్ని రెపరెపలాడించి 1987లో జిల్లాలో కొన్ని మండల ప్రజాపరిషత్‌లను తమ అధీనంలోనికి తేగలిగిన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకత్వంలో తగాదా లేర్పడినవి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ధర్మాన ప్రసాదరావుపై జిల్లాలోని అధిక సంఖ్యాకులైన యువజన కాంగ్రెస్ నాయకులు ధర్మయుద్ధం ప్రకటించి పదవి నుండి వైదొలగాలని పట్టు పట్టుచున్నారు. శ్రీ ధర్మాన స్వజాతీయులైన తెలుగు దేశం పార్టికి చెందిన శాసనసభ్యులను బహిరంగంగా పత్రికల ద్వారా ప్రశంసించుచున్నారని సభ్యత్వం చేర్పించుటలో హామీ తీసుకొనలేదని, సమావేశాలకు కొందరు ప్రతినిధులను ఆహ్వానించలేదని, యువజన కాంగ్రెస్ కార్యకర్తలను నిరుత్సాహపరుచుచున్నారని, వీరి ఆరోపణ. ఇటీవల ఈ ఆరోపణలు దర్యాప్తుపై జిల్లాలో పర్యటించిన పరిశీలకుని ముందు కూడా ఎవాళ్లు, ప్రతిపనాళ్ళు చేసుకొనడమేకాకుండా జిల్లా యువజన నాయకత్వానికి ప్రత్యాయక అభ్యర్థిని కూడా నూచించినట్లు తెలియుచున్నది. ఏదిఏమైనా యీ నేపథ్యంలో ఇప్పుడిప్పుడే పుంజుకుంటున్న కాంగ్రెస్ పార్టికి తీరని నష్టమని చెప్పక తప్పదు. ఇటు, కాంగ్రెస్ పార్టీ, అటు తెలుగుదేశం పార్టికి కులభిమానం జాడ్యం అంకురించి ఉన్నంత కాలం ఆ పార్టీల రుసుగడకు ప్రమాదమేర్పడక తప్పదనుట నిర్వివాదాంశం. ప్రదానిని దేశద్రోహి అన్నందుకు నిరసనగా శ్రీకాకుళం జిల్లాలో కాంగ్రెస్ వారు నిర్వహించిన బంద్ జిల్లా అంతటా విజయవంతంకాగా ఆ బంద్ కోసే విత్త షష్ఠులనే నిర్వహించదలచుకొన్న భారత్ బంద్‌కు ఏ మాత్రం ప్రతిస్పందన కలుగలేదు

వామపక్ష ప్రజాతా సామ్య సంఘటన పార్టీ, సి.పి.ఐ., సి.పి.ఎం., లోక్‌దళ్, తెలుగునాడు సంయుక్తంగా జిల్లా కలెక్టరాఫీసులో ధర్నా జరిపారు. దీనిపై జిల్లా నలుమూలల నుండి జనం ఆశించిన సంఖ్యలో పాల్గొనలేదు. అటు తెలుగుదేశం, ఇటు కాంగ్రెస్ వైపల్యాలు ఎత్తిచూపుతూ తృతీయ శక్తి యగు తమ పార్టీని బలపరచవలసినదిగా వారు ప్రజలను కోరారు. దీనికి నాయకత్వం జిల్లా ప్రముఖ రాజకీయ కురువృద్ధుడు, లోక్



దళ్ నాయకుడు సర్దార్ గౌతులచ్చన్న వహించారు. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన తెలుగుదేశాన్ని ముఖ్యంగా గద్దెదింపాలని వారు పిలుపునిచ్చారు.

జిల్లాలో కుమ్మరి జాతికి చెందిన సుమారు సెయ్య కుటుంబాల ప్రతినిధులు నరసన్నపేటలో ప్రప్రథమంగా సమావేశమై వారి ఇక్కట్లు ప్రభుత్వానికి విన్నవించుకొన్నారు. వారు జిల్లాలో కొండ ప్రాంతాలలో హెచ్చుమంది నివసించుచున్నందున కొండ కుమ్మర్లుగా షెడ్యూలు తెగగా గుర్తించవలసినదిగా రాష్ట్ర కేంద్రప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. మట్టిలో పుట్టి, ఆ మట్టితోనే కుండలు చేసి ప్రతుకు భారంతో జీవన సమరం చేసి, సంఘం లోకాని, ప్రభుత్వంలోగాని గుర్తింపులేక ప్రగతిని సాధించలేక చివరకు మట్టిలో కలవవలసిన వీరికి తలదాచుకొనడానికైనా గృహవసతి కనీసం ఇప్పించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో కుటీర పరిశ్రమగా వీరి వృత్తిని గుర్తించి ఆర్థిక సహాయం అందించి ఆదుకొనాలని వారు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

రోజ్‌గార్ నిధులు వినియోగానికై చేపట్టే కార్యక్రమాలు జిల్లాలో చాలా పంచాయితీలలో సక్రమముగా గ్రామసభల అమోదం పొందలేదు. సర్పంచులు వారికి సానుకూలమైన పనులు చేపట్టే కార్యక్రమాలను ప్రజలకు సక్రమంగా ఉపయోగపడేట్లు చేయలేకపోయారని పలు విమర్శలు వినవచ్చుచున్నవి. కొన్ని సందర్భాలలో ప్రభుత్వగ్రాంట్లతో, నిర్వహించిన పనులనే తిరిగి చేపట్టినట్లు తెలియుచున్నది. యస్.సి., యస్.టి. నిధులు సక్రమ వినియోగానికి సోచుకొనకపోగా కేంద్రప్రభుత్వ మార్గదర్శక సూత్రాలకు తిలోదకాలిచ్చి నట్లు కూడా కొన్ని కోట్ల వినవచ్చుచున్నది. ఈ కార్యక్రమాలు పంచాయితీ రాజ్ శాఖకు అజమాయిషీ అధికారం యిచ్చినట్లు తెలియుచున్నది. జిల్లా కలెక్టరు ప్రత్యక్షంగా కలుగజేసుకొని జిల్లా యంత్రాంగానికి ఓ ప్రత్యేక నిఘావిభాగాన్ని ఏర్పాటు చేసి రోజ్‌గార్ పనులు సక్రమంగా నిర్వహించి నిధులు దుర్వినియోగం కాకుండా చూడవలసిన బాధ్యత ఎంతైనా కలదు.

జిల్లాలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో జరుగుచున్న ప్రతిపనులలో చాల అక్రమాలు జరుగుచున్నట్లు తెలియుచున్నది. ఇటీవల ఫిర్యాదులపై విజిలెన్సు అధికారులు కొన్ని పనులు హఠాత్తుగా తనిఖీచేసి, కంట్రాక్టర్లకు చెల్లించవలసిన బిల్లు మొత్తాల నుండి అక్రమ పనుల డబ్బును మినహాయించుకు ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాక జిల్లాలో ఆ శాఖకు సంబంధించిన ఒక డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ యింజనీరును, ఇరువురు అసిస్టెంటు యింజనీర్లను సస్పెండు చేశారు. ఈ శాఖకు చెందిన కొన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం అయినట్లు తెలియుచున్నది. ఈ అక్రమాలపై ఇంకనూ దర్యాప్తు కొనసాగించాలని ప్రజలు కోరుచున్నారు. ఈ నేపథ్యంలో బాధ్యత గలిగిన శ్రీకాకుళం డివిజన్ యింజనీరు తాము చేపట్టిన పనుల ప్రగతిపై పత్రికా ప్రకటనల పట్ల ప్రజల విశ్వాసం సన్నగిల్లుచున్నది. అలాగే శివంపేట గిరిజన ప్రాజెక్టు క్రింద చేపట్టిన మూడు గిరిజన హాస్టెలు వసతి గృహాలు ప్రారంభోత్సవం కాకుండగనే కూలినందున ప్రభుత్వానికి నష్టం వాటిల్లినది. వాస్తవంగా పనులను అజామాయిషీ చేసే సాంకేతిక సిబ్బంది అప్రమత్తన, అవినీతి వల్లనే ఈ అక్రమాలకు కంట్రాక్టర్లు పాల్పడుచున్నారు.

కోట్లాది నిధులు కేంద్రప్రభుత్వం సమకూర్చినను గిరిజనులు ప్రగతిని సాధించలేకపోవుచున్నారు. వీటికి ముఖ్యకారణము అధికారుల అధిక మామూళ్లు, కంట్రాక్టర్ల పేరాశ అనకతప్పదు. దీనిని నియంత్రించవలసిన ఆవశ్యకత ఎంతైనా కలదు. 33 కోట్ల రూపాయల ఖర్చుతో శ్రీకాకుళం దరిపొన్నాం వద్ద నైట్రిక్ ఆసిడ్ ఫ్యాక్టరీకి ఇటీవల శంకుస్థాపన జరిగింది. విదేశీ సహకారంతో నెలకొల్పబడుచున్న ఈ ఫ్యాక్టరీలో ప్రత్యక్షంగా పరోక్షంగా 500 మందికి ఉపాధి అభివృద్ధి చెందవలసినదని భావించబడుచున్నది.

పెర్సులిన్ రంపేసి ఆధ్వర్యంలో నౌపాడా దరి ఆకాశలకవరంలో 400 కోట్లతో తలపెట్టిన మెగ్నీషియం ప్రాజెక్టు, 40 కోట్లతో తలపెట్టిన సోడా యాష్ ప్రాజెక్టులకు రాష్ట్రప్రభుత్వం సూత్రరీతినందున సీరుకారపోయింది. పర్యావరణములో చెప్పుకోబడిన శ్రీకాకుళం జిల్లాలో చాలమంది నిరుద్యోగులైన యువకులకు ఆశాజ్యోతి కాగల ఈ రెండు ప్రాజెక్టులు మూలబడుటవలన వారి ఉపాధికి భంగం కలిగింది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రంగంలోనికి దిగి పరిశ్రమదారులను ప్రోత్సహించి వాటిని నెలకొల్పుటకు వెంటనే చర్యలు తీసుకొనవలసి యున్నది.

45 కోట్ల రూపాయలు ఖర్చుతో పూర్తికానున్న వంశధార ప్రధాన ఎడమ కాలువ వచ్చే సంవత్సరానికి పూర్తికావచ్చునని అధికారులు తెలుపుచున్నారు. నిధులు కొరతవల్ల పని ముందుకు సాగకపోవచ్చునని భావించబడుచున్నది. ఇటీవల కురిసిన అధిక వర్షాలకు ఈ జిల్లాకు ఒక కోటి రూపాయలు నిధులు రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసింది. దీనివల్ల, నష్టపడిన వివిధ శాఖలకు చెందిన పనులు వెంటనే చేపట్టవలసినదిగా ప్రభుత్వం జిల్లా కలెక్టరుకు ఆదేశించిందని తెలియుచున్నది.

శ్రీకాకుళం జిల్లా పోలీసు సూపరింటెండెంటును హఠాత్తుగా ప్రభుత్వం బదిలీ చేసింది. కారణాలేమైనప్పటికి ఇటీవల పోలీసు జవానుల ఎంపికలో ప్రభుత్వ వర్గాలలో అసంతృప్తి పోటు చేసుకున్నట్లు తెలియుచున్నది.

-ఆర్.పద్మనాభరావు
టెక్కలి

ఒరుశేరుని యొనరించిన నరవర యుద్రియము తన మనంబునకిదియా
నొరులకునవిసేయుకునికి పరాయణము ఎరుమ ధర్మపథములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938-1972

హింసోన్మాదం

రాష్ట్ర ప్రభుత్వానికీ, నక్సలైట్లకూ మధ్య రగులుతున్న రావణాకాష్ఠానికి అమాయకులనేకమంది బలైపోతున్నారు. రాష్ట్రంలో ఒక ప్రాంతం అల్లకల్లోలమై నెత్తురుటేరుల్లో స్నానం చేస్తున్నది. ఏరోజు, ఏక్షణం, ఎక్కడ ఏమి మాతుకం జరుగుతుందోనన్న భయం గుప్పిట్లో రాష్ట్ర ప్రజలు బతుకుతున్నారు. నిత్యావసర సరకుల ధరలు నింగికి ఎగబ్రాకి, పరదలు, వాగుల ముంపులో ప్రజల ధన ప్రాణాలు అపారంగా నష్టపోతూ ఉంటే ప్రజాసంక్షేమమే పరమావధి అని చెప్పుకొంటున్న ప్రభుత్వము, ప్రజలకు భద్య నమాజాన్ని నిర్మించడమే ఇక్కడుగా పోరాడుతున్న విప్లవకారులమని చాటుకొంటున్న నక్సలైట్లూ అమాయకుల నెత్తురుతో పసంతాలు అడుకోవడం పరమ జుగుప్సాకరంగా ఉన్నది.

అపహరించిన ఇద్దరు పోలీసు కానిస్టేబుల్స్‌ను నక్సలైట్లు విడుదల చేయడం, అందుకు ప్రతిగా పౌరహక్కుల ఉద్యమ నాయకుడు డాక్టర్ బాలగోపాల్‌ను "ప్రజాబంధువులు" విడిచి పెట్టడం జరిగిపోయిన తర్వాత కొంతకాలంపాటు ప్రశాంతత నెలకొంటుందని ఆశించాము. నక్సలైట్లు, "ప్రజాబంధువులు" ఒకరిని చూసి ఇంకొకరు భయపడుతూ ఎవరికీ వారు అడువులో ఉంటారని భావించాము. ఇద్దరు బలవంతులు పరస్పర బలాబలాలు తెలుసుకొన్నవారై బుద్ధిగా ఎవరి పొద్దుల్లో వారు ఉంటారని ఎదురు చూశాము. కాని అలా జరగలేదు. డాక్టర్ బాలగోపాల్‌ను విడుదల చేసిన మరుక్షణమే నక్సలైట్లు తమకు ప్రాబల్యం గల ప్రాంతాలలో చెలరేగి హింసాకాండకు తలపడుతున్నారు. గురువారం అర్ధరాత్రి వరంగల్ జిల్లా జాఫర్‌గడ్ మండలాధ్యక్షుడు సంజీవరెడ్డిని నక్సలైట్లు అపహరించుకుపోయారు. శుక్రవారం ఉదయం కరీంనగర్ జిల్లా జగిత్యాల సమీపంలో మందుపాతర ప్రేల్చి పదకొండుమంది అమాయకులను వధించారు. ఈపదకొండుమందిలో ఐదుగురు స్త్రీలు, ఒక బాలిక ఉన్నారు. వీరి బంధువైన తిరుపతిరావు హత్యపై దర్యాప్తు జరిపేందుకు పోలీసులు ఆ దారిలో వస్తారని అలా వచ్చినప్పుడు వారిని బలి తీసుకోవచ్చని భావించి నక్సలైట్లు ఈ మందుపాతరను సిద్ధం చేశారు. అయితే వారి వ్యూహాలు, ఎత్తుగడలుతెలిసిన పోలీసులు దారి మార్చడంతో, వారికి బదులు పాతుని బంధువులే నక్సలైట్ల ఉచ్చులో పడిపోయారని తెలియవస్తున్న సంగతి మరింత హృదయవిదారకమైనది. నక్సలైట్లు సంచరిస్తున్న ప్రాంతాలలో ప్రజలు ఎటువంటి భయానక వాతావరణంలో, మృత్యు సామ్రాజ్యంలో, చావు నట్టింట్లో రోజులు వెళ్ళబుచ్చుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ప్రజలను ఇటువంటి నరక ప్రాయమైన పరిస్థితుల్లోకి నెట్టివేసిన పాపం అటు ప్రభుత్వానిదీ, అటు నక్సలైట్లదీను.

నక్సలైట్లు ఇలా రెచ్చిపోవడానికి 'ప్రజా బంధువుల' అవతరణే ప్రధాన కారణమని భావించవచ్చు. ఇద్దరు పోలీసుల ప్రాణాలను కాపాడడం కోసం రంగప్రవేశం చేసిన ఈ 'ప్రజాబంధువుల' ఇద్దరు డాఫర్‌గడ్ మండలాధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిని విడిపించడంకోసం కూడా నడుంకట్టి అర్ధరాత్రి గడ్డి కట్టి మరో అపహరణ మల్టాన్ని ప్రదర్శించి చూపిస్తారా? అదే జరిగితే ఈ మాతుకాల పరంపర ఇలా కొనసాగి మరింత అరాచకం ప్రబలుతుందనిపిస్తోంది.

ఇన్ని మాతుకాలు ఇలా జరిగిపోతూ ఉంటే హోంమంత్రి చేత ఒక ప్రకటన ఇప్పించి ఊరుకోవడం రాష్ట్ర ప్రభుత్వానికి తగనివని. అలాగని ఉన్నపళంగా నక్సలైట్ల సమస్యను పరిష్కరించి వారి హింసాకాండకు చరమగీతం పాడించడం అంత సులువైన వ్యవహారమూ కాదు. సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమౌతున్న మాట వాస్తవం. అయితే ఆ శక్తియుక్తులు అన్యులెవరికో ఉన్నాయని, వీరికది చేతకావడం లేదని భావించడం తప్పు. పంజాబ్‌లో పెద్దరిక్తాన్ని అదుపు చేయటం కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏవిధంగా అలవికావడం లేదో మన రాష్ట్రంలో నక్సలైట్లను దారికి రప్పించడం ఇక్కడి తెలుగుదేశం ప్రభుత్వానికి సైతం అదే విధంగా చేతకావడం లేదు. అక్కడ వారూ, ఇక్కడ వీరూ కూడా నిజ్జతారహితంగా వ్యవహరిస్తున్నారు. అందుచేత రాష్ట్రంలో నక్సలైట్లు సమస్యను తెలుగుదేశం ప్రభుత్వాన్ని కూలదోసే ఆయుధంగా వినియోగించుకోవాలనిగాని, అలా జరిగితే బాగుండుననిగాని ఎవరైనా అనుకోవడం క్షమించరాని అవచారం. అన్ని రాజకీయ పక్షాల వారు, అన్ని వర్గాల ప్రజలు కలసి రాష్ట్ర శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని సంఘటిత కృషితో పరిష్కరించవలసిన సమస్య ఇది. అటువంటి సంఘటిత కృషికి పూర్వరంగం సమకూర్చవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వం మీద ఉంది. అవసరమైతే అందుకు తగిన సహకారం అందించవలసిన గురుతర కర్తవ్యం కేంద్ర పాలకులది.

రాష్ట్ర నేత విశ్వామిత్ర వేషాన్ని కొద్ది రోజులు మూటగట్టి మూలపెట్టి అయినా ఈ సమస్య పరిష్కారం వల్ల దృష్టి సుస్థిరంచాలి.

పౌర హక్కుల సంఘం నాయకుడు శ్రీ కె. జి. కన్నాభిరాన్ సమయానికి కొన్ని మంచి సూచనలు చేశారు. వాటిలో పాటించదగిన అంశాలు కొన్నైనా ఉన్నాయి. నక్సలైట్లను రెచ్చగొడుతున్నది పోలీసుల ప్రవర్తనేనని అవగతమౌతున్నది. తమ కామ్రేడ్లను పోలీసులు కాల్చి చంపి దానిని ఎన్‌కౌంటర్‌గా చిత్రించే ధోరణి ప్రబలిపోయినందుకే తాము కిడ్నాప్‌లకు దిగామన్నది నక్సలైట్ల అభిప్రాయంగా రూఢి అవుతున్నది. తమ కామ్రేడ్లనేకమంది కనిపించకుండా పోవడానికి పోలీసుల బూటకపు ఎన్‌కౌంటర్‌లే కారణమని వారు నమ్ముతున్నారు. అటువంటి సంఘటనలపై నిష్పాక్షికమైన విచారణ జరిపించడం ధర్మం. శ్రీ కన్నాభిరాన్‌చేసిన ఈ సూచన పాటించదగినది. అలాగే గిరిజనుల భూముల అన్యాక్రాంతాన్ని అరికట్టడం, ఇంత వరకు జరిగిన వాటిని తొలగించడం, 1970 చట్టంలోని 1వ నిబంధనను పరిమార్చకుండా, సడలకుండా ఉంటామని పోలీ భద్రపడం, షెడ్యూల్డు ఏరియాల పునర్వ్యవస్థీకరణ ప్రయత్నాలు మానుకోవడమని నమ్మచెప్పడం- భూసంస్కరణల అమలును చిత్తశుద్ధితో చేపట్టడంవంటి సూచనలు ఎన్నిందే పాంగా ఆచరించదగినవి. నక్సలైట్ల సమస్య ఉత్పన్నమై ఉధృతం కావడానికి దారి తీసిన సామాజిక, ఆర్థిక 'శాంతి భద్రతల' పరిస్థితులను క్షుణ్ణంగా, కూలంకషంగా పరిశీలించి తగు సూచనలను చేయడానికి జాతీయ స్థాయి నిపుణులతో, న్యాయ విజ్ఞులతో, ప్రగతిశీలురతో కూడిన ఒక ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేయడం అవసరం. అదే సమయంలో నక్సలైట్ల నాయకులతో సాన్నిహిత్య, సంబంధాలున్నవారి సహకారంతో నక్సలైట్లతో చర్చలు జరపడానికీ, ఆ చర్చలు అటో ఇటో తేలేవరకైనా అటు నక్సలైట్లు, ఇటు పోలీసులు 'పరస్పర హరణం, అపహరణం' మానుకొని 'యుద్ధ'విరమణ ప్రకటించేటట్టు ఆ వైపుగా గట్టి కృషి ఆరంభం కావడం తక్షణ అవసరం.

కిడ్నాప్, కౌంటర్ కిడ్నాప్!

నక్సలైట్లు హస్సాబాద్‌లో కిడ్నాప్ చేసిన ఇరువురు కానిస్టేబుళ్ల కథ సుఖాంతం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం హాయిగా ఊపిరి పీల్చుకుంది రాష్ట్ర ప్రభుత్వం కంటే ఎక్కువగా తెలుగుదేశం దాని మిత్ర పక్షాల నాయకులు హమ్మయ్య ! గండం గడిచింది అనుకున్నారు కాంగ్రెస్ (ఐ)పై కలిసికట్టుగా చేస్తున్న ఆందోళన పరిపక్వ దశకు చేరుకుంటున్న సందర్భంలో పోలీసుల కిడ్నాప్ ఉదంతం వారికి అశనిపాతంగా తగిలింది

అయితే కానిస్టేబుళ్ల విడుదల కీర్తి, ఇటు ప్రభుత్వానికిగాని, అటు అధికార పార్టీకి కాని దాని మిత్ర పక్షాల నాయకులకు గాని దక్కదు పోలీసులు చేశారో, లేక వారి హితులు చేశారో తెలియదు కాని, పౌర హక్కుల సంఘం నాయకుడు డాక్టర్ బాలగోపాల్‌ను ఎత్తుకుపోయిన "ప్రజా బంధు"కే ఈ కీర్తి దక్కుతుంది నక్సలైట్ల కోర్కెలను అంగీకరించడం పూర్తిగా విఫలమై ఎటువంటి పనిచేయకుండా పోలీసులు వదలాలని ప్రభుత్వం నక్సలైట్లకు విజ్ఞప్తి చేసింది ప్రభుత్వ ప్రకటన తర్వాత పోలీసుల ప్రాణాలు గాలిలో కలిసిపోయినట్లేనని అందరూ భావించారు అయితే ప్రజాబంధు పేరిట అద్భుత ప్రత్యామ్నాయ కిడ్నాపింగ్ పథకం రూపొందుతున్నదని ఎవరూ ఊహించలేదు డాక్టర్ బాలగోపాల్‌ను ప్రజాబంధు అపహరించిన తర్వాత ఈ ఉదంతం మరింత ఆసక్తిని రేకెత్తించింది దేశ వ్యాప్తంగా ప్రచారం పొందింది ఇది పోలీసులు చేసిన పనే అని పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు శ్రీ కన్నాభిరాన్ ఆరోపించారు ఇరువురు పోలీసులను విడుదల చేస్తే బాలగోపాల్‌ను కూడా విడుదల చేస్తామని లంకె పెట్టడంతో అపహరణలో పోలీసుల హస్తం వుందని నమ్మడానికి అస్కారం ఏర్పడింది ఈ సంఘటన తర్వాత చిక్కుముడి విడిపోగలదనిపించింది అనుకొన్నట్లుగానే నక్సలైట్లు పోలీసులను విడిచిపెట్టారు ఇక డాక్టర్ బాలగోపాల్ విడుదలకు కూడా అవకాశం ఏర్పడింది ఆయన విడుదలయితేగాని అసలు రహస్యం తెలియదు

ఏది ఏమైతేనేమి ఈ అపహరణ ఉదంతాలు ప్రభుత్వం ప్రతిష్ఠను మరొకసారి రచ్చకీడ్చాయి నక్సలైట్ల 'కోర్కెలకు యీసారి లొంగిపోలేదని ప్రభుత్వం తెచ్చుకున్న పేరు కంటే నక్సలైట్లు వ్యూహరీత్యా సాధించిన విజయం ప్రభావమే ఎక్కువగా కనిపిస్తున్నది ముఖ్యమంత్రి ఇస్తున్న గడువును పురస్కరించుకొని వుంకాను పుంఖాలుగా నక్సలైట్లు లొంగిపోతున్నారని ఇటీవల ప్రభుత్వం తరవున విరివిగా ప్రకటనలు వెలువడుతున్నాయి అయితే ఈ లొంగుబాట్లలో నిజం లేదని,తమలో నైతిక స్థైర్యం సడలి పోలేదని ఈ కిడ్నాపింగ్ ద్వారా తెలియజెప్పడం వారి ఉద్దేశం కావచ్చు పైపెచ్చు నక్సలైట్లను ఎదుర్కోలేని రాష్ట్ర ప్రభుత్వం బలహీనతను మరోసారి ప్రస్తుటం చేయడంకోసం కూడా వారు ఈ పనికు పాల్పడ్డారని ఊహిస్తున్నారు అయితే ఒక్కటి మాత్రం నిజం రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీసులకు మధ్య అగాధాన్ని సృష్టించేందుకు ఈ సంఘటన దోహదం చేసింది గుర్తెడులో ఐ ఎ ఎస్ అధికారులను ఎత్తుకునిపోతే ఆ తరవాత వరుసగాతెలుగుదేశం మండలాధ్యక్షులను ఎత్తుకునిపోతే నక్సలైట్లు కోర్కెలకు కిక్కురుమని తల వంచిన ప్రభుత్వం పోలీసులను ఎత్తుకునిపోతే మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వూరుకుందనే విమర్శలు రావడానికి అస్కారం ఏర్పడింది పోలీసు అధికారుల సంఘం ఇదే అంశంపై ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించింది కూడా పి సి సి ప్రధాన కార్యదర్శి శ్రీ పి హనుమంతరావు కూడా ప్రభుత్వాన్ని ఇదే దోరణిలో విమర్శిస్తూ ప్రకటనలు జారీ చేశారు

కాని వాస్తవానికి ప్రభుత్వం కూడా నక్సలైట్లు పెట్టిన డిమాండ్లు నెరవేర్చే విషయంలో గొప్ప అయోమయ పరిస్థితిలో పడిపోయింది ముందుకు పోతే నుయ్యి వెనుకకు పోతే గొయ్యి అన్నట్లుగా తయారయింది స్మారక స్తూపాల విషయంలో ప్రధాని రాజీవ్‌గాంధీ చేసిన విమర్శలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమై తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టినందువల్ల నక్సలైట్ల కోర్కెల విషయంలో ఈ సారి దృఢ వైఖరిని అవలంబించారు అయితే నక్సలైట్ల కోర్కెలు కూడా ఈ పర్యాయం జటిలంగానే ఉన్నాయి వాటిని

పలస్సేన సాగరతీరం

పరిశీలిస్తే నెరవేర్చుకోవడానికి కాదు ప్రభుత్వాన్ని ఏడ్పించడానికా అన్నట్లుగా ఉన్నాయి అందుకే కాబోలు జనతాదళ్ నాయకుడు శ్రీ పి బాబుల్ రెడ్డి ముఖ్యమంత్రి శ్రీ రామారావు, ఈ కిడ్నాపింగ్ వెనుక కాంగ్రెస్(ఐ) హస్తముందని వ్యాఖ్యానించారు అయితే పి సి సి (ఐ) ఉపాధ్యక్షుడు శ్రీ కె. రోశయ్య దీనిని తిప్పి కొడుతూ నక్సలైట్లను దేశభక్తులని వారితో ఓట్లు వేయించుకున్నది శ్రీ రామారావేనని వారితో ఆయన కుమ్మక్కయిన ఫలితంగానే ఈ అపహరణలు జరుగుతున్నాయని ఆరోపించారు

ఈ ఉదంతం సుఖాంతం కావడంతో శ్రీ రామారావు కష్టాలు తొలగిపోలేదు నక్సలైట్లు ఇంతటితో వదిలిపెడతారనే గ్యారంటీ లేదు ఎన్నికలు సమీపిస్తున్నందువల్ల మరిన్ని కొత్త సంధాలు అవలంబించి వారు శ్రీ రామారావు చుట్టూ చక్ర బంధాన్ని ఏర్పరచేందుకు అవకాశం ఉంది కేంద్రం జోక్యం చేసుకునేలా శాంతి భద్రతల సమస్యలు సృష్టించి శ్రీ రామారావు ప్రభుత్వాన్ని కూలదోయాలనేది, నక్సలైట్ల వ్యూహమని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

అయితే శ్రీ రామారావు ప్రస్తుతం ఎదుర్కొంటున్న పరిస్థితికి పూర్తిగా నక్సలైట్లను, కేంద్రాన్ని, నిందించి లాభం లేదు ఇందుకు బాధ్యత కొంత ఆయనపై కూడా ఉంది నక్సలైట్ల సమస్యపై వ్యవహరించడంలో ప్రభుత్వానికి ఒక స్పష్టమైన అవగాహన ఉన్నట్లు బోధపడటంలేదు అటు శాంతి భద్రతల సమస్యగానీ, ఇటు సాంఘిక ఆర్థిక సమస్యగా గాని, ముఖ్యమంత్రి దీనిని పరిగణించడంలేదు. సాంఘిక ఆర్థిక సమస్యగా పరిగణించి భూసంస్కరణల, నిరుద్యోగ యువకులకు, ఉపాధి, గిరిజనుల భూమి తగాదాల పరిష్కారం, వంటి వాటికి చర్యలు తీసుకొని వుంటే సమస్యాపరిష్కారానికి కొంతైనా దోహదం జరిగి ఉండేది అది సాధ్యం కాదనుకొంటే కనీసం శాంతి భద్రతల సమస్యగానైనా పరిగణించి ఉంటే నక్సలైట్లతో పోరాటానికైనా ప్రభుత్వం సిద్ధం కావలసింది ఈ రెండూ చేయకుండా నక్సలైట్లకు లొంగిపొమ్మని పదే పదే గడువు ఇస్తూ అలా లొంగిపోయినవారికి, నగదు ఇవ్వడం, భూమి కేటాయించడం వంటి సౌకర్యాలను కల్పిస్తున్నది ఈ చర్యలవల్ల ఆశించిన ఫలితాలు రాబడంలేదని స్పష్టమవుతున్నప్పటికి నక్సలైట్లతో పోరాటానికి ప్రభుత్వం స్థిర నిర్ధయానికి రాలేకపోవడంతో, సమస్యను పరిష్కరించేందుకు చిత్తశుద్ధి ఉందా లేదా అని అనుమానించడానికి అస్కారం ఏర్పడింది

అయితే నక్సలైట్లతో పోరాటానికి ముఖ్యమంత్రి ఇప్పట్లో సిద్ధంగా లేరని మాత్రం యదార్థం అందుకే ఆయన నక్సలైట్లు లొంగిపోవడానికి ఒక్కో తడవకు నెల రోజుల చొప్పున మూడుసార్లు గడువు ఇచ్చారు పార్లమెంటుకు, అసెంబ్లీకి ఎన్నికలు సమీపిస్తున్నందువల్ల కాంగ్రెస్‌తో పోరాటం సలిపి ఎన్నికల్లో విజయాన్ని సాధించే వ్యూహంపైనే ఆయన ఎక్కువగా దృష్టి కేంద్రీకరిస్తున్నారు అంతవరకు నక్సలైట్ల సమస్యవంటి ముఖ్యమైన సమస్యల పరిష్కారం జోలికి వెళ్లకుండా ఎన్నికల తర్వాత దృష్టిని కేంద్రీకరించాలనేది ఆయన భావన అని పరిశీలకులు అనుకుంటున్నారు 'విశ్వామిత్ర' చిత్రం నిర్మాణంలో సమగ్రం కావడంవల్లనే నక్సలైట్ల సమస్యను పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు కావచ్చును విశ్వామిత్ర నిర్మాణం కూడా ఆయన ఎన్నికల వ్యూహంలో ఒక భాగమని అందరికీ తెలిసిందే

రాష్ట్రంలో నక్సలైట్ల సమస్యవల్ల తలెత్తుతున్న శాంతిభద్రతల పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం జాగ్రత్తగా గమనిస్తున్నది దీనికితోడు పులిమీద పుట్రలాగా 'భారత్ బంద్' నాడు రాష్ట్రంలో జరిపిన దౌర్జన్య సంఘటనలను కూడా, కేంద్రం శీఘ్రంగా పరిగణిస్తున్నదనటానికి, కేంద్ర హోంశాఖ కార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వాన్ని సంజాయిషీ అడగటం స్పష్టమైన నిదర్శనం

కేంద్రం పంపిన సంజాయిషీ పత్రానికి ముఖ్యమంత్రి శ్రీ రామారావు తీవ్ర నిరసన ప్రకటిస్తూ ఈ విధంగా చేయడం రాష్ట్ర వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమేనని అన్నారు సంజాయిషీ పత్రంపై జరిగే రాద్ధాంతం ముదిరి తెలుగుదేశం, కాంగ్రెస్ (ఐ) ల మధ్య మరొక సమరానికి దారితీసినా ఆశ్చర్యం లేదు

-కె. వేణుగోపాల్,
హైదరాబాద్.

దేశంలో ప్రవేశించిన విషపూరిత గోధుమలు!

అమెరికా నుంచి భారతదేశం- ఈ మధ్యనే రెండు మిలియన్ టన్నుల గోధుమలను దిగుమతి చేసుకున్నది అయితే ఆ గోధుమలు పుచ్చిపోయి, వంగన్‌పోకి వున్నాయి వాటిని విత్తనాలుగా వాటితో పంటకు తెగుళ్ళు వ్యాపించే ప్రమాదమున్నది వాటిని తింటే ప్రాణాలే పోయే ప్రమాదం వున్నది ఈ గోధుమలు కొద్ది రోజులక్రితం బొంబాయి లోని ఓడరేవుకు వచ్చి భారత ఆహారసంస్థ గోదాములకు చేరిపోయాయి ఎగుమతి దిగుమతులు జరిపేటప్పుడు దాని వాస్తవత, ఆరోగ్య ప్రమాణాలను అధికారులు నిర్ధారించాలి. అయితే ఆ నిర్ధారణ అమెరికాలోనూ జరగలేదు భారతదేశంలోనూ జరగలేదు. ఇటువంటి నిర్ధారణ పత్రం ఎగుమతి చేసిన దేశంనుంచి అందకపోతే, ఓడలనుంచి సరుకును సవాజంగా ఎవరూ దిగుమతి చేసుకోరు అయితే విచిత్రంగా ఈ గోధుమలను భారతదేశం దిగుమతి చేసుకుని తన గోదాములలోకి తరలించింది.

భారతదేశ ఎగుమతి దిగుమతి నిబంధనల ప్రకారం పాడయి పోయిన ధాన్యం [illegible] అయితే, వాటిని బొంబాయి [illegible] లోనే తగల బెట్టేయాలి కానీ, కేంద్ర ఆహార, పౌర సరఫరాల మంత్రిత్వశాఖ ఆ పాడయిపోయిన గోధుమలను తన గోదాములకు తరలించింది పైగా రొట్టె, బిస్కట్ తయారీలలో ఉపయోగించడం కోసం వాటిని పిండిచేయించే ప్రయత్నాలూ ప్రారంభించారు

అమెరికా నుంచి దిగుమతి అయిన ఈ గోధుమలను ఉపయోగిస్తే గర్భస్రావాలు జరుగుతాయని, మాత్ర సంబంధ వ్యాధులు సంక్రమిస్తాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ గోధుమలను విత్తనాలుగా వాడితే గోధుమ పంటకు తెగుళ్ళుసోకి దిగుబడులు విపరీతంగా పడిపోయే ప్రమాదమున్నది భారతదేశంలో కొంతకాలంగా పిడపీడలకు, వంగన్‌వ్యాధికి గురికాని పంట ఏదయినా వున్నదంటే అది గోధుమపంట మాత్రమే అయితే ఇప్పుడు తాజాగా దిగుమతి అయిన గోధుమలను విత్తనాలుగా వాడితే ఆ ఒక్కటి కూడా పిడపీడలకు గురై పంట మంటగలిసే అవకాశమున్నది కొన్నాళ్ళక్రితం దిగుమతి అయిన ఇటువంటి గోధుమలను మాసిన సోవియట్ యూనియన్ ఇటువంటి వ్యాధి సోకిన గోధుమలను దిగుమతి చేసుకుని తమపంటలను నాశనం చేసుకోబోము- అని స్పష్టంగా ప్రకటించింది

పాడయి పోయిన, వ్యాధిసోకిన గోధుమలు దిగుమతి అయ్యాయన్న విషయం భారత ఆహార పౌర సరఫరాల మంత్రిత్వశాఖకు తెలిసినప్పటికీ ఎటువంటి విచారణకూ ఆదేశించలేదు అమెరికాకు చెందిన గోధుమ సంపత్తీసంస్థలను గానీ, ఎగుమతి చేసిన ఓడ కంపెనీలనుగానీ నిషేధ జాబితాలో చేర్చనూ లేదు బహుశా ఈ దిగుమతుల వెనుక ఆహార పౌరసరఫరాల మంత్రిత్వశాఖకు ముడుపులు ముట్టి వుంటాయనే అనుమానం కూడా వున్నది ఈ గోధుమల కోసం భారత ప్రభుత్వం ఇప్పటికే డబ్బు చెల్లించింది ఈ పుచ్చిపోయిన గోధుమలకోసమే దిగుమతి ఖర్చుగా 80 57 మిలియన్ డాలర్లు చెల్లించారు

-వావేల్

చెడు అనవద్దు చెడు కనవద్దు చెడు వినవద్దు

ఆహా! ఎంత గొప్ప సందేశం! మహాత్ముడు యిచ్చాడు - ప్రచారం జరిగిపోయింది ఖాదీ మరియు గ్రామీణాభివృద్ధి సంస్థవారు 3 కోతి బొమ్మలు తయారు చేసేశారు ఒకటి నోరు, రెండవది కళ్లు, మూడవది చెవులూ మూసుకొని దర్శనం యిస్తాయి ఆ సెట్ వేసెంటయిందో లేదో కాని కొండపల్లి కొయ్యలో నుంచీ మొదలై మైసూరు మంచిగంధం చెక్క వరకూ ముచ్చటగా మూడూ రూపాలు దిద్దుకున్నాయి - యింకా అనేక ధాతువుల్లోంచీ పుట్టుకొస్తున్నాయి కూడా గొప్ప కళాప్రియుల ఇళ్లల్లో వుండవలసిన యీ సెట్టు ఫోటా బడా పారిశ్రామిక వేత్తలు మొదలు రాజకీయ నాయకుల వరకూ ఆ ఆ యిళ్లల్లో ధగధగ మెరుస్తూ దర్శనం చేసుకోవలుంటుంది అయితే 'చెడు' అంటే ఏమిటో నిర్వచనం ఉన్నకుండానూ, ఫలానా విషయం ఎందుకు చెడో వివరించకుండానే యీ కోతుల సెట్ రూపకల్పనకి, మూల ప్రేరణ కీ కారకుడయాడు జాతిపిత మనిషిలోని యీ మూడు ధ్యాలూ మూసేస్తే యిక మనసులోకి చెడు చొరదని, మనసులోకి చెడు చొరనప్పుడు చెడు ఆచరణ ప్రశ్నే వుండదనీ మహాత్ముని వుద్దేశం కావచ్చు

కాని, సింపుల్ సైకలాజికల్ విషయమేమటంటే - యీ మూడు పనులూ చెయ్యకుండా వుండాలంటే ముందుగా 'చెడు' అంటే ఏమిటో తెలుసు కోవాలిగదా? 'చెడు' అంటే ఏమిటో తెలుసుకున్నవాడు చెడు అనకపోవడం (కొన్ని సందర్భాల్లో మాత్రమే) సాధ్యమైతే కావచ్చునేమో - కాని కనకపోవడం, వినకపోవడం విషయాల్లో మాత్రం నూటికి నూరు పాళ్లూ అసాధ్యమే అవుతుంది

ఎదురింట్లో వున్న మాంసాహారి బోడిని కొస్తూవుంటే కళ్లు మూసేసుకోవాలా? పక్కింట్లో మేకని కోస్తూ వుంటే దాని అరుపులు వినిపించకుండా చెవులు మూసుకోవాలా? ప్రాణాలతో నిండివున్న కూరగాయలూ, పళ్లూ కళ్లు మూసుకొని తరుక్కోగలం - కాని నోరు మూసుకొని ఎలా తినటం? అవు దూడ తాగవలసిన పాలు మనం తాగడం మంచా? చెడా? చెడు అయితే కళ్లూ, చెవులూ రెండూ మూసుకొని పీతుక్కోవాలా? - దూడ గింజలాట కన్పించకుండా కళ్లూ, దాని ఆర్త అంబారావం వినిపించకుండా చెవులునూ? అప్పటికే అలవాటైన ఆ 'చెడు' దృశ్యం మనసులో కదులుతూనే వుంటుంది కాబట్టి అలాటి కార్యం వదిలి అసలు మనసు స్ఫురణలోకే రాకుండా ముందుగానే కళ్లకి గంతలూ, చెవుల్లో దూదిపింజలూ బిగించుకొని మేకపోలో, గొర్రెపాలో పీతుక్కోవచ్చా?

ఒక చిన్న కుర్రాణ్ణి కొందరు దుండగులు చితక్కొట్టడం కళ్లబడితే కళ్లు మూసుకోవలసిందేనా? ఎదురింట్లో దొంగతనం కారణంగానూ, పక్కింట్లో మానభంగం కారణంగానూ, ఆర్తనాదాలతో కూడిన దృశ్యాలు కనిపించకుండా కళ్లూ, వినిపించకుండా చెవులూ మూసేసుకోవలసిందేనా?

పై చెప్పిన సందర్భాల్లోంచి కాకపోతే కళ్లూ - చెవులూ మూసు కోవలసిన సందర్భాలు మరేముంటాయి?

ముందుగా 'మంచి' అంటే ఏమిటో తెలుసుకొన్నవాడు మంచి కానిదేదో తెలిసే తీరుతుంది హేతుబద్ధమైన విద్య ద్వారా 'మంచి' అనటమేకాక మంచి నడవడికీ కూడా పిల్లవాడుగా వున్న దశనుంచే ప్రోద్బలం చేకూర్చవచ్చు

ఒకరు 'చెడు' అంటున్నప్పుడు చెవులు మూసుకోడం, ఫలానాది 'చెడు' అని కళ్లు మూసుకోవడం అకర్మణ్యత్వానికీ, జడత్వానికీ, పలాయనతత్వానికీ, సాంఘిక బాధ్యత నిర్వర్తించకపోవటానికీ, పిరికితనానికీ. చిహ్నం ఆ

ఆ సందర్భాల్లో నోరు తెరిచి, అవసరమైతే ప్రతిఘటన జరిపి మనం ఆపాలి ఆ చెడును లేకుంటే ఆ ప్రతిపాదించిన సిద్ధాంతం ప్రకారం పరాయి స్త్రీ సీతను రావణ్ణాడు ఎత్తుకుపోతున్నప్పుడు జటాయువు ప్రతిఘటించకుండా కళ్లూ, చెవులూ, నోరూ మూసుకొని వుండవలసింది. అలాగే శ్రీరాముడూ యీ 'చెడు' వార్త వినగానే చెవులు మూసుకొని "ఇక్ష్వాకా! కందిమూలాలూ, అడివి పళ్లూ పట్రా తిందాం!" అని వుండవలసింది

మహాత్ముని స్లోగన్‌లో 'చెడు చెయ్యకు' అని లేదు - కనుక చెడు చేసేవాళ్లని ప్రతిఘటించవలసిన అవసరం కూడా కనిపించదు - అంటే సామాజిక జీవితంలో దోపిడీతత్వం కొనసాగుతూ వుండటాన్ని ప్రతిఘటించకపోవటానికే కాక దాన్ని కొనసాగించుకోడానికే ప్రోత్సాహం కూడా యిస్తుంది యీ స్లోగన్ - మనం చెయ్యవలసిందల్లా ఆ దోపిడీ వైపు 'చూడకపోవడం', దోపిడీదార్ల అసహ్య పనులాన్ని 'వినకపోవడం', వాళ్లను, వాళ్లు చేసే దుష్కృత్యాలకు వాళ్లనేమీ 'అనకపోవటం'మాత్రమే !

కనుక హేతుమంతులైన (?) కళాప్రియులు నోరూ, కళ్లూ, చెవులూ తెరిచివున్న కోతి బొమ్మల సెట్‌లు తయారుచేస్తే జనం తమ తమ స్తోమతనుబట్టి కొనుక్కోవచ్చు అయితే అలాటి బొమ్మలు ఎలాగూ మార్కెట్‌లోనేకాక, సంఘంలో కూడా అనేకం వున్నాయి కాబట్టి యీ రకమైన కళాఖండాల వ్యాపారం దెబ్బతినొచ్చు

- డి.వి. రామకృష్ణరావు

బంద్ దృశ్యాలు-ఇక చాలు!

భారత్ బంద్‌ను భగ్నం చేయాలని ఎన్నో రోజులముందునుండి (కేంద్ర) ప్రభుత్వం భారీ ఎత్తున మొదలెట్టిన ప్రచార యంత్రాంగమూ, జారీ చేసిన ఉత్తర్వులూ అన్నీ ఏనుగు-చెలక్కాయ సామెతగా తుస్సుమన్నవి. రేడియో, టీవీ. వార్తల్ని ఎడ్యుకేటెడ్ పీపులు రివర్స్‌లో రిసీవ్ చేసుకోడం ఎప్పుడో ప్రారంభించారు!

ఉద్యోగుల పేర్లు వోజరు పట్టీలో వుంటేచాలు వర్కు జరకపోయినా పరవాలేదు అనుకొని తృప్తి పడడం...వ్యాధి ముదిరిన కాంగ్రెస్‌కు ఇక ఏ చికిత్సా పనిచేయదన్నదానికే సూచన!

ఇక బంద్‌నాడు విజయవాడలో కనిపించినకొన్ని దృశ్యాలు, మరికొన్ని వినవచ్చిన కామెంట్సు-

స్థలం- బకింగాంపేట పోస్టాఫీస్.

ఉద్యోగులను, ఉద్యోగినులను క్రితం రాత్రే తెచ్చి ఆఫీసులో పెట్టేశారు. పత్రికల్లో ప్రకటించిన సౌకర్యాలు ఏవీలేక రాత్రంతా వాళ్ళు నిద్రలేమితో బాధపడ్డారు.

ఉదయాన్నే వాళ్ళను ఉద్యమకారులు దుబ్బుదుబ్బుట్టారు. సంతకాలు చేసిన కాగితాలను లాగేసుకున్నారు. బయటకు వెళ్తేగాని వీల్లేదని పట్టుబట్టారు. వచ్చిన వాళ్ళు వంతం నెగ్గింది. అందరినీ బయటకు నడిపించారు!

'టాప్ ఇన్ టౌన్' వారుందిన టీస్టాల్‌కు వాయ్‌కిపచ్చి ఉద్యోగ జనం అమితంగా విరాకు పడ్డారు-

"ఇంతోటి నిర్వాకానికి రాత్రంతా తిప్పలు పెట్టారు"

"ఇంతాచేస్తే మూసివేసుకోవాల్సి వచ్చింది. డిక్షాలు లేవు, ఆటోలు లేవు. టౌన్‌లో

తిరువూరులో రు.1లక్ష దోపిడీ

తిరువూరు, సెప్టెంబర్ 2 (నవవార్త): ప్రముఖ వ్యాపారస్తుడు నంకాయల్లయ్య కుమార్డు శ్రీ నంకా జగన్‌మోహన్‌రావు ఇంట్లో గత నెల 31వతేది రాత్రి 3గంటల సమయంలో 4గురు గుర్తు తెలియని వ్యక్తులు కిటికీ చువ్వలు వంచి ఇంటిలోనికి ప్రవేశించి లక్షరూపాయల విలువ చేసే వెండి, బంగారు ఆభరణాలుగల బ్యాగ్ చేతబుచ్చుకొనిపోయారు. వస్తువులు దొంగిలించి తిరిగి వెళ్తున్న సమయంలో పని మనిషి ఏదో అలికిడి విని ఎవరని ప్రశ్నించగా నేనేనని అన్నాడని అనుమానం వచ్చి ఇంటి యజమానిని లేవగా వారు వేరే గుమ్మం ద్వారా పరారయ్యారని తెలిపారు. తరువాత చూడగా సూట్‌కేస్‌లో కాగితాలు బయట పారవేశారని, ఆభరణాలుగల దొంగిలించిని సంచిన నైపాస్ రోడ్డు ప్రాంతంలో వదిలి వెళ్ళారని తెలిసింది ప్రజలు తండోపతండాలుగా వచ్చి వెళుతున్నారు. ప్రజలు ఈమధ్య విపరీతంగా జరుగుచున్న దొంగతనాలవల్ల భయపడుతున్నారు.

నూజివీడు డి.ఎస్.పి. శ్రీ కె. లక్ష్మీరెడ్డి మైలవరం సర్కిల్ శ్రీ ఎం. హనుమంతరావు వచ్చి ప్రదేశాన్ని పరిశీలించారు. డి.ఎస్.పి. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

VISAKHAPATNAM PORT TRUST
VISAKHAPATNAM

ENGINEERING DEPARTMENT
No. EE(M)II/I/128/1045 Dt. 22.8.1989

టెండరు నోటీసు

"ఓపెచ్ సి యొక్క పుత్తర దిశనుంచి లోకోషెడ్ లెవల్ క్రాసింగ్ వరకు డ్రెయినేజి పనుల కల్పనకు" అనుభవం గల కంట్రాక్టర్ల నుండినిర్లీతపారంలో సీల్డు టెండర్లు మ. 2.00 గం.వరకు కొరబడుచున్నవి.

1. అంచనా విలువ : రు. 123152/-
2. ధరావతు డిపాజిటు : రు. 3100/-
3. టెండరు పేపర్లకు దరకాస్తులు చేరవలసిన ఆఖరు తేది : 15-9-1989
4. టెండరు పేపర్లు జారీకి ఆఖరు తేది : 20-9-1989
5. టెండర్లు తెరుచు తేది : 25-9-1989 సా. 2.05 వి.తర్వాత
6. అర్హత : పోర్టు ట్రస్టులో క్లాసుI/క్లాసుII కంట్రాక్టర్లుగా నమోదై వున్న వారు మరియు పైతరహా పనుల నిర్వహణ/నిర్మాణంలో అనుభవం గలవారు.
7. టెండరు పేపర్ల వెల : రు 75/-
8. పోస్టులో టెండరు పేపర్ల వెల : రు. 75/-+రు. 10/-
9. Mode of payment : Remittace to FA& C.AO/ VPT. (Allocation 385) Either by cash or D.D.(Cheque and P.O cannot be accepted.)

ఒరిజినల్ క్యాష్ రసీదు/డిమాండు డ్రాఫ్టును టెండరు ఫారం కొరకు దాఖలు పర్చవలెను.

టెండరుతోపాటు ఇటీవలి ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్‌ను సాల్వెన్సీ సర్టిఫికేట్‌ను, పై తరహా పనులలో పూర్వానుభవం తెలిపే సర్టిఫికేట్లను దరకాస్తుతోపాటు పరిశీలన కొరకు దాఖలు చేయవలెను.

ధరావతు నిమిత్తం క్యాష్ రసీదు/డి.డి.ని విడిగా ఒక కవరులో వుంచి దానిని టెండరు పేపర్లకు జతపర్చి, సీల్డు కవరులో దాఖలు చేయవలెను.

చీఫ్ ఇంజనీర్ వారి నిర్ణయం ప్రకారం టెండరు పేపర్లు జారీ చేయబడును

చీఫ్ ఇంజనీర్,
విశాఖపట్నం పోర్టు ట్రస్టు.

NEHRU CENTENARY 1988–89

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకటన

1923వ సం.వు 38వ చట్టము వలన సవరింపబడిన 1894 సం.వు భూఅధిగ్రహణ చట్టము 6 సెక్షను క్రింద రూఢి ప్రకటన.

ప్రజా ప్రయోజనమునకై రక్షణశాఖ ఓ.పి.ఎ.ఎస్. స్టేషన్ నిమిత్తము సుమారు ఎ.14-43 సెంట్లుగల ఈ దిగువ మదపరించిన షెడ్యూలు దాఖలా భూములు కావలసియున్నవని 1923వ సంవత్సరపు 38 చట్టము వలన సవరింపబడిన 1894 సం.వు భూ అధిగ్రహణ చట్టము 6వ సెక్షను క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యిందు మూలముగా రూఢిగా ప్రకటించడమైనది.

సదరు చట్టము యొక్క 3వ మరియు 7వ సెక్షనుల క్రింద ప్రత్యేక తహశీల్దారు, భూఅధిగ్రహణ రక్షణ శాఖ, విశాఖపట్నం వారి సదరు చట్టము క్రింద కలక్టరు వారు విధులను నిర్వర్తించుటకు నియమించడమైనది మరియు భూములను భూఅధిగ్రహణ చేయుటకు ఆదేశించడమైనది.

సదరు చట్టము నమూనా పటమును కార్యాలయపు పనివేళలయందు ఎప్పుడైనను పరిశీలన నిమిత్తం ప్రత్యేక తహశీల్దారు, భూ అధిగ్రహణ, రక్షణ శాఖ, విశాఖపట్నం వారి కార్యాలయములో నుంచడమైనది.

షెడ్యూలు

జిల్లా:విశాఖపట్నం మండలం:విశాఖపట్నం
గ్రామము:దొండపర్తి శివారు,తాటిచెట్లపాలెం

స. నెం	భూమియొక్క వర్గీకరణ		హక్కుదారులేక అనుభవదారునిపేరు	విస్తీర్ణం ఎ సెంట్లు	కట్టడముల వివరములు
6/1ఎ1	సర్కారు మెట్టు	1	పూసర్ల తమ్మన్న	14 43	నాలుగు పెంకుటిళ్లు, ఐదు ఆస్బెస్టాస్ రేకులషెడ్లు ఒక చిన్న ఆస్బెస్టాస్ గది ఒక మరుగుదొడ్డి రక్షణశాఖకు చెందినవి మామిడి,తాడి వగైరాచెట్లు
		2	పూసర్ల నరశింహంశెట్టి		
		3	పూసర్ల శ్రీరామమూర్తి		
		4	పూసర్ల అచ్యుతరావు		
		5	మంచుకొండ సీతారామస్వామి తండ్రి కోదండరామయ్య		
		6.	మంచుకొండ గోపాలం తండ్రి వెంకటసీతయ్య		
		7	బి.ఎస్.కె శాస్త్రి-బొంబాయి		
		8	బి.ఎల్.సి శాస్త్రి-మద్రాసు		
		9	బి.ఎల్.కె శాస్త్రి-శ్రీకాకుళం		
		10	బి సూర్యనారాయణశాస్త్రి శ్రీకాకుళం		
		11	బి.ఎస్.జి.కె శాస్త్రి		
		12	బి సత్యవతి		
		13	బి.ఎస్.వి శాస్త్రి		
		14	బి.ఎస్. శాస్త్రి		
		15	బి శ్రీరామశాస్త్రి		
			మొత్తం	14-43	

(సం.) బి. రామారావు,
ప్రభుత్వ అదనపు కార్యదర్శి

TSRO No.3-200/VSP/Advt-I/C1/88/dt 29-8-1989
Ref:LrNo 7333/89,G9,dt.10-8-89,Collector, Visakhapatnam

హెలికాప్టర్ ద్వారా విత్తనాలు

తిరుపతి,సెప్టెంబరు 2 (నవవార్త): హెలికాప్టర్ ద్వారా విత్తనాలు చల్లే కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డా. పి. నుబ్బయ్య ప్రారంభోత్సవం కావించారు. రాష్ట్ర అటవీశాఖ వారు 89-90 సం.నకు గాను రాష్ట్రంలో 8 వేల హెక్టార్లలో , హెలికాప్టర్ల ద్వారా విత్తనాలు చల్లడానికి నిర్ణయించి మహబూబ్‌నగర్ జిల్లాలో 2 వేల హెక్టార్లు, కర్నూలు జిల్లాలో 2 వేల హెక్టార్లలో యింతవరకు చల్లడం జరిగిందని, రెండు రోజుల్లో చిత్తూరు జిల్లాలోని నాగపట్ల, భీమవరం లోయ ప్రాంతాల్లోని 2 వేల హెక్టార్లలో విత్తనాలు చల్లడం జరుగుతుందని, అనంతపూర్ సర్కిల్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్టు శ్రీ యన్. రామకృష్ణారావు తెలిపారు. ఈ జిల్లాకు ఇందుకు గాను ప్రభుత్వం రు. 4 లక్షలు మంజూరు చేసిందని చెప్పారు. 20 టన్నుల విత్తనాల్ని చల్లడం జరుగుతుందని ఆయన తెలిపారు. వచ్చే ఏడాది రెండవ దశలో రాష్ట్రంలో రు. 5కోట్ల ఖర్చుతో 1 లక్ష హెక్టార్లలో ఈ విధంగా విత్తనాలు చల్లడానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపడం జరిగిందని చిత్తూరు, అనంతపూర్ జిల్లాలో 25 వేల హెక్టార్లలో విత్తనాలు చల్లబడతాయని ఆయన తెలిపారు.

చదువరుల పాట్లు

నాయుడుపేట, సెప్టెంబరు 2 (నవవార్త) : జిల్లా గ్రంథాలయ అధికారుల నిర్లక్ష్యం వల్ల నాయుడుపేటలోని గ్రంథాలయం గత కొన్ని సంవత్సరాలుగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేకపోతున్నది. 30 వేల జనాభా కలిగిన పట్టణంలో గ్రంథాలయం ఒక సందులో ఉండటం వలన అక్కడ గ్రంథాలయం ఉందని ఎవరికీ తెలియదు. అంతేగాక గ్రంథాలయం ఉన్నట్లు బోర్డు కూడా కానరాదు. ఈ గ్రంథాలయం ముందుభాగాన పంచాయితీ చెత్తకుండీ దుర్గంధాన్ని వెదజల్లుతూ, గ్రంథాలయంలో చదువరులకు ఇబ్బంది కలిగిస్తూ ఉంటున్నది. గ్రంథాలయం ఎప్పుడు రద్దీగా ఉన్నా, భవన వసతి సరిగా లేకపోవటంతో అక్కడికి చదువుకొనేందుకు వచ్చేవారు ఇబ్బంది పడుతుంటారు. ఈ గ్రంథాలయం వెనుకనే అదనపు భవనాలను నిర్మించేందుకు పది సంవత్సరాల క్రిందట పని ప్రారంభించినా ఇంతవరకు పూర్తి కాలేదు. ప్రస్తుతం గోడల వరకు కట్టిన భవనాలకు కప్పవేయాల్సి ఉంది. సంవత్సరం క్రిందట గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ నరశింహం ఇచ్చిన హామీ అమలుకాలేదు. తగిన వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

జాతీయ సమైక్యతే ఓరియంటెడ్ లక్ష్యం

ఉదయగిరి,సెప్టెంబరు 2 (నవవార్త): ఓరియంటెడ్ కోర్సుకు ఉపాధ్యాయుడు శ్రీ షేక్ ఖాదర్‌బాషా వెళ్లి వచ్చిన సందర్భంగా సభ జరిగింది. సభకు ప్రిన్సిపాల్ శ్రీకావ్యం పార్థసారధి అధ్యక్షత వహించారు. జాతీయ సమైక్యతే ఓరియంటెడ్ లక్ష్యమని శ్రీ పార్థసారధి అన్నారు. ఈ శిక్షణకు వివిధ రాష్ట్రాలనుంచి మొత్తం 97 మంది ఉపాధ్యాయులు, 52 మంది ప్రిన్సిపాల్స్ హాజరయ్యారని ఆయన చెప్పారు.

శిక్షణ ముగిసిన తర్వాత రు 6 వేల విలువగల ప్రాజక్టరు, 800 స్లయిడ్స్, టేపు రికార్డరు తదితర వస్తువులు ఇచ్చారు. ముఖ్య అతిదిగా శ్రీ ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

పక్కా గృహాలకు నిధులు

గూడూరు,సెప్టెంబరు 2(నవవార్త): గూడూరు మండలంలోని పి తిమ్మసముద్రం గ్రామ పంచాయతీలో అరుంధతీయులకు 50 పక్కా గృహాల నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు, వెంకటేశుపల్లి గిరిజనులకు పక్కా గృహాల నిర్మాణానికి 4లక్షలు కేటాయించగా చిల్లకూరు మండలంలోని రెట్టపల్లి ఎస్‌సి కాలనీలో ముప్పై గృహాలకు 2.40లక్షల రూపాయలు, గూడూరు మండలం విందూరు గ్రామంలో షెడ్యూలు కులాల కాలనీలో 80 గృహాల నిర్మాణానికి 6.40లక్షలు మంజూరు అయినాయని గూడూరు శాసన సభ్యుడు దుర్గాప్రసాద్‌రావు తెలిపారు. చిట్టమూరు మండలంలోని కొత్తగుంట, నాకాడు రోడ్డుకు లక్షరూపాయలు, చిల్లకూరు మండలంలోని చెరువుంమరమ్మత్తుకు 40 వేల రూపాయలు, గూడూరు మండలంలోని చెరువులకు 40 వేల రూపాయలు, గూడూరు డివిజన్‌లోని పంచాయితీరాజ్ శాఖ పరిధి క్రింద తెమ్మనగారిపాళెం చెరువు రిపేరుకు ముప్పైవేల రూపాయలు, చిట్టమూరు నుంచి నాకాడు రోడ్డుకు లక్ష రూపాయలు, కొత్తగుంట నుంచి చిట్టమూరు రోడ్డుకు లక్ష రూపాయలు మంజూరు చేశారని శాసనసభ్యుడు చెప్పారు.

దిగ్భ్రాంతి

మైపాడు సముద్ర తీరంలో దుర్మరణం చెందిన నల్గురు యువకులలో నాయుడుపేట మండలాధ్యక్షులు శ్రీ చదలవాడ కృష్ణమూర్తి కుమారుడు శ్రీ శ్రీనివాస తేజకూడా వుండటంతో ప్రజలు దిగ్భ్రాంతి చెందారు. ఎంతోమంది హుటాహుటిన మైపాడుకు వెళ్లారు. నాయుడుపేట పట్టణంలో సంతాప సూచకంగా చాలామంది షాపులు మూసివేశారు

సంతాపం

మైపాడు సముద్ర తీరాన దుర్మరణం పాలైన నలుగురు విద్యార్థుల కుటుంబాలకు నెల్లూరు జిల్లాకు చెందిన పలువురు నాయకులు సంతాపాలు తెలియజేశారు. శ్రీయుతులు ఆనం సంజీవరెడ్డి, మాజీ శాసనసభ్యులు శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి, శ్రీ సి. వి. శేషారెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శ్రీ ఓరేపల్లి వెంకటసుబ్బయ్య సంతాపాన్ని తెలిపారు.

మైపాడు సముద్ర తీరంలో ప్రతి సంవత్సరం ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని, విహార యాత్రికులను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు గైకొనాలని మైపాడు మాజీ సర్పంచ్ శ్రీ దువ్వూరు రాధాకృష్ణారెడ్డి కోరారు.

వితంతువుపై అత్యాచారానికి 6 నెలలు జైలు

తిరుపతి,సెప్టెంబరు 2 :నార్త) : వితంతువుపై అత్యాచారం చేయడానికి ప్రయత్నించిన కె కృష్ణమూర్తి నాయుడుకు 6 నెలలు కఠినకారాగార శిక్షను విధిస్తూ స్థానిక అడిషనల్ సబ్ జడ్జి సీతాపతి తీర్పు చెప్పారు

చంద్రమండలం, నదింపల్లి గ్రామానికి చెందిన నాయుడు గత ఏడాది సెప్టెంబరు 14న అదే గ్రామానికి చెందిన వితంతువు ఆవులను మేపుతుండగా, బలత్కారంగా అత్యాచారం చేసేందుకు ప్రయత్నించాడనే నేరారోపణలో స్త్రీని అవమానపరచాడని, నిందితునికి 6 నెలలు కఠిన కారాగార శిక్ష అయిదువందల జరిమానా, అది చెల్లించనిచో మరోనెల శిక్షను విధిస్తూ తీర్పు చెప్పారు

ప్రాణం తీసిన ఆర్.ఎం.పి

ఇల్లెందు,సెప్టెంబరు 2(నవవార్త) : ఇటీవల కొద్దిరోజుల క్రితం స్టేషన్ బస్తీ నివాసి శ్రీ సత్తార్ తన భార్య శ్రీమతి రజియా(35) ప్రసవనొప్పులు పడుతుంటే దగ్గరలోగల శ్రీ గార విజయారావు అనే ఆర్.యం.పి డాక్టర్ దగ్గరకు వెళ్లారు ఆ డాక్టర్ తన కుమారుడు గారె ప్రభాకర్‌ను యిచ్చి శ్రీ సత్తార్ వెంట పంపాడు అయితే తలిసీ తలియని వైద్యంతో ప్రభాకర్ గర్భపతిని వెంట వెంటనే బదుయింజక్షన్లు యిచ్చాడని, దానిలో ఒకటి కాలం గడిచిపోవటం మూలాన రియాక్షన్ యిచ్చి ఆమె గర్భంలో శిశువుతో సహా మరణించిందని శ్రీ సత్తార్ ఆరోపించారు.

కాగా నిందితులను ఇల్లెందు సి.ఐ. శ్రీ వీరారెడ్డి అరెస్టు చేసి ఖమ్మం సెషన్స్ కోర్టుకు హాజరుపరచారు. సెషన్స్ జడ్జి బెయిల్ నిరాకరించి రిమాండ్‌కు ఆదేశించారని, దానితో తండ్రీ, కొడుకులు ఇద్దరినీ ఇల్లెందు సబ్‌జైల్లో వుంచినట్లు తెలిసింది. శ్రీ విజయారావు సింగరేణి కాలరీస్ కంపెనీలో సెక్యూరిటి గార్డుగా చేస్తున్నాడు.

కందుకూరు కౌన్సిల్ నుండి

కమీషనర్,కాంగ్రే కౌన్సిలర్లువాకౌట్

కందుకూరు, సెప్టెంబరు 2 (నవవార్త) : కౌన్సిల్‌లో నిర్లక్ష్యంగా చైర్మన్ సమాధానాలు ఇస్తున్నందుకు నిరసనగా కాంగ్రెస్ కౌన్సిలర్లు కౌన్సిల్‌నుండి వాకౌట్ చేశారు. అంతేగాకుండా అజెండాలో లేని అంశాలకు సమాధానాలు చెప్పాలని కౌన్సిలర్లు పట్టు బట్టినందుకు నిరసనగా కమిషనర్ కూడా కౌన్సిల్ నుండి వాకౌట్ చేశారు.

కందుకూరు పురపాలక సంఘం సాధారణ సమావేశానికి చైర్మన్ శ్రీ దివి లింగయ్య నాయుడు అధ్యక్షత వహించారు.

అజెండాలోని అంశాలు చర్చకు రాకముందు 2 వ వార్డు కౌన్సిలర్ శ్రీ అయ్యన్న శ్రీ మాల్యాద్రి కాలనీలో భావి త్రవ్వించమని దీనికి సంబంధించిన అగ్రిమెంట్లు తనిఖీలు అయిపోయినప్పటికీ త్రవ్వకంలో జాప్యం చేస్తున్నారని, దానికి కారణం తెలపాలని కోరారు. దానికి సంబంధించిన అగ్రిమెంటులో సంతకాలు సరియైనవి కావని తమ విచారణలో తేలిందని అందువల్ల పనిని చేపట్టలేదని చైర్మన్ సమాధాన మిచ్చారు

మాల్యాద్రి కాలనీలో గృహనిర్మాణ పథకం అమలు చేయటంలో జాప్యానికి గల కారణాలు తెలపాలని శ్రీ అయ్యన్న అడుగగా దానికి సంబంధించిన 'లేఅవుట్లు' రెవెన్యూ శాఖ వారు ఇవ్వాలని అంతవరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేమని కమిషనర్ సమాధాన మిచ్చారు.

అజెండాలో లేని అంశాలు పదే పదే అడిగి విసిగించటంతో, అజెండాలో లేని అంశాలకు తాను కౌన్సిల్‌లో సమాధానం చెప్పాల్సిన పనిలేదని, అందువల్ల తాను కౌన్సిల్‌నుండి వెళ్లిపోతున్నానని చెప్పి కమిషనర్ వాకౌట్ చేశారు.

అనంతరం వివాదాస్పదంలో వున్న ఒక విద్యుత్ దీపం (మెర్క్యురీ లైట్) తనిఖీచేసి పరిష్కరించటంలో జాప్యం చేస్తున్నందుకు కారణం తెలపాలని కౌన్సిలర్ శ్రీ పఠాన్ పోజీ మలాంగ్‌ఖాన్ (బాబు) కోరగా తనకు తీరిక సమయంలో తనిఖీ చేస్తానని చైర్మన్ సమాధానమిచ్చారు ఆ తీరిక సమయం ఎప్పుడో నిర్దిష్టంగా చెప్పాలని కౌన్సిలర్స్ పట్టుబట్టడంతో అది నాఇష్టం మీకు చెప్పాల్సిన పని లేదని చైర్మన్ అన్నారు.

అనధికారికంగా పట్టణంలో 50 ట్యూబ్‌లైట్లు వేశారని, అవి ఎలా వేశారో తెలపాలని కొందరు కౌన్సిలర్లు కోరగా, కౌన్సిలర్ల "ఓరల్ రిక్వెస్ట్" మీద చేశామని, అలా అయితే కౌన్సిలర్లు కూడా ఇరుక్కుంటారని చైర్మన్ సమాధానం చెప్పారు. దానిపై వాదోపవాదాలు జరిగిన అనంతరం చైర్మన్ సమాధానాలకు నిరసనగా కాంగ్రెస్ కౌన్సిలర్లు 11 మంది ఇండిపెండెంట్ కౌన్సిలర్ శ్రీ అయ్యన్న సమావేశం నుండి వాకౌట్ చేశారు. నలుగురు కౌన్సిలర్లు గైరుహాజరు కాగా, 8 మంది కౌన్సిలర్లు మాత్రమే సభలో మిగిలిపోయారు.

మానవులందర్నీ సమానంగా చూడాలి

న్యూపాల్వంచ, సెప్టెంబరు 2 (నవవార్త): మానవులను అందర్నీ సమానంగా గౌరవించాలని, సోదర సౌభ్రాతృత్వంతో, కుల, మత, భేదాలను విస్మరించి సమాజంలో యున్న చెడును పారద్రోలాలని అందుకు ఎస్. ఐ. వో. తగినంత కృషి చేయాలని స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ కమిటీ అధ్యక్షుడు శ్రీ మన్‌జార్ అహ్మద్ అన్నారు.

నేటి యువత మంచిని ప్రేమించి, చెడును విస్మరించాలని ఆయన యువతను కోరారు. అనంతరం జిల్లా స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజర్ శ్రీ యం. డి. ఖలీల్ ఆధ్వర్యంలో పట్టణ కమిటీ ఎన్నిక జరిగింది. పాల్వంచ స్టూడెంట్స్ ఇస్లామిక్ కమిటీ అధ్యక్షుడుగా శ్రీ యం.డి. మన్‌జార్ అహ్మద్, కార్యదర్శిగా శ్రీ ఖలీల్ అహ్మద్, సంయుక్త కార్యదర్శిగా శ్రీ యం.డి. యూసుఫ్ షరీఫ్, కోశాధికారిగా శ్రీ యం.డి. అతహర్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కార్యక్రమంలో కొత్తగూడెం యూనిట్ అధ్యక్షుడు శ్రీ యం.డి. అజ్లర్ బేగ్, మహమ్మద్, అజీజ్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికంగా ఎదగాలి

ఇంకొల్లు, సెప్టెంబరు 2 (నవవార్త): వ్యక్తి వికాసం పొందేందుకు సాధన ద్వారా శారీరకంగా మానసికంగా ఆధ్యాత్మిక పథంలో ఎదగాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ గోపరాజు వెంకటేశ్వరావు ఉద్బోధించారు.

పరిషత్ ఇంకొల్లు మండల శాఖ వారు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. హైందవ సనాతన ధర్మశాస్త్రాలకు సనుకు అవినాభావ సత్సంబందాలు ఉన్నాయని అన్నారు.

స్థానిక పశువైద్యశాఖాధికారి డా. కె. అప్పారావు తన అధ్యక్షోపన్యాసంలో మాట్లాడుతూ హైందవ మతం ఎప్పుడు ఎక్కడ ఆవిర్భవించిందో నేటి వరకు చెప్పలేకపోయారని అన్నారు.

కె.జనార్దనశర్మ మాట్లాడుతూ నేటి సమాజంలోని ప్రతివ్యక్తి తన కులంపేరు చెప్పతున్నాడే తప్ప తాను హిందువునని చెప్పటంలేదని అన్నారు

ఈ సభలో శ్రీ అలహరి (రాంబాబు) శీతారామాంజనేయాచార్యులు స్వాగతోపన్యాసం చేశారు. శ్రీ బత్రాజు గోవిందరావు వందన సమర్పణ చేశారు.

మరుగుదొడ్లు నిర్మించాలి

పర్చూరు, సెప్టెంబరు 2 (నవవార్త): మరుగుదొడ్లు సౌకర్యాలు లేక మండల కేంద్రమైన పర్చూరు మండల పరిధిలోని అనేక గ్రామాల మహిళలు ఇబ్బందుల పాలవుతున్నట్లు తెలియజేస్తున్నారు. వర్షాకాలంలో ఈ అవస్థ వర్ణనాతీతమని వారు తెలియజేస్తున్నారు. బలహీనవర్గాలవారు మధ్యతరగతికి చెందిన వారు ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. మండలంలోని తిమ్మరాజుపాలెం, వాగులపాలెం, అడుసుమల్లి, కొల్లావారిపాలెం, పెద్దివారిపాలెం, వీర్నపాలెం, జాగర్లమూడి గ్రామాలకు రోజ్‌గార్ పథకం క్రింద మరుగు దొడ్ల నిర్మాణం చేయాలని మహిళల తరుపున మహిళాసంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

రోడ్డుదుస్థితి

పర్చూరు చీరాలరోడ్డు గోతులతో, నడవటానికి ఇబ్బందిగా ఉంది. రాళ్లు కోసులులాగా లేచి వాహనాలనుసైతం ఇబ్బందిపెడుతున్నాయి. వర్షాకాలంలో వాహనాలు వేగంగా వస్తుంటే పాదచారుల వంటిమీద బురద తాండవిస్తూవుంటుంది. వందలాది వాహనాలు నిత్యం తిరిగే ఈ ప్రధానమైన చీరాల రోడ్డును వెంటనే బాగుచేసి తారు రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

గాయిత్రి మహాయజ్ఞం

పర్చూరులోని స్థానిక కన్యాకా పరమేశ్వరి దేవాలయంలో గాయిత్రి మహాయజ్ఞం వైభవంగా జరిగినది. ఈ మహాయజ్ఞంలో భక్తులు హెచ్చు సంఖ్యలో పాల్గొన్నారు.

సెప్టెంబరు 17 వ తేదీన గాయత్రి దీపయజ్ఞం నిర్వహించుటకు సన్నాహాలు జరుపుతున్నట్లు గాయత్రి పరివార్ సంపాదకుడు డా. తుమ్మూరి తెలిపారు.

గ్రామాలలో బ్యాంకులు ఏర్పాటు చేయాలి

వెంకటగిరి, సెప్టెంబరు 2(నవవార్త) : ప్రతి గ్రామంలో జాతీయం చేయబడిన బ్యాంకు శాఖలను నెలకొల్పుతామని కేంద్ర మంత్రి శ్రీ అరుణాచలం హామీ ఇచ్చారు. ఇది చాలా అవసరం. పార్లమెంటు ఎన్నికలలోవలె హామీ అమలుపరచాలి అని వెంకటగిరి మండల అధ్యక్షులు శ్రీ పి. సత్యనారాయణ బెట్టి కోరారు.

ప్రస్తుతం జాతీయ బ్యాంకులలో 'బంగారు నగలమీద' కూడా వ్యవసాయదారులకు అప్పులు ఇవ్వాలని ఆయన కోరారు.

బంగారు నగలుమీద అప్పులు యివ్వలేని బ్యాంకులు గ్రామాలలో ఉండి ప్రయోజనం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

వెంకటగిరి మండలం పాలకొండ సత్రంలో పినాకిని బ్యాంకు శాఖను ఏర్పాటు చేయవలసిందిగా గత 5 సంవత్సరాలనుండి కోరుతున్నామని వెంటనే అక్కడ బ్యాంకుశాఖను ఏర్పాటు చేయాలని శ్రీ బెట్టి కోరారు.

జిల్లా గృహ నిర్మాణ సంస్థ- మేనేజరు శ్రీ రవిప్రకాశ్ రావూరు సర్పంచ్ శ్రీ బి పట్టాభిరామిరెడ్డి, యీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రు. 37 వేల ఖర్చుతో నవాబు పేటలోని షెడ్యూలు కులాలు, జాతులకు చెందిన 20 ఇళ్ళు విద్యుద్దీకరణ కార్యక్రమానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

చిత్తూరు జిల్లాకు వరద నిధులు 1.65 కోట్లు

తిరుపతి,సెప్టెంబరు 2(నవవార్త) : వరద నిధుల క్రింద చిత్తూరు జిల్లాకు రు 1.65 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఈ నిధులతో పంచాయతీరాజ్ రోడ్లు, భవనాలు, మైనర్ ఇరిగేషన్ పనులను చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డా వి సుబ్బయ్య తెలియజేశారు వ్యవసాయానికి రు 1 లక్ష, పశుగణాభివృద్ధికిగాను రు 1 లక్ష కేటాయించడం జరిగిందని, తెలుగు గ్రామీణ క్రాంతి పథకం క్రింద 65 లక్షల వ్యయంతో ఇన్‌వెల్ బోర్డు, కమ్యూనిటీ ఇరిగేషన్ బావులు, రక్షిత మంచినీటి పథకాలు, సామూహిక లెట్రిన్లు చేపట్టడం జరుగుతుందని, 3నెలల్లో అన్ని పనులు పూర్తి చేస్తామని మంత్రి పేర్కొన్నారు

ఇప్పటి రాష్ట్రంలో క్రొత్తగా ఎవరైనా నర్సు ట్రయినింగ్ కూడా శిక్షణా సంస్థల్ని నెలకొల్పదల్చితే వారికి ప్రభుత్వ ఆస్పత్రి వినియోగ సౌకర్యం కల్పించబోమని; వారే, సొంత హాస్పటల్‌ను చూపవలసి ఉంటుందని మంత్రి తెలిపారు గ్రామీణ ప్రాంతాల్లో వైద్యశాలల పనితీరు అభివృద్ధికి గాను మన రాష్ట్రం నుండి 3గ్గురు డాక్టర్లను థాయిలాండ్, మలేసియాలకు టూర్‌కు పంపడం జరుగుతుందని, అదేవిధంగా "ఎయిడ్స్" పై పరిశోధనకుగాను రాష్ట్రంనుంచి అడిషనల్ డైరెక్టర్ కేడర్‌గల వ్యక్తిని విదేశాలకు పంపిస్తున్నామని మంత్రి తెలిపారు.

నిర్మాణం పూర్తికాని స్కూలు

ఉదయగిరి,సెప్టెంబరు 2 (నవవార్త) : సీతారామపురం మండలంలో గల అయ్యవారిపల్లె గ్రామంనకు జి. పి. పి. హైస్కూలు మంజూరై రెండు సంవత్సరాలు పైబడినా ఇంతవరకు స్కూలు భవన నిర్మాణం పూర్తి కాలేదు. ఇప్పుడు ఉన్న తరగతుల గదులు చాలక, చెట్ల క్రింద, ఆరుబయట క్లాసులు నిర్వహిస్తున్నారు. ఈ పరిస్థితుల మేరకు సంబంధిత అధికారులు గట్టి చర్యలు తీసుకొని భవన నిర్మాణం పూర్తిగా చేపట్టాల్సి వుంది. ఈ పారితాలకు బోధనేతర సిబ్బంది ఎవరూ లేక పోవటం వలన ఆ పనులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు నిర్వహిస్తున్నారు. పాఠశాలకు ఇద్దరు బోధనేతర సిబ్బందిని కేటాయించాలి. పాఠశాలలో వున్న ఒక్క బోరు చెడిపోయింది. పోస్టల్‌లో వున్న బోరు కూడా చెడిపోయింది. విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇటీవల విద్యార్థులు శ్రమదానం చేసి నాటిన మొక్కలకు నీరు దొరకక ఎండిపోతున్నాయి.

బోరుపాడై ప్రజలకు ఇబ్బంది

సీతారామపురం మండలంలోని దేవిశెట్టిపల్లె గ్రామంలో బోరు చెడిపోయి దాదాపు 20 రోజులు కావస్తున్నా ఇంతవరకు బోరు మెకానిక్ పట్టించుకోలేదని గ్రామ సర్పంచ్ వై. తిరపతయ్య తెలిపారు. బోరు చెడిపోవటం వలన ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బట్టలు ఉతుకుటకు చాలా దూరం పోవలసి వస్తోంది

వరి రైతులకు సూచనలు

గూడూరు,సెప్టెంబరు 2(నవవార్త): నెల్లూరు జిల్లాలోని రైతులు ఎడగారులో సాగు చేసుకొనేందుకు బి.ఇ.టి-2508, 1444, ఎన్.ఎల్.ఆర్.13969, బి.ఆర్. 50 రకాలు, స్వాలో ఎన్.ఎల్.ఆర్.72-96, 27999 రకాలు, ఖరీఫ్ సీజన్‌లో చెరువుల క్రింద సాగుచేసేందుకు బి.ఆర్.20 రకం విత్తనాలు బి.బి.టి.1444, బి.ఆర్.62 రకాలు అనువైన పంగడాలని జిల్లా వ్యవసాయ సంచాలకులు తెలిపారు. సారవంతమైన మాగాణి దూములలో మొలగొలుకులు 33 మొక్కలు, బి.ఆర్.20, 45 మొక్కలు స్వల్పకాలిక రకాలయిన బి.బి.టి 1444, ఎన్.ఎల్.ఆర్.13969, బి.ఎ.టి.2508 రకాలను 66 మొక్కల కొప్పున చదరపు మీటరు విస్తీర్ణంలో నాటి అధిక దిగుబడులను

బుద్ధ దళిత సాహిత్య సమ్మేళనం

కోల్హాపూర్, సెప్టెంబరు 2 అఖిల భారత 'బుద్ధ దళిత సాహిత్య సమ్మేళనం' ప్రప్రథమంగా ఇక్కడ నవంబరు 11వ తేదీన ప్రారంభమై మూడు రోజులపాటు జరుగుతుందని శుక్రవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటన తెలిపింది.

అన్ని భాషలలో వచ్చిన దళిత-బుద్ధ సాహిత్యాన్ని క్రోడీకరించి అందరి అభిప్రాయాలను తెలుసుకోవడానికి, దళిత ఉద్యమానికి సరైన మార్గం చూపించడానికి ఒక వేదికను ఏర్పాటు చేయడమే ఈ సమ్మేళనం లక్ష్యమని సమ్మేళనం నిర్వాహకులు, తాత్కాలిక కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రద్యనవంత్ గౌతమ్ తెలిపారు. దళిత- బుద్ధ రచయితల సాహిత్య రూపకాల ప్రదర్శనను కూడ సమ్మేళనంలో ఏర్పాటు చేస్తారు.

ఈ సమ్మేళనాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంత్యుత్సవాల సందర్భంగా అంబేద్కర్ ఆందోళన్, గౌతమ్ సిద్ధాంత్ పరిశోధనా కేంద్రం (కోల్హాపూర్), బుద్ధ సాహిత్య సంఘ్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్నారు.



న్యూఢిల్లీలో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ గతనెల 28వ తేదీన ప్రణాళికా సంఘ సమావేశానికి అధ్యక్షత వహించిన దృశ్యం.

సిద్ధాంతరాహిత్యకూటమి విచ్ఛిత్తికే దారి

కనేడ్, (ఉత్తరప్రదేశ్) సెప్టెంబరు 2 : వివిధ ప్రతిపక్షాల మధ్య సిద్ధాంతరహితమైన పొత్తు దేశ విచ్ఛిన్నానికి దారి తీస్తుందని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ హెచ్చరించారు.

గంగానదిపై ఫరూఖాబాద్‌ను హోర్డాయ్‌తో అనుసంధానం చేసేందుకు నిర్మించబడిన బ్రిడ్జిని జాతికి అంకితం చేసిన అనంతరం ఒక సభలో ప్రసంగిస్తూ శ్రీ రాజీవ్ గాంధీ పై విధంగా అన్నారు. తమ తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం తమ సిద్ధాంతాలపట్ల రాజీ పైఖరి అవలంబించేందుకు సన్నద్ధమయ్యే రాజకీయ పార్టీలు భవిష్యత్తులో దేశ ప్రయోజనాలకు భంగకరంగా వ్యవహరించేందుకు సందేహించబోమని ఆయన అన్నారు.

మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధీ చూపిన సిద్ధాంతాలను ఆదర్శాలను పాటించడం ద్వారా మాత్రమే దేశం ప్రగతి మార్గాన పయనించగలదని ప్రధాని అన్నారు. ఎలాగైనా అధికారం సంపాదించుకొనాలనే ఏకైక ఉద్దేశంతో విభిన్న సిద్ధాంతాలు గల వివిధ ప్రతిపక్ష పార్టీలు ఒక కూటమిగా ఏర్పడ్డాయని ఆయన విమర్శించారు. పంజాబ్, కాశ్మీర్, సమస్యల గురించి కుల, మత, ప్రాంతీయ తత్వం గురించి ఈ విభిన్న పార్టీలు ఎటువంటి ఉమ్మడి పైఖరి అవలంబించగలవని ఆయన ప్రశ్నించారు.

ఉదాహరణకుపంజాబ్‌లో బి.జె.పి. కమ్యూనిస్టు పార్టీలు ఉగ్రవాదుల పైఖరిని వ్యతిరేకిస్తుండగా జనతాదళ్ మాత్రం ఆనందపూర్ సాహెబ్ తీర్మానానికి మద్దతు తెలియజేసిందని ఆయన అన్నారు.కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తికి సంబంధించి 370 నియమావళిని ఒక పార్టీ వ్యతిరేకిస్తుండగా ఇతర పార్టీలు ఈ నియమావళి కొనసాగాలని ఇతర ప్రతిపక్ష పార్టీలు అభిలషిస్తున్నాయని శ్రీ గాంధీ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.డి. తివారీ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ భజన్‌లాల్, శ్రీమతి సోనియాగాంధీ హాజరయ్యారు.

అంతకు ముందు ప్రధాని షాజహాన్‌పూర్‌లో రూ. 700 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఎరువుల కర్మాగారానికి శంకుస్థాపన చేశారు.

బంద్‌కు బదులు కర్ఫ్యూ మేలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 2 రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ, దాని మిత్రపక్షాలు నిన్న జరిపిన "భారత్ బంద్"కు బదులు "కర్ఫ్యూ" విధిస్తే బాగుండేదని, అప్పుడు కనీసం గూండాయిజం, రౌడీయిజం కొంత తగ్గేదని పి.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు విమర్శించారు.

గురువారం ఆయన పత్రికా విలేకరుల సమావేశంలో పై విధంగా పేర్కొంటూ అధికార పార్టీ, దాని మిత్రపక్షాలు కరంతో కొడుతూ దుకాణాలు బలవంతంగా మూయించారే తప్ప నిజంగా ప్రజలు స్పందించి బంద్‌లో పాల్గొనలేదని ఆయన అన్నారు.

రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ శ్రీపతిరాజేశ్వర్ తన హోదాను మరిచి సనత్‌నగర్ ప్రాంతంలో దౌర్జన్యాన్ని నిర్వహించారని ఆయన అన్నారు

బి.జె.పి. రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయ మల్లేపల్లి, బజార్‌ఘాట్ ప్రాంతాల్లోని దుకాణాలను బాటీ చేయించారని ఆయన తెలిపారు.

సినిమానటులు ముఖ్యమంత్రులు అవుతారని, వారు తిరిగి సినిమాలలో కూడా నటించవచ్చని ఆనాడే రాజ్యాంగ కర్తలు ఊహించక పోవడం వల్లనే నేడు కోర్టు " విశ్వామిత్ర" సినిమా మీద కేసును కొట్టివేసిందని ఆయన చెప్పారు.

అధికార తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లాగా ఇక నుంచి తాము కూడా ఆత్మరక్షణార్థం కర్రలు, కట్టెలు ధరించి తిరుగుతామని, ఏమైనా చేదుపరిణామాలు సంభవిస్తే ప్రభుత్వమేబాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు.

బంద్ ప్రోత్సాహక శక్తుల ఘోర పరాజయం: బూటా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2 ప్రతిపక్ష పార్టీలు పిలుపు ఇచ్చిన భారత్ బంద్ 'విఫలమైంద'ని, ఈ బంద్‌ని ప్రోత్సహించిన శక్తులు "ఘోర పరాజయానికి గురయ్యాయు"ని కేంద్ర హోంమంత్రి శ్రీ బూటాసింగ్ నేడు అన్నారు.

ప్రజా జీవితాన్ని స్థంభింపచేయాలని ప్రతిపక్షాలు ఇచ్చిన పిలుపును ఆ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో తప్ప మిగతా అన్ని రాష్ట్రాలలోని ప్రజలు "త్రోసిపుచ్చార"ని ఆయన ఒక ప్రకటనలో అన్నారు.

ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో చాలా మంది ప్రభుత్వ ఉద్యోగులు సమన్వయ నిర్బంధాన్ని ఎదుర్కొన్నారనీ, పదవీ అధికారాలను పూర్తిగా ఉల్లంఘించి బంద్ చేయడం ఇష్టం లేని ప్రజానీకం మీద వత్తిడి తెచ్చి మరీ బంద్ చేయించాయని శ్రీ బూటాసింగ్ అన్నారు.

దేశంలో సాధారణ కార్యకలాపాలకు అంతరాయం కలిగించవలసిందని ప్రజలను కోరడం ద్వారా దేశంలో శాంతి భద్రతలను పరిరక్షించవలసిన రాజ్యాంగపరమైన విధిని హర్యానా, ఆంధ్రప్రదేశ్, అస్సాం రాష్ట్రాలలోని ప్రతిపక్ష నాయకులు ఏ విధంగా నిర్వర్తించారో "పూర్తిగా బహిర్గతమైందని" ఆయన అన్నారు.

ఇటువంటి విచ్ఛిన్నకర కార్యకలాపాలకు పాల్పడుతూ అధికారం ఉన్న వ్యక్తులను, రాజకీయ నాయకులను తీవ్రమైన పదజాలంతో ఖండించవలసి వున్నదని ఆయన అన్నారు.

బంద్ "ఫ్లాప్": చిదంబరం

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు ఇచ్చిన బంద్ పిలుపు "ఫ్లాప్" అయిందని హోంశాఖ సహాయమంత్రి శ్రీ చిదంబరం అభివర్ణించారు.

ప్రజలు తిరుగుబాటు చేయకమానరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 2 : 'భారత్ బంద్' సందర్భంగా ప్రతిపక్షాల నాయకులు జంటనగరాల్లో స్వైర విహారం చేస్తూ ప్రజలపై దాడి జరిపినా పోలీసులు ప్రేక్షకుల వలె నిలబడిపోయారనీ, చూడబోతే ఇది ఎన్.టి.ఆర్. రాజ్యమా లేక పోలీసు రాజ్యమా అనే అనుమానం కలుగుతోందని, పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజలు తిరుగుబాటు చేయక మానరని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఆమె ప్రసంగించారు.

తాము బంద్ పిలుపు ఇచ్చినపుడు కారణాలు చూపకుండా పోలీసులు తమని అరెస్టు చేశారనీ, అయితే భారత్ బంద్ నాడు టి.డి.పి., దాని మిత్రపక్షాల దౌర్జన్యాలు జరిపినా పోలీసులు ప్రేక్షకుల్లా ఉండిపోయారని ఆమె ఆరోపించారు. "వాళ్ళు పోలీసులా లేక బానిసలా?" అని ఆమె ప్రశ్నించారు.

జనతాదళ్ శాసనసభ్యుడు శ్రీ నాయిని నరసింహారెడ్డి, బి.జె.పి. ఎమ్మెల్యే శ్రీ ఇంద్రసేనారెడ్డి తమ అనుచరులతో వ్యాపారస్తులపై, కాంగ్రెస్ వారిపై దాడి చేశారని శ్రీమతి పుల్లారెడ్డి ఆరోపించారు. మజ్లిస్ శాసనసభ్యుడు శ్రీ అమానుల్లాఖాన్‌పై బి. జె.పి. కార్యకర్తలు దాడి చేయడం అమానుషమని ఆమె అన్నారు. తాము బంద్ చేస్తున్నపుడు 1376 మంది కాంగ్రెస్ వారిని అరెస్ట్ చేశారని 'భారత్ బంద్' నాడు ఎందరిని అరెస్ట్ చేశారో పోలీసులు తెలపాలని ఆమె డిమాండ్ చేశారు.

ఓషధుల కొరతలో ఆయుర్వేదవైద్యవిధానం

మద్రాసు, సెప్టెంబరు 2 : ప్రస్తుతం ఆయుర్వేద వైద్యవిధానం యొక్క అభివృద్ధి ఆగిపోయిందని, ఈ విధానంలో ఓషధులవాడకం తగినంతగా లేకపోవడం వల్లనే యిటువంటి పరిస్థితి ఏర్పడిందని భారత రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ గురువారం ఇక్కడ అన్నారు.

పూర్తిగా భారతీయమైన ఈ ఆయుర్వేద వైద్యవిధానం ప్రధానంగా స్వచ్ఛమైన, సమర్థవంతమైన మందులు లేకపోవడం అనే సమస్యను ఎదుర్కొంటోందిని స్థానిక వెంకటరమణ ఆయుర్వేద కళాశాల, డిస్పెన్సరీల ప్లాటినంజూబిలీ ఉత్సవాల సందర్భంగా శ్రీ వెంకటరామన్ అన్నారు.

ఆ విధమైన మందులు తగిన ఓషధులు దొరకకపోవడంవల్లనే తయారు కావడంలేదని ఆయన అన్నారు.

తిరిగి అటువంటి మహత్తరమైన ఓషధులను పెంచడం జరిగేపనికాదనే విషయాన్ని ఆయన తిరస్కరించారు.

మూలికల మొక్క విజ్ఞానం చాలా అరుదయినటువంటిదని ప్రస్తుతం మందుల వ్యాపారులు పనిచేయని పదార్థాలతో మందులను తయారుచేస్తున్నారని ఆయన అన్నారు.

దేశంలో మొత్తం ఓషధ గుణాలు కలిగిన మొక్కలుగా 15 వందల మొక్కలను గుర్తించడం జరిగిందని వీటిలో మామూలుగా ఆయుర్వేద మందులలో 5 వందల మొక్కలను వాడడం జరుగుతోందని ఆయన వివరించారు.

సమర్థవంతమైన ఆయుర్వేద మందులు తయారుచేయడానికి ఓషధులను తగినంతగా పెంచవలసిన అవసరం ఎంతయినావుందని శ్రీ వెంకట్రామన్ అన్నారు.

భారతీయ వైద్యవిధానంలో వివిధ విభాగాలలో పరిశోధనలు విస్తృతంగా జరగాలని అంటూ మందులు వాడకం, వాటి వినియోగంపై మంచి ఫలితాలను సాధించడానికి తగినవిధంగా పరిశ్రమ జరగాలని ఆయన అన్నారు.

మంచి ఫలితాలను పొందడానికి సిద్ధ, ఆయుర్వేద, యునాని, హోమియోపతి, అల్లోపతి వంటి విధానాలలో మంచి వైద్యం జరగాలని, ఏ విధానం గొప్పదనే ప్రశ్నలేదని ఏది రోగాన్ని నయంచేస్తే దానిని వినియోగించుకోవాలని ఆయన హితవుపలికారు.

వైద్యప్రపంచంలో అతి త్వరితమైన మార్పులు జరుగుతున్నాయని, తక్కిన వైద్యవిధానంతో భారతీయ వైద్యవిధానం సరిసమానమైనదేనని, దీనిని ఇంకా అధునీకరించాలని శ్రీ వెంకట్రామన్ అన్నారు.

బాబువ్యాఖ్యలపై అభ్యంతరం

హైద్రాబాద్, సెప్టెంబరు 2: గత బుధవారంనాడు ప్రతిపక్షాలు నిర్వహించిన "భారత్ బంద్" నాటి ముందు రోజు కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసిన మహిళా ఉద్యోగినుల పట్ల తెలుగుదేశం పార్టీ పాలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.29న తమ తమ కార్యాలయాలకు వెళ్లిన ఉద్యోగినులు "కామకలాపాలకు" పాల్పడ్డారని వ్యాఖ్యానించడం శ్రీ నాయుడు దిగజారుడుతనానికి నిదర్శనమని శ్రీ రావు అన్నారు. మహిళలను అసభ్య పదజాలాలతో కించపరచడం తీవ్రమైన విషయమని త్వరలో ఇలాంటి వారికి మహిళాశక్తి దీటైన జవాబులు చెబుతుందని శ్రీ రావు అన్నారు. ఆ సమయం త్వరలో రానున్నదని శ్రీ ఎన్.టి.ఆర్.కు ఆయన తాబేదార్లకు ప్రజలు బుద్ధి చెప్పక మానరని శ్రీ హనుమంతరావు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

2లక్షలటన్నులచెక్కర దిగుమతి యోచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2 : ప్రజలకు సముచితమైన ధరలకు తగినంతగా సంపిణీ జరిగేలా చూసేందుకుగాను విదేశాలనుండి రెండు లక్షల టన్నుల పంచదారను దిగుమతి చేసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోందని కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ సుఖరామ్ తెలియజేశారు.

ఫిలిప్స్‌తో ఎనె తెగతెంపులు

లండన్, సెప్టెంబరు 2 బ్రిటిష్ రాణి రెండవ ఎలిజబెత్ కుమార్తె ఎనె, తను గత 15 ఏళ్లుగా కాపురం చేస్తున్న భర్త మార్క్ ఫిలిప్స్‌తో తెగతెంపులు చేసుకున్నారు.

1981నాటి నుండి విడిపోయి మధ్య సంబంధాలు అంతబాగాలేవని, బకింగ్‌హామ్ పాలెస్ ద్వారా తెలిసింది. విడాకులు తీసుకోలేదని వారి మధ్య కుదిరిన ఒక ఒప్పందం ద్వారా విడిపోయామని వారు ప్రకటించారు.

ఎలిజబెత్ రాణి ఈ సమాచారం తెలిసిన తరువాత విచారాన్ని వ్యక్తం చేశారు. ఫిలిప్స్‌కి భారత యువతి పామెలాబోర్డ్స్‌తో కూడా సంబంధాలున్నట్లు కొన్ని పత్రికలు ప్రచురించాయి.

కిలో రు.7.85కు పంచదార

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 2: రాష్ట్రంలోని మెట్రోపాలిటన్ పట్టణాల ప్రజలకు వినాయకచవితి, దసరా పండుగలను పురస్కరించుకొని పంచదారను బాంక, పెడ్కాన్ సంస్థల ద్వారా సంపిణీ చేయాలని నిశ్చయించినట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి శ్రీ జి. నారాయణప్ప తెలిపారు.

నేడు సచివాలయంలో ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో పంచదార ధర కిలో పదిరూపాయలకు పైనే ఉందని ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం ఈ సంస్థల ద్వారా రు. 7.85 లకు అందజేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

సెప్టెంబరు, అక్టోబరు నెలలకు పంచదార సరఫరా చేయడానికి 60 వేల క్వింటాళ్ల పంచదారను ప్రభుత్వం కొనుగోలు చేసి సహకార సంఘాల ద్వారా అమ్మాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. వసుపువచ్చ కార్డులపై 5 కిలోల పంచదారను ఇవ్వాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. ఈ సౌకర్యాన్ని కొన్ని జిల్లాలకు కూడా కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు.

కడప ఎస్.పి.పై చర్యకు యోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 2 : కడప జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీమతి తేజ్‌దీప్ ప్రతిపాస్తపై, దురుసుగా వ్యవహరించిన ప్రత్యేక పోలీసు బృందం పై తగిన చర్యలు తీసుకునేందుకు రాష్ట్రప్రభుత్వం యోచిస్తోంది.

జరిగిన సంఘటనపై దర్యాప్తు జరిపేందుకు ఎస్.పి. హోదాలో ఒక ఉన్నతాధికారిని కడపకు పంపాలనే నిర్ణయం తీసుకున్నట్లు ఒక ప్రభుత్వ అధికారి 'ఆంధ్రపత్రిక'కు తెలిపారు.

పనామాపై అమెరికా ఆంక్షలు కొనసాగింపు

వాషింగ్టన్, సెప్టెంబరు 2: పనామా సైన్యాధినేత మానూయల్ అంటొనియోనొరిగాను పదవీచ్యుతి చేయనట్లయితే పనామాకు వ్యతిరేకంగా మరికొన్ని ఆంక్షలను అమలు పరచగలమని అమెరికా అధ్యక్షులు శ్రీ జార్జిబుష్ హెచ్చరించారు.

మాదక ద్రవ్యాల దొంగ రవాణాలో నొరిగా పాత్ర వున్నదని గత ఏడాది ఇద్దరు ఫెడరల్ న్యాయమూర్తులు అభిశంసించారు. జనరల్ నొరిగాను తొలగించాలనే డిమాండ్‌ను ఉపసంహరించే ప్రసక్తే లేదని నిన్న ఒక పత్రికా గోష్ఠిలో బుష్ అన్నారు. "నిషిద్ధ పాలకుల" నాయకునిగా జనరల్ నొరిగాను ప్రకటించాలని భావిస్తున్నామన్నారు. గత సంవత్సరం పనామా నుండి ఉపసంహరించుకున్న రాయబారిని తిరిగి పంపించే ఉద్దేశం ప్రస్తుతానికి లేదన్నారు.

మాదకద్రవ్యాల దొంగరవాణాలో కొలంబియాలోని కార్టెల్స్‌తో కలిసి జనరల్ నొరిగా 200 నుండి 300 మిలియన్ డాలర్ల మేరకు సంపాదించి వుంటారని అమెరికా నాయకులు ఆరోపిస్తున్నారు.

కాగా మాదకద్రవ్యాల మురాలపై కొలంబియా పోరాటాన్ని సాగించేందుకుగాను సైనికులు, పోలీసులకు శిక్షణ నిచ్చే నిమిత్తం సైనికులను కొలంబియాకు పంపించాలని అమెరికా భావిస్తున్నది.

అలాగే పెరులోని కొకా పండించే ప్రాంతాలలో మాదకద్రవ్యాల వ్యాపారస్థులపై దాడులు సాగించాలని పెరు పోలీసులను అమెరికా అధికారులు కోరుతున్నారు.

కిడ్నాప్ పట్ల అశోక్ గజపతి ఖండన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 2 వరుసగా ఆరవసారి మరొక మండలాధ్యక్షుని కిడ్నాప్ చేయడం దురదృష్టకరమని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అశోకగజపతిరాజు అన్నారు.

వరంగల్ జిల్లా జఫర్‌గడ్ మండలాధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నక్సలైట్ల చేతిలో అసహాయస్థితిలో చిక్కుకుపోయారని ఆయన ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు.

మండలాధ్యక్షులను ఈవిధంగా వరుసగా కిడ్నాప్ చేయడం వల్ల మన సమాజంలోని ప్రజాస్వామ్య పునాదులు కదిలిపోతాయని, నాగరిక సమాజంపై నమ్మకం కలవారందరూ దీనిని ఖండించాలని ఆయన పేర్కొన్నారు. శ్రీ సంజీవరెడ్డిని విడుదల చేయాలని నక్సలైట్లకు ఆయన విజ్ఞప్తి చేసారు.

ఓట్లకోసం జాతీయతకు చిచ్చు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 2 : సెక్యులర్ పార్టీలుగా చెప్పుకొనే పక్షాలు, ముఖ్యంగా కేంద్రపాలకపక్షం తమ స్వార్థపర రాజకీయ ప్రయోజనాలకోసం భారతీయులు చీలివుండటానికి వారిమధ్య చిచ్చు పెట్టడానికి సదా ప్రయత్నిస్తున్నాయని ఆర్.ఎస్.ఎస్. దక్షిణ క్షేత్ర ప్రచారకులు శ్రీ కె. సూర్యనారాయణరావు పేర్కొన్నారు.

శుక్రవారం ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, మైనారిటీల ఓట్లకోసం తమను మతతత్వవాదులుగా ముద్రవేసే పార్టీల పైఖరిని ఆయన నిశితంగా దుయ్యబట్టారు.

సెక్యులర్ దేశంలో మతపరమైన మైనారిటీల ప్రస్తావన దేనికని ఆయన ప్రశ్నించారు.

కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి ఇచ్చినందువల్లనే తక్కిన కొన్ని వర్గాలు తమకూ అటువంటి హక్కులు, ప్రత్యేకతలు కావాలని కోరుతున్నాయని, ఆనందపూర్ సాహిబ్ తీర్మానానికి దారితీసిన పరిస్థితికికూడా అదే కారణమని శ్రీ రావు అన్నారు. ఇటువంటి ప్రత్యేకతలవలన దేశ సమగ్రతకు భంగంవాటిల్లుతున్నదని ఆయన అన్నారు.

నిన్న గూర్ఖాలైనా, ఇవాళ బోడోలయినా కేంద్రాన్ని నిలవెయ్యడానికి కారణం అక్కడి పాలకపక్షం పెంచి పోషిస్తూవచ్చిన వేర్పాటు విధానాలేనని ఆయన అన్నారు.

రామజన్మభూమి అంశాన్ని ప్రస్తావిస్తూ సి.పి.ఎం. ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరరావు 14 ఏండ్ల కుర్రాడికి జవాబుచెప్పలేక వెనక్కు మరలారని ఆయన చెప్పారు.

మసీదుస్థానే రామమందిరం కడుతున్నారనే దుష్ప్రచారాన్ని చేస్తున్న పార్టీల పైఖరిని ఆయన ఖండించారు.

1949 నుంచీ అక్కడ రామమందిరం ఉన్నదని, ఇప్పుడు దానినే పెద్ద ఎత్తున అభివృద్ధిపరచనున్నామని శ్రీ రావు అన్నారు.

అక్కడ రామమందిర నిర్మాణానికి ఆ ప్రాంతంలోని ముస్లిమ్‌లు వ్యతిరేకంకాదని, పైగా అనేక ముస్లిమ్ సంఘాలు, సంస్థలు మద్దతుకూడా ఇస్తున్నాయని, ఇవి ఎటు తిరిగీ గోల చేసేది కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ లేనని ఆయన అన్నారు.

తొలి మొగల్ దురాక్రమణదారు బాబర్ అక్కడి మందిరాన్ని ధ్వంసం చేయగా దానిని పునరుద్ధరించుకొంటున్నామని, అంతేగాని ఇదేదో మసీదు, మందిర సమస్యకాదని, జాతికి కలిగిన నష్టాన్ని పూరించుకొనడం మాత్రమేనని ఆయన అన్నారు.

గుజరాత్‌లోని సోమనాథ దేవాలయం అప్పట్లో ధ్వంసంకాగా, భారత ప్రభుత్వం స్వయంగా నిర్ణయం తీసుకొని, పునర్నిర్మించిందని, తొలి రాష్ట్రపతి డా. బాబూరాజేంద్రప్రసాద్ జ్యోతిర్లింగ ప్రతిష్ఠను స్వయంగా నిర్వహించారని శ్రీ సూర్యనారాయణరావు చెప్పారు. రామజన్మభూమిలో జరిగే ప్రయత్నంకూడా అటువంటిదేనని, అనవసరంగా కొందరు ఈ సమస్యను రాజకీయం చేస్తున్నారని ఆయన అన్నారు. ముస్లిమ్‌లను జాతి జీవన స్రవంతినుంచి వేరుచేసి వుంచేది, ఉంచుతున్నది ఈ రాజకీయపార్టీలేనని ఆయన అన్నారు.

సెక్యులర్‌వాదులమని చెప్పుకునే వాళ్లే వాస్తవానికి మతతత్వాన్ని, ఛాందసాన్ని పెంచుతున్నదని ఆయన అన్నారు.

ఆర్.ఎస్.ఎస్. ముఖ్యులు శ్రీ భాగయ్య, శ్రీ దిన్వెల పిచ్చయ్య, శ్రీ సుబ్రహ్మణ్యంకూడా గోష్ఠిలో పాల్గొన్నారు.

రాజీవ్ ప్రభుత్వంపై పోరాటం కొనసాగింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2 : భారత్ బంద్ విజయవంతమైనందున కాంగ్రెసు (ఐ) ప్రభుత్వాన్ని గద్దెదింపే పోరాటాన్ని కొనసాగించేందుకు గాను వివిధ ప్రత్యామ్నాయాలను జాతీయ ఫ్రంట్ కార్యదర్శి వర్గం పరిశీలించిందని ఫ్రంట్ కన్వీనర్ శ్రీ వి.పి. సింగ్ నిన్న గురువారంనాడు ప్రకటించారు.

ఏదో ఒక నిర్ణయానికి వచ్చే ముందు ఇతర రాజకీయ పార్టీలతో ఫ్రంట్ సంప్రదిస్తుందని పత్రికా గోష్ఠిలో శ్రీ సింగ్ తెలిపారు. వారి అభిప్రాయాలను తెలుసుకున్న తర్వాత మాత్రమే పోరాట కార్యక్రమ వివరాలు ప్రకటించటం సముచితంగా వుంటుందని చెప్పారు.

ఇటీవల తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి దర్యాప్తునకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయగలదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి షీలాదీక్షిత్ చేసిన ప్రకటన గురించి ప్రశ్నించగా తనను ప్రాసిక్యూట్ చేయాలని ఇంతకుముందే ప్రధానమంత్రికి సవాల్ విసిరి వున్నానని శ్రీ వి.పి. సింగ్ అన్నారు.

ప్రతినెలలో ఒకటవ తేదిన ఈ సవాల్ విసరగలనని అన్నారు. అవసరమైన సాక్ష్యాధారాలు వున్నాయని ప్రభుత్వం చెబుతున్నందున తనను ప్రాసిక్యూట్ చేయవచ్చునని అన్నారు.

జనతాదళ్ నాయకుడు శ్రీ జార్జిఫెర్నాండెజ్, శివసేన అధినేత శ్రీ బాల్‌ఠాక్రేల మధ్య సమావేశం గురించి ప్రశ్నించగా దీనికేమి రాజకీయ ప్రాధాన్యత లేదని శ్రీ సింగ్ పేర్కొన్నారు.

కేరళలో బంద్‌ను విచ్ఛిన్నం చేసేందుకు కాంగ్రెస్ (ఐ)తో భారతీయ జనతాపార్టీ మిలాఖత్ అయిందనే సి.పి.ఎం ఆరోపణ గురించి ప్రశ్నించగా రెండు పార్టీలు బంద్‌ను బలపరిచాయని భావిస్తున్నానన్నారు.

ఆంధ్రపత్రిక ప్రచురణ

బాలరంజని

పిల్లల సచిత్ర మాస పత్రిక

వెల : రు. 3.50 ఆగస్టు, 1989

కథలు: స్వర్గం-నరకం, మంచి-చెడు, విలువైన వస్తువు, వీలునామా విలువ, పనితనం, పొర్లుడి కనువిప్పు, దురాశ, జ్ఞానోదయం, ఖడ్గతిక్కన, బైల్ గాడి, పరీక్ష, శ్రమ విలువ.

సీరియల్ కథలు: యక్షకిరీటం, నిధి రహస్యం, విక్రమార్క సింహాసనం, భాగవతసుధ

పెద్దకథ: -మృగరాజు తీర్పు బొమ్మలకథ: అగ్నినేత్ర

మరెన్నో వ్యాసాలు- మామూలు శీర్షికలు- కార్టూన్‌లు!

భారత్ గ్రాండ్ మ్యాస్టర్ [redacted] విశ్వనాథన్ ఆనంద్

పేరు : ఆనంద్ విశ్వనాథన్
పుట్టినచోటు . మద్రాసు
పుట్టిన తేదీ . 11-12-1969
ఇంకా చెప్పేదుకు ఎదగలేదు.
ఎత్తు . 5 అడుగుల 11 అంగుళాలు
బరువు : 62 కిలోలు
కళ్ళ రంగు : నలుపు
జుట్టు రంగు : నలుపు
వృత్తి : విద్యార్థి
చదరంగంపై మక్కువకు కారణం : శాస్త్రీయమైనది-ఆకర్షణీయమైనది కావటం
క్రీడాకారుడు కాకపోతే : ఇంజనీరింగ్ అభ్యసించేవాడు
ఇష్టమైన వంటకం : చైనీస్ ఫుడ్
ఇష్టమైన సంగీతం : పాశ్చాత్య సంగీతం
అభిమానించే ఇతర క్రీడ : టెన్నిస్
భయపడే విషయాలు : ప్రత్యేకించి ఏవీలేవు
హోబీలు : సంగీతం, పుస్తక పఠనం, టెన్నిస్

క్రీడాకారునిగా మధురమైన ఘట్టం : ప్రపంచ జూనియర్ ఛాంపియన్ షిప్ సాధించటం
మరచిపోలేని గాయం : 5 సంవత్సరాల వయసులో నుదుటిపై కట్టిన చొప్పి
అభిమానించే వ్యక్తి : మిఖాయిల్ గోర్బచేవ్
ఇష్టమైన క్రీడాకారులు : బాబీ ఫిషర్, మైఖేల్ థాల్
దేవుడు ప్రత్యక్షమైతే కోరే కోరిక : విశ్వవిజేత కావాలని
ఎక్కువగా బాధించే అంశం : అంతర్జాతీయ స్థాయిలో సోదరభావం కొరవడటం
అభిలాష : ప్రపంచంలో గొప్ప చదరంగం క్రీడాకారుడు కావాలని

- ఆకురాతి శేషాచలం



యు.ఎస్. ఓపెన్ టెన్నిస్

ఏ.సి. వివాదం

(1వ పేజీ తరువాయి)

లిగాని స్వాధీనం చేసుకొనే హక్కు లేనేలేదని, అలాంటి పరిస్థితి ఎదురైతే ముస్లిం, క్రైస్తవులు కల్సి ఎదుర్కొంటామని పోరాటం సాగిస్తామని హెచ్చరించారు.

క్రైస్తవ దళితుల సంఘాల నాయకులు మాజీ ఎం. ఎల్. ఏ. శ్రీ చుక్కా పీటర్ పాల్, శ్రీ భాస్కరరావు, శ్రీ రంజన్‌బాబు మరియు కుమార్ మాట్లాడుతూ "చదువుల తల్లి అయిన ఏ.సి. కళాశాలను స్వాధీనం చేసుకొనే ప్రయత్నాలు అడ్డగిస్తామని ఏమైనా డబ్బు చెల్లించాల్సి ఉంటే చెల్లిస్తారని అన్నారు. అవసరమైతే కాలేజీని రద్దు చేయగలమని హెచ్చరించారు. కళాశాలకు కరస్పాండెంట్‌ను కమిటీ నియమించింది గాని ప్రభుత్వం కాదన్నారు.

విద్యార్థుల హెచ్చరిక

ప్రభుత్వ మత విచక్షణ నశించాలి, ఎన్టీఆర్ డౌన్ డౌన్ అంటూ విద్యార్థులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. తల్లిపాలు త్రాగి రొమ్ము గుద్దేందుకు కొందరు తలపడటం శోచనీయమన్నారు. స్కాలర్ షిప్‌లలో కొద్దిపాటి అవకతవకలు జరిగాయన్న ఆరోపణను 10 రెట్లు ఎక్కువ ప్రచారం చేసి కళాశాలను అవహరించాలని కుట్రపన్నారని ఆరోపించారు. సభా సంఘం కరస్పాండెంట్, యాజమాన్యంతో చర్చించటానికి వస్తున్న కొన్ని గంటల ముందు స్పెషలాఫీసర్‌ని నియమించుట శోచనీయమన్నారు. తె.దే. ప్రభుత్వం రాష్ట్రంలోని మైనార్టీ విద్యా సంస్థలను నాశనం చేయటానికిది పునాదిగా అభివర్ణించారు.

ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నిస్తే మా ప్రాణాలను సైతం ధారపోయడానికి సిద్ధంగా వున్నామని మైనార్టీ విద్యాసంస్థల విద్యార్థులు సంయుక్త ప్రకటనలో హెచ్చరించారు.

ఎం.ఎల్.ఎలు, మైనార్టీ విద్యా సంస్థల ప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, అనుబంధ సంస్థల నాయకులు కల్సి కలెక్టర్, సభాసంఘంతో చర్చలు జరుపుతున్నారు.

సి.ఐ. శ్రీ నాగరాజు ఆధ్వర్యంలో గట్టి పోలీసుబందోబస్తు ఏర్పాటైంది.

ఎన్.ఎస్.యు.ఐ. హెచ్చరిక

100 సం.ముల చరిత్రకలిగిన ఎ.సి. కళాశాల అనేకమంది మేధావులను నేడు తల్లిపాలు త్రాగి రొమ్ము గుద్దాలనుకొనే క్రైస్తవ మత వ్యతిరేకులను తయారుచేసిందనే విషయం జగద్విదితమే. కాని ఏ.సి కళాశాలలో అవినీతి జరిగినదని ఆడిట్ బృందము గతంలో పేర్కొనినది. కాని దానికి పదిరెట్లు ఎక్కువ చేసి క్రైస్తవ ఏకైక పెద్ద విద్యా సంస్థను కాజేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండిస్తూ పట్టణ ఎన్.ఎస్.యు.ఐ. ఉపాధ్యక్షులు శ్రీ దాసరి రవి ఏ.సి. కళాశాల ఎన్.ఎస్.యు.ఐ. కన్వీనర్ శ్రీ పి. నాగేశ్వరరావు ఇంకా అనేకమంది ఎన్.ఎస్.యు.ఐ. విద్యార్థులు ఈ రోజు స్పెషల్ ఆఫీసర్‌కి వ్యతిరేకముగా కళాశాల ముందు జరిగిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రభుత్వం నిధులు దుర్వినియోగంలో ఎవరికైతే సంబంధము ఉన్నదో వారిపై చర్య తీసుకోవటం సమంజసముగా వుంటుందని కాని ఏకంగా కళాశాల యాజమాన్యాన్ని రద్దు చేసిందని పేర్కొన్నారు. ఈ రద్దును వెంటనే ఉపసంహరించుకోవాలని లేని యెడల తాము ఏ ఆందోళన చేయడానికైనా తాము సిద్ధంగా వున్నామని పట్టణ ఉపాధ్యక్షులు శ్రీ దాసరి రవి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఉత్తిపుణ్యానికి 290మందిహతం

వాషింగ్‌టన్, సెప్టెంబరు 2 : గత ఏడాది 'యు.ఎస్.ఎస్. విన్సెన్స్' నౌక ఉత్తపుణ్యానికే ఇరాన్ పౌర విమానాన్ని కూల్చివేసిందని, ఈ దుర్ఘటనలో 290 మంది ప్రయాణీకులు మరణించారని ఒక నౌకాదళ కమాండర్ తెలిపారు.

'ఇరానియన్లే ఈ దాడిని నెత్తిమీదకు తెచ్చుకున్నారేమోనని, లేక 'విన్సెన్స్' నౌక దాడిమంచి తప్పించుకోవడానికి ఆత్మరక్షణ చేసుకుందేమోనని చాలా మంది ప్రజలు నమ్ముతున్నారు' అని కమాండర్ డేవిడ్ ఆర్. కార్ల్‌సన్ ఈ వెల అమెరికా నౌకా సంస్థ మాసపత్రికలో వెల్లడించారు.

1988 జూలై 3వ తేది 'యు.ఎస్.ఎస్. విన్సెన్స్' నౌక ఇరాన్ విమానాన్ని కూల్చేసినప్పుడు 'యు.ఎస్.ఎస్. వైడ్స్' కమాండర్ కార్ల్‌సన్ మధ్య ప్రాచ్యప్రాంతాల్లో వున్నారు. విమానం కూల్చివేత ఆత్మరక్షణకోసం తీసుకున్న చర్యకాదని ఆయన స్పష్టంగా తెలియచేశారు. దాడికి నౌకే కారణమని ఆయన ఆరోపించారు.

ఈ విషాదకర సంఘటనకు బాధితులే బాధ్యులని నమ్మించడానికి చేసిన ప్రయత్నాలు విఫలమైనాయని ఆయన అన్నారు. 'మీరు ఏదైనా అనుకోండి, ఇరాన్ విమానాన్ని ఉత్తపుణ్యానికే కూల్చేసారు" అని ఆయన తెలిపారు.

"ఈ సంఘటన జరిగే ఒక నెలముందు విన్సెన్స్ కార్యకలాపాలను పరిశీలిస్తే సిబ్బందిలో సహనశీలత వుందని అనిపించలేదు. నౌక చర్యలు చాలా దుందుడుకుగా వున్నాయి. పిచ్చాపాటి కబుర్లలో కూడా దాని గురించి మాట్లాడుకునేవారు' అని ఆయన తెలిపారు.

మధ్యప్రాచ్యంలో నౌక ఎజియస్ మిసైలీలు నవిచేయగలవా అనే విషయాన్ని 'విన్సెన్స్' సిబ్బంది పరీక్షించాలని అనుకున్నారని కార్ల్‌సన్ మాచించారు.

సంఘటన జరిగిన రోజున ఒక నౌకా సిబ్బంది విన్సెన్స్ ఒక ఇరాన్ యుద్ధ విమానాన్ని గుర్తించినట్లు తనకు తెలిపినట్లు ఆయన చెప్పారు.

'వైమానిక దాడిని ఎదుర్కొనేందుకు నేనుకూడా సిద్ధపడ్డా. అయితే అటువంటి ప్రమాదాన్ని నేను నిజంగా పసిగట్టలేదు' అని కార్ల్‌సన్ అన్నారు.

మొదట విన్సెన్స్ హెచ్చరికగా మాత్రమే కాల్పులు జరిపింది.

'తర్వాత కాల్పులు జరపడానికి తమకు అవకాశం ఇవ్వమని మధ్య ప్రాచ్య కమాండర్‌పై వత్తిడి తీసుకు వచ్చారు' అని ఆయన తెలిపారు.

'ఈ విషాద సంఘటన అనివార్యం. దాన్నిమంచి మనం గుణపాఠాలు నేర్చుకోవాలి' అని ఆయన అన్నారు.

' వాస్తవాల సమీక్ష క్రమబద్ధంగానే వున్నాయి. విమానాన్ని కూల్చెయ్యాలని నిర్ణయం తీసుకున్నప్పుడు విమానం శత్రువో, మిత్రువో సూచిస్తూ అది కిందికిరాకుండా పైకి వెళ్లింది. విన్సెన్స్‌పై ఇరాన్ విమానం అసలు దాడిచేయలేదు.

అయితే ఈ సంఘటనకు తాను కూడా కొంతవరకు బాధ్యుణ్ణని ఆయన వ్యాసంలో రాశారు. 'నేను నా అవసమ్మకాన్ని వ్యక్తంచేశానే కాని నవికొచ్చేది ఏమీ చేయలేదు. పునఃపరిశీలించాలని వత్తిడిచేయలేదు. నేను అట్లా చేసివుంటే సమాచారం ముందుగా అంది విన్సెన్స్ కాల్పులు జరపకుండా వుండేవిధంగా ప్రయత్నం చేయగలిగేవాడిని' అని ఆయన అన్నారు.

జయ్యలలిత పదవుల పంపకం

మద్రాసు, సెప్టెంబర్ 2 : పార్టీలో సీనియర్ నాయకులకు స్థానం కల్పించాలనే భావనతో ఎ.ఐ.డి.ఎం.కె. ప్రధాన కార్యదర్శి కుమారి జయలలిత శనివారంనాడు పార్టీ ఉప ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్.డి. సోమసుందరంని సీనియర్ సంయుక్త ప్రధాన కార్యదర్శిని చేశారు.

ఈ నియామకాన్ని విశేషరుల సమావేశంలో ప్రకటిస్తూ శ్రీ సోమసుందరంకి పార్టీ కార్యకర్తలు సంపూర్ణ సహకారాన్ని అందజేయాలని జయలలిత కోరారు.

ఒకప్పుడు ఆమెను విశేషంగా విమర్శించిన శ్రీ ఆర్.ఎమ్. వీరప్పన్‌కు పార్టీలో చేరిన వెంటనే సంయుక్త ప్రధాన కార్యదర్శి పదవి కట్టబెట్టడం గూర్చి జయలలిత అసంతృప్తిని వెలిబుచ్చారు.

ఈ విషయాన్ని ఇటీవల జరిగిన పార్టీ సాధారణ కౌన్సిల్ సమావేశంలో లేవనెత్తగా పార్టీ ప్రయోజనంకై ఐక్యతను పెంపొందించాలని ఆమె కోరారు.

చాప్లిన్ చిత్రోత్సవాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: ప్రఖ్యాత నటుడు శ్రీ చార్లీ చాప్లిన్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా సెప్టెంబరులో ఇక్కడ రెండు చలన చిత్రోత్సవాలను నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సెప్టెంబరు 12నుండి వారంరోజులపాటు బ్రిటిష్ కౌన్సిల్ ఉత్సవాన్ని ఏర్పాటు చేస్తున్నది. 'చాప్లిన్ 1889-1977' పేరిట దీనిని నిర్వహిస్తారు. దీనికి ముందు పశ్చిమ ఢిల్లీకి చెందిన ఫిలిం ఫోరం సెప్టెంబరు నాలుగున ఒక వారోత్సవం నిర్వహిస్తుంది. బ్రిటిష్ కౌన్సిల్ ఉత్సవాన్ని కలకత్తా, మద్రాస్, బొంబాయిలలో కూడా ఏర్పాటు చేస్తారు.

ఈ రెండు ఉత్సవాలలో చాలా భాగం చాప్లిన్ జీవితానికి సంబంధించిన ఫొటోలను, స్లైడ్లులను ప్రదర్శిస్తారు. ఉత్సవాలలో ఆయన 'గోల్డ్‌రష్,' 'సిటీలైట్స్,' 'మోడరన్ టైమ్స్,' 'ది కిడ్' చిత్రాలను ప్రదర్శిస్తారు. బ్రిటిష్ కౌన్సిల్ ఉత్సవంలో 'ఈజీ స్ట్రీట్,' 'ఐడిల్ క్లాస్,' 'ఇమిగ్రెంట్'లను కూడా చూపుతారు.

'బ్రహ్మర్షి'పై తిర్పుకు వివేకానంద హర్షం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 2 : ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు బ్రహ్మర్షి విశ్వామిత్ర చిత్రంలో నటించరాదంటూ దాఖలైన రిట్ పిటిషన్‌లను రాష్ట్ర హైకోర్టు పుల్ బెంచి కొట్టివేయడంవల్ల సమాచార, పౌరసంబంధాలు, క్రీడలు, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కారుపాటి వివేకానంద హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర హైకోర్టు తీర్పు కాంగ్రెస్ (ఐ) పార్టీ పాల్పడుతున్న అక్రమ చర్యలను ఎండగట్టే చారిత్రాత్మకమైన తీర్పని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహోరాత్రులు కృషిచేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.ఆర్. పై భవిష్యత్తులో నైనా కువిమర్శలు చేయడం మానుకోగలరని శ్రీ కారుపాటి వివేకానంద ఒక ప్రకటనలో కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు.

ఫ్రీ క్వార్టర్ ఫైనల్లో మార్టినా, బెకర్, క్రిస్

న్యూయార్క్, సెప్టెంబరు 2: స్థానిక నేషనల్ టెన్నిస్ సెంటర్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మకమైన యు.ఎస్. ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో వాల్డవసీడ్ క్రీడాకారిణి క్రిస్ ఎవర్ట్, రెండవ సీడ్ క్రీడాకారిణి మార్టినా నవ్రతిలోవా ఫ్రీ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు.

శుక్రవారం జరిగిన మూడవ రౌండ్‌లో గతంలో ఆరుసార్లు యు.ఎస్ ఓపెన్ టైటిల్ సాధించిన క్రిస్ ఎవర్ట్ రెండువరుస సెట్లలో 6-4, 6-2 స్కోరుతో అర్జెంటీనాకు చెందిన పాట్రిసియాతరా ఒనిని ఓడించింది. ఈ టోర్నమెంట్‌లో చివరి పర్యాయం పాల్గొంటున్న క్రిస్ ఎవర్ట్ యుగోస్లేవియాకు చెందిన 15 ఏళ్ల యువ క్రీడాకారిణి మోనికా సెలెస్‌ను ఢీ కొంటుంది. శుక్రవారంనాటి మ్యాచ్ యు.ఎస్.ఓపెన్ పోటీలో క్రిస్ గెలుపొందిన నూరవ మ్యాచ్ కావటం విశేషం. క్రిస్ ఎవర్ట్ ఈ టోర్నమెంట్‌లో పాల్గొనటం ఇది వరుసగా 19వ పర్యాయం. ఆమె 17 సార్లు సెమీస్‌కు చేరుకొంది.

మార్టినా నవ్రతిలోవా రెండు వరుస సెట్లలో 6-4, 6-0 స్కోరుతో నబ్రినా గోల్స్‌ను ఓడించింది.

బెకర్ విజయం

వింబుల్డన్ విజేత బోరిస్ బెకర్ కూడా ఫ్రీ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. శుక్రవారం జరిగిన మూడవ రౌండ్‌లో బెకర్ 6-4, 3-6, 6-4, 6-3 స్కోరుతో ఒలింపిక్ స్వర్ణపతక విజేత మిలాస్లావ్ మెసిర్‌పై విజయం సాధించాడు. ఈ మ్యాచ్ రసవత్తరంగా సాగింది.

రెండవ రౌండ్‌లో డెర్రిక్ కోస్ట్రాన్స్కీ, మూడవరౌండ్‌లో మెసిర్‌తోను జరిగిన క్లిష్టమైన మ్యాచ్‌లో గెలుపొంది టోర్నమెంట్‌లో ఇంకా కొనసాగటం తన అదృష్టమని బెకర్ పేర్కొన్నాడు.

11వ సీడ్ క్రీడాకారుడు జే బెర్జర్ 6-7, 4-6, 6-2, 6-3, 6-4 స్కోరుతో కెన్‌ఫ్లాష్‌పై విజయం సాధించాడు. బెర్జర్ తొలి రెండు సెట్‌లను కోల్పోయినప్పటికీ మొక్కవోని ఆత్మవిశ్వాసంతో విజృంభించి ఆడి తదుపరి మూడు సెట్‌లను గెల్చుకొని మ్యాచ్‌ని చేజిక్కించుకోవటం విశేషం.

మరొక మ్యాచ్‌లో జిమ్మీకానర్స్ 6-7, 6-2, 6-2, 6-2 స్కోరుతో బ్రేయన్ షెల్టన్‌పై విజయం సాధించాడు. ఈ మ్యాచ్‌లో షెల్టన్ నర్వీసింగ్ చక్కగావుంది. శనివారం 37వ జన్మదినోత్సవం జరుపుకుంటున్న జిమ్మీకానర్స్ ఈ మ్యాచ్‌లో చూపిన పోరాట పటిమ అభినందించదగ్గది.

ఐ.ఓ.బి.విజయం

మధురై, సెప్టెంబరు 2: ఇక్కడ జరుగుతున్న దయాళ్‌గుప్తా స్మారక రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలో శుక్రవారం ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ (ఐ.ఓ.బి.)- రెండవ విజయం సాధించింది. శుక్రవారంనాటి మ్యాచ్‌లో ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ జట్టు 69-50 స్కోరుతో నైవేలి లిగ్నైట్ కార్పోరేషన్‌ను ఓడించింది.

కిరణ్ మోరేవివాహం

పూనే, సెప్టెంబరు 2: టెస్ట్ వికెట్ కీపర్ కిరణ్‌మోరే- రావి భోలేల వివాహం శుక్రవారం స్థానిక కస్తూర్బా మంగళ్ కార్యాలయంలో వైభవంగా జరిగింది. బరోడా కెప్టెన్ గైక్వాడ్ తదితరులు ఈ వివాహానికి హాజరయ్యారు. అనంతరం జరిగిన విందుకు హెచ్చు సంఖ్యలో క్రీడాకారులు, మాజీ టెస్ట్ క్రికెటర్లు, అధికారులు హాజరైనారు.

జవహర్ జ్యోతి

మద్రాసు, సెప్టెంబర్ 2: పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ శత జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా దేశవ్యాప్తంగా దివిటీతో పరుగును నిర్వహిస్తున్నారు. దీనిని జవహర్ జ్యోతి అని వ్యవహరిస్తారు. ఈ కార్యక్రమాన్ని గాంధీజయంతి అయిన అక్టోబర్ 2వ కన్యాకుమారిలో మిల్కా సింగ్, పి.టి. ఉష, ప్రకాష్ పడుకోనేలు ప్రారంభిస్తారు. నవంబరు 14న 8వ ఆసియన్ ట్రాక్ అండ్ ఫీల్డ్ మీట్ ప్రారంభ సూచకంగా నవీన్ గవాస్కర్ ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఈ 'జ్యోతి'ని అందుకుంటారు. పలువురు జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు ఈ పరుగులో పాలు పంచుకుంటారు. కన్యాకుమారితోపాటు శ్రీనగర్, కలకత్తా, పనాజీలనుండి కూడా ఈ పరుగు ప్రారంభ మవుతుందని భారత అమెచ్యూర్ అథ్లెటిక్ సమాన్యా అధ్యక్షుడు శ్రీ సురేష్ కల్మాడీ తెలిపారు.

రైల్వేస్‌కు ఆరుస్వర్ణాలు

మద్రాసు, సెప్టెంబర్ 2 : స్థానిక రాజరత్నం స్టేడియంలో శుక్రవారం ప్రారంభమైన 28వ జాతీయ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలో రైల్వే అథ్లెట్లు ఆరు స్వర్ణపతకాలను గెల్చుకుని చరిత్ర సృష్టించారు. తొలి రోజున ఒక జాతీయ రికార్డు, ఐదు 'మీట్' రికార్డులు నెలకొల్పబడటం విశేషం.

పురుషుల జావెలిన్ పోటీలో ఎల్.ఐ.సి.కి చెందిన సుందర్ బటుక్నర్ మిత్రా 70.40 మీటర్ల దూరం విసిరి సరికొత్త జాతీయ రికార్డు నెలకొల్పాడు. 1987 న్యూఢిల్లీలో జరిగిన పోటీలో గుర్నామ్‌సింగ్ నెలకొల్పిన 70.30 మీటర్ల రికార్డును సుందర్ బటుక్నర్ మిత్రా శుక్రవారం బద్దలు కొట్టాడు.

పురుషుల 1500 మీటర్ల పరుగు పందెంలో రైల్వేస్‌కు చెందిన బహదూర్ ప్రసాద్ కొత్త రికార్డు నెలకొల్పాడు. ప్రాసాద్ ఛ్యూన్ని 3 నిమిషాల 45.4 సెకన్లలో అధిగమించాడు. 1977లో శ్రీ రాంసింగ్ స్థాపించిన 3 నిమిషాల 45.4 సెకన్ల రికార్డును బహదూర్ ప్రసాద్ శుక్రవారం చేదించాడు.

ఉషకు స్వర్ణం

మహిళల 400 మీటర్ల పరుగు పందెంలో పరుగులరాణి పి.టి ఉష స్వర్ణ పతకం చేజిక్కించుకుంది.

సందీప్ రంగ ప్రవేశం

ఇండోర్, సెప్టెంబర్ 2 : రాబోయే మూడు సంవత్సరాలలో టెస్ట్ క్రికెట్ ఆడేందుకు మాజీ టెస్ట్ క్రికెటర్ సందీప్ పాటిల్ నిర్ణయించుకున్నారు.

యు. ఎస్. ఐ. కిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ దేశం కోసం క్రికెట్ ఆడేందుకు నిర్ణయించుకున్నానని శ్రీ పాటిల్ చెప్పారు.

భారత జట్టు వెస్టిండీస్ పర్యటనకు వెళ్ళే సందర్భంగా కెప్టెన్ వెంగ్ సర్కార్ తనను కూడా పర్యటించ వలసిందిగా కోరారని అయితే అది సాధ్యపడలేదని శ్రీ పాటిల్ చెప్పారు.

కొంతమంది ఆటగాళ్లను క్రికెట్ నుండి 'బ్యాన్' చేయడం వల్ల తను తిరిగి రావడం లేదని ఈ పరిస్థితిని తాను ఆసరాగా తీసుకోవడం లేదని ఆయన అన్నారు.

క్రికెట్ కంట్రోల్ బోర్డు మాజీ కార్యదర్శి శ్రీ వి.డబ్ల్యూ. కస్నధికార్ ఇచ్చిన సలహా మేరకు తన రిటైర్మెంట్ విషయాన్ని పునరాలోచించుకున్నానని పాటిల్ చెప్పారు.

బ్యాన్‌కు గురైన వారి స్థానంలోనే మీరు ఆడుతారు కదా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ తాను వెంగ్ సర్కార్, కపిల్‌దేవ్, అమర్‌నాథ్, రవిశాస్త్రి, గవాస్కర్, విశ్వనాథ్ వంటి ఆటగాళ్లతోనే ఆడానని చెప్పారు. ప్లేయర్లపై బ్యాన్ ఎత్తివేసినా తాను సెలక్ట్ కాగలనని ఆడేందుకు తన వద్ద సత్తా ఉందని చెప్పారు.

ప్లేయర్లపై బ్యాన్ విధించడంపై వ్యాఖ్యానిస్తూ భారత క్రికెట్‌కు ఈ చర్య లాభించదని చెప్పారు.

ఉజ్వల కళాసమితి నాటక పోటీలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 2 : అఖిల భారత స్థాయిలో నవంబర్ 12 నుండి వారం రోజులపాటు సాంఘిక ఇతివృత్తంగాగల తెలుగునాటక పోటీలను నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్‌లోని ఉజ్వల కళా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ ఎం. కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ పోటీలను శ్రీమతి అలివేలు బి. ఎన్. రెడ్డి రంగస్థల వేదికపై నిర్వహిస్తారని ఆయన చెప్పారు. ఈ పోటీలలో ప్రదర్శనానికి ఎంపికయిన ప్రతినాటకానికి రు. 750 నగదు బహుమానం, పాల్గొనే బృందానికి ఉచిత భోజనవసతి ఏర్పాటు చేస్తున్నామని శ్రీ రెడ్డి చెప్పారు.

ఈ పోటీలలో గెలుపొందిన నాటకాలకు ప్రథమ బహుమతిగా రు. 3 వేలు రూపాయలు, ద్వితీయ బహుమతిగా రు. 2 వేలు, తృతీయ బహుమతిగా వేయి రూపాయలు, రోలింగ్ షీల్డులు మెమెంటోలు ఇస్తారని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

ఉత్తమ నటుడు, నటి, దర్శకుడు, రచయిత, హాస్యనటుడు, క్యారెక్టర్ నటుడు, రంగాలంకరణలకు నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు.

ఈ నాటకాల కాలవ్యవధి గంటకు మించరాదని ఆసక్తిగలవారు శ్రీ ఎం. కృష్ణారెడ్డి అధ్యక్షులు, ఉజ్వల కళా సమితి, వనస్థలిపురం, హైదరాబాద్-661. అన్న చిరునామాను సంప్రదించవచ్చునని ప్రవేశ పత్రాలు చేరడానికి సెప్టెంబరు 25 ఆఖరు తేదీ అని ఆయన చెప్పారు.

ఆకాశవాణి
3-9-89

ఉదయం
6-10 శ్రీ సత్యనారాయణస్వామి కీర్తనలు
7-00 సూక్తి సుధ
7-30 అమరవాణి
7-45 ఈవెల పాట
8-30 విజ్ఞాన పద్ధతి
8-50 శ్రీ ఎం. సుధాకర్: గాత్రకచేరి

మధ్యాహ్నం
12-05 కృష్ణ కథాతరంగిణి: ఉషశ్రీ
2-10 శ్రీ ఎ. సూర్యనారాయణబృందం: నాదస్వరం

సాయంత్రం
5-30 "పద్మవ్యూహం" (బుర్రకథ)
6-25 పల్లెసీమలు
7-15 వంటసీమలు
7-45 పురాణ కాలక్షేపం
8-00 వయోజనవిద్య
8-15 లలితసంగీతం: శ్రీమతి టి. చంద్రమతి
10-00 కుశలవ పట్టాభిషేకం (హరికథ): శ్రీ బొజ్జంకి నాగమణి

శ్రీమతి శివలెంకబాపమ్మగారు

శ్రీమతి శివలెంక బాపమ్మ
జననం 11-5-1917.
మరణం 28-8-1989.

సోమవారం బహుళత్రయోదశి రాత్రి 11గం.లకు లింగైక్యము చెందినారు. వీరికిముగ్గురు కుమారులు, నల్గురు కుమార్తెలు,కోడళ్ళు, మనుమలు,మనుమరాండ్రు కలరు.

5-9-89 (9వ రోజు) మండి కర్మ ప్రారంభమగును.

ఇట్లు, కుమారులు:
చంద్రమౌళీప్రసాద్,
లీలాప్రసాద్,
వీరభద్రప్రసాద్.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

11.50% ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి రుణం, 2009
రూ. 68,18,00,000

ప్రకటిత మొత్తం : 68,18,00,000 రూపాయలు
వారీ విలువ: రూ. 1000ల రుణపత్రానికి రూ.1000లు
అమలులో వుండే కాలం: 20 సంవత్సరాలు

రుణదరఖాస్తుల స్వీకరణ కాలం: *6-9-1989* న మధ్యాహ్నంతో ప్రారంభమై, ప్రకటిత మొత్తం సేకరణ పూర్తి కాగానే, ముందుగా తెలియజేయకనే సేకరణ నిలిపి వేయబడుతుంది.

పై రుణం నిమిత్తం పెట్టుబడులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆహ్వానిస్తుంది. పూర్తి వివరాలను మీమీవంలోని ప్రభుత్వ వ్యవహారాలను నిర్వర్తించే రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలు, జిల్లా కలెక్టరు కార్యాలయాలు, జిల్లా ట్రెజరీల నుండి పొందవచ్చు

యన్. నారాయణన్, ఐ.ఎ.ఎస్.,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యదర్శి
ఆర్థిక, ప్రణాళిక (ఆర్థిక) విభాగం.

పెద్దలు శుభ్రపరుచుకోగలరు
Ro.No.825/Ad I/C2/89

శ్రీశైల భ్రమరాంబామల్లికార్జునస్వామివార్ల దేవస్థానము
శ్రీ శైలం-518 101 కర్నూలుజిల్లా (ఆం.ప్ర.)

ప్రకటన
శ్రీశైల మహాక్షేత్రము, శ్రీశైలం

శ్రీ దేవీ నవరాత్రి మహోత్సవములు తేది : *30-9-89* నుండి తేది *8-10-89* వరకు:
అలంకారమహోత్సవములు శ్రీ శుక్లనామ సంవత్సర ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి అనగా తేది *30-9-89* శనివారము మొదలు ఆశ్వయుజ శుద్ధ నవమి అనగా తేది. *8-10-89* ఆదివారము వరకు శ్రీ భ్రమరాంబాదేవికి వరునగా నవదుర్గాలంకారములు "భ్రమరాంబాదేవి, బ్రహ్మచారిణీ, చంద్రఘంట, కూష్మాండ దుర్గ, స్కందమాత, కాత్యాయనీ, కాళరాత్రి, మహాదుర్గ మరియు సిద్ధిదాయిని" అలంకారములు జరువ బడును.

శాశ్వత ఉభయమునకు రూ. *10,000/-*లు (పదివేలు రూపాయలు) మాత్రము చెల్లించవలెను. ఒక రోజు ఉభయమునకు దాతలు రూ. *1116/-* లు చెల్లించవలెను. ఉభయదాతలకు ఒక రోజు ఉచితవసతి, అయిదుమందికి భోజనవసతి మరియు మహా ప్రసాదములు ఏర్పాటు చేయబడును. ఆనాడు శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము ఏకావృత్తి, శ్రీ అమ్మవారికి కుంకుమార్చన, కళ్యాణము, పవళింపు సేవ శ్రీ భ్రమరాంబదేవికి ప్రత్యేక అలంకారము, సాయంకాలము శ్రీ స్వామివార్లకు గ్రామోత్సవము వారి గోత్రనామములతో జరువబడును ఉభయమునకు చెల్లించవలసిన మొత్తంను ఆంధ్రాబ్యాంకు, శ్రీశైలం లేదా భారతీయ స్టేట్ బ్యాంకు, శ్రీశైలం ప్రాజెక్టు టౌన్‌షిప్ మీద డిమాండు డ్రాఫ్టును, కార్యనిర్వహణాధికారి, శ్రీశైల దేవస్థానము, శ్రీశైలం వారి పేర తీసి పంపవచ్చును.

ఈ తొమ్మిది రోజులు దాదాపు 30 మంది ఋత్విక్కులచే శ్రీ భ్రమరాంబాదేవి ఆలయములో చండీయాగము, సత్కథా కాలక్షేపములు జరుపబడును.

లోక కళ్యాణార్థము జరుపబడు ఈ పవిత్ర కార్యక్రమములందు భక్తులు విరివిగా పాల్గొని శ్రీ భ్రమరాంబా మల్లికార్జునస్వామివార్ల కృపకు పాత్రులగుదరని కోరుచున్నాము.

శ్రీశైలంఫోన్లు :E.O. ఆఫీసు:59, రెసిడెన్సు : 60

-(సం.) డి.టి. నారాయణప్ప,
కార్యనిర్వహణాధికారి.

RK
రాష్ట్రంలో అభిప్రాయములకు అవసరమగు అభిరుచులు
ALL MODELS
సరిమర్జినల్ సంప్రదించుట
2 HP to 60 HP
అమ్మకము తదుపరి ఉచిత సర్వీసు
30 సం॥రం॥ల అనుభవం గుర్తింపు పొందిన సంస్థ
శ్రీరామకృష్ణా ఎంటర్‌ప్రైజెస్
రిడుచోలు ఫోన్ 71
శ్రీరామకృష్ణా ఎంటర్‌ప్